

లెట్స్ డు కుమ్ముడు

శారదా విద్యా సంస్థల ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం విజయవాడ లోని మారిస్ స్టెల్లా కళాశాల లో సందడిగా జరిగాయి. విద్యార్థుల ఆకట్టుకునే డ్యాన్సులతో ఆడిటోరియం మార్మోగి పోయింది.

freshers josh

సెంటర్‌స్ప్రెడ్‌లో..

వెల్‌కమ్ సురేఖ

- అర్జున అవార్డు స్వీకరించిన అనంతరం న్యూఢిల్లీ నుంచి జిల్లాకు వచ్చిన ఆర్చరీ క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖకు గన్నవరం ఎయిర్‌పోర్టులో బుధవారం ఘన స్వాగతం లభించింది.



సాక్షి 24|7

కృష్ణా జిల్లా

గురువారం 31-8-2017

నువ్విస్తానంటే నేనొద్దంటూ!

2లో

రూ.40 కోట్ల విలువైన ఆస్తులను దేవాలయానికి ఇచ్చిన దాతలు

- ఆస్తులను స్వాధీనం చేసుకోని దేవాదాయ శాఖ
- వీలునామా రిజిస్టర్ చేసినా పట్టించుకోని అధికారులు
- వారసుల పేరుతో స్వార్థపరుల స్వాహా



విజయవాడ కొత్తపేటలో దేవాలయానికి ఇచ్చిన ఇళ్లు



- జిల్లాలో పెరుగుతున్న ప్రమాదాలు
- రాహదారి భద్రతకు నిధులివ్వని సర్కారు
- తాత్కాలిక చర్యలతో ఫలితం శూన్యం
- ఆందోళనలో వాహన చోదకులు

జిల్లాలో రహదారులు రక్తమోడుతున్నాయి. నవ్వుతూ ఇంటి నుంచి బయటకు వచ్చినవారు వాహనాల మధ్య నలిగిపోతున్నారు. నడి రోడ్డుపై ప్రాణాలు వదులుతున్నారు. అనేక మంది వికలాంగులుగా మారుతున్నారు. జీవశ్చవాలుగా మిగులుతున్నారు. దీంతో వారి కుటుంబ పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతోంది. ఆర్థికంగా అల్లాడిపోతున్నారు. ఈ పరిస్థితిలో మార్పు తీసుకువచ్చి జిల్లాలో ప్రమాదాల నివారణకు రూ.100 కోట్లు అవసరం కాగా, ప్రభుత్వం పైసా కూడా విడుదల చేయకపోవడం బాధాకరం.

మృత్యుమార్గాలు

2లో



13లో

వణుకుతున్న లంక

- తోట్లవల్లూరు మండలం పాముల లంకలో జ్వరపీడితులు రోజురోజుకూ పెరుగుతున్నారు. ఇప్పటికే ముగ్గురు మహిళలు మృతించెందడం... జ్వరాలు విజృంభిస్తుండటంతో గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలో మూఢనమ్మకాల వదంతులు వ్యాపిస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

వైఎస్సార్ గుర్తుగా..

- కొల్లేరు ప్రాంత ప్రజలకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని వైఎస్సార్ సీపీ ఏలూరు లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి కోటగిరి శ్రీధర్, కైకలూరు నియోజకవర్గ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. కైకలూరులోని సీఎన్నార్ గార్డెన్‌లో 'వైఎస్సార్ గుర్తుగా.. జగనన్నకు తోడుగా' అనే నినాదంతో నవరత్నాల సభను నిర్వహించారు.



20లో

కృష్ణాజిల్లా | గురువారం | ఆగస్టు | 31 | 2017 సాక్షి

మృత్యుమార్గాలు

జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు



ప్రమాదకరంగా మారిన గుంటుపల్లి కూడలి



ఇబ్రహీంపట్నం కూలింగ్ కెనాల్ వంతెన

నెల	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
జనవరి	256	81	287
ఫిబ్రవరి	211	68	282
మార్చి	254	71	346
ఏప్రిల్	211	54	257
మే	254	78	277
జూన్	220	65	259
జూలై	161	34	173
మొత్తం	1,567	451	1,881

సాక్షి, అమరావతిబ్యూరో :

జిల్లాలోని రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. నిర్లక్ష్యం ఎవరిదైనా నిండు ప్రాణాలు బలవుతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి జూలై వరకు ఏడు నెలల్లోనే 1,567 రోడ్డు ప్రమాదాలు జరగడం... 451 మంది మరణించడం... 1,881 మంది గాయపడటం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే 18 ప్రదేశాలను గుర్తించినప్పటికీ... ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టడంలేదు. సర్కారు నిధులు మంజూరు చేయకపోవడంతో రహదారి భద్రత ప్రణాళిక ఆచరణ సాధ్యం కావడం లేదు. అధికారులు తాత్కాలిక చర్యలు చేపట్టినా ప్రయోజనం ఉండటం లేదు.

గుణపాఠం నేర్వరా...

రోడ్డు ప్రమాదాల విషయంలో గత ఏడాది మన జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఈ ఏడాది కూడా దాదాపు అదేస్థాయిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులను సకాలంలో ఆస్పత్రికి తరలించలేకపోతున్నారు. అందుకే గ్రామీణ ప్రాంతాల్లో మృతుల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. గత ఏడాదిలో మొదటి స్థానంలో నిలిచినా పాలకులు గుణపాఠం నేర్చుకోలేదు. అందువల్లే ప్రమాదాలు కొనసాగుతూనే ఉన్నాయి.

విస్తరణకు రూ.100కోట్లు కావాలి...

జిల్లాలో 2014 నుంచి వాహనాల రద్దీ మూడు రెట్లు పెరిగింది. ఉన్న రోడ్లు.. పెరిగిన రద్దీకి ఏమాత్రం సరిపోవడం లేదు. రోడ్డు ప్రమాదాల సమస్యపై పోలీస్, రవాణా, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా సర్వే నిర్వహించాయి. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్న 18 ప్రదేశాలను గుర్తించాయి. ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన ఆ రోడ్లను విస్తరించాలని నివేదించారు. ఇందుకోసం రూ.100 కోట్లు అవసరమని తెలిపారు. కానీ, ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు. జిల్లాలో రోడ్డు మీద మృత్యుఘోషను ఆపేందుకు ప్రభుత్వం రూ.100 కోట్లు ఖర్చు చేయకపోవడం గమనార్హం.

తాత్కాలిక చర్యలకు అధికారుల ప్రణాళిక

రోడ్డు ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలకు ప్రభుత్వం చొరవ చూపించలేదు. దీంతో జిల్లా అధికార యంత్రాంగం తాత్కాలిక చర్యలకు ఉపక్రమించాలని భావిస్తోంది. రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖ అధికారులతో కూడిన జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో ఈ విషయంపై చర్చించారు. ప్రమాదకరమని గుర్తించిన ప్రదేశాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేందుకు కొన్ని తాత్కాలిక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఆ 18 ప్రదేశాల్లో రోడ్ల వెంబడి ఆక్రమణలు తొలగించాలని, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. స్పీడ్ బ్రేకర్లు, థర్మో-ప్లాస్టిక్ మార్కింగ్‌లు, జీబ్రా లైన్లు వేయనున్నారు. ఇబ్రహీంపట్నం కూలింగ్ కెనాల్, హాట్ కెనాల్ వద్ద మెటల్ క్రాస్ బ్యారియర్లు మరో 150 మీటర్లు పొడిగించాలని నిర్ణయించారు.

జిల్లా అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని సర్వేలో గుర్తించిన 18 ప్రదేశాలు

1. గొల్లపూడి వై జంక్షన్
2. గొల్లపూడి వన్ సెంటర్
3. నల్లకుంట సెంటర్
4. గుంటుపల్లి సెంటర్
5. తుమ్మలపాలెం సెంటర్
6. ఇబ్రహీంపట్నం కేరళ హోటల్ సెంటర్
7. ఇబ్రహీంపట్నం వీటీపీఎస్ కూలింగ్ కెనాల్స్
8. ఇబ్రహీంపట్నం వీటీపీఎస్ హాట్ కెనాల్
9. జూపూడి జంక్షన్
10. మూలపాడు సెంటర్
11. దొనబండ సెంటర్
12. ఆతుకూరు పెట్రోల్ బక్ సెంటర్
13. పెద్ద అవుటపల్లి
14. గన్నవరం విమానాశ్రయం
15. నిడమానూరు జంక్షన్
6. కేసరపల్లి సెంటర్
17. గన్నవరం పృథ్వీ వైన్స్ సెంటర్
18. ఎంకిపాడు సెంటర్

రహదారి భద్రతకు అధిక ప్రాధాన్యం

జిల్లాలో రోడ్డుప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను గుర్తించాం. అక్కడ యుద్ధ ప్రాతిపదికన తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో నిర్ణయించాం. త్వరలోనే ఆ పనులు చేపడతాం. రాజధానిలో రహదారి భద్రత కల్పించడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం పనిచేస్తోంది.

– మీరా ప్రసాద్, డెప్యూటీ కమిషనర్, రవాణా శాఖ

15న విశాఖలో శిష్టకరణ గర్జన

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ) : శిష్టకరణాలను ఓబీసీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15వ తేదీన విశాఖపట్నంలో 'శిష్టకరణాల గర్జన' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుమ్మా ఉమాశంకర్ పట్నాయక్, బి.శివకుమార పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణాలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వన్‌టౌన్‌లోని సంఘ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని దేశ వ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందని చెప్పారు. బీఎస్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

2న ఐజీఎంసీ స్టేడియంలో ప్రత్యేక నమాజ్

లబ్బీపేట (విజయవాడ తూర్పు) : బక్రీద్ సందర్భంగా సెప్టెంబర్ రెండో తేదీన ఈదుల్ అజ్ హా(బక్రీద్) నమాజ్‌ను ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు ముస్లిం డెవలప్‌మెంట్ కమిటీ(ఎండీఎస్) అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయేల్ తెలిపారు. ఈద్ గాహ్ కమిటీ ఆధ్వర్యంలో ఈ సామూహిక నమాజ్ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. లబ్బీపేటలోని ఎండీఎస్ కార్యాలయంలో ఈదుల్ అజ్‌హా నమాజకు సంబంధించిన పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఇస్మాయేల్ మాట్లాడుతూ శనివారం ఉదయం 7 గంటలకు ఈద్ సందేశం ఉంటుందని, నమాజ్ 7.30గంటలకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ముస్లిం జేఏసీ కన్వీనర్ మునీర్ అహ్మద్, మౌలానా మగ్బూల్, మన్సూర్ అహ్మద్, ముఖ్తార్ అలీ, షఫీ పాల్గొన్నారు.

నువ్విస్తానంటే... నేనొద్దంటా!

సాక్షి, అమరావతిబ్యూరో : దాతలు దానం ఇచ్చిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడంలో దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దాతలు రూ.కోట్ల విలువైన ఆస్తులు రాసిచ్చినా.. అధికారులు మాత్రం దేవాలయాల పరిధిలోకి తీసుకురావడం లేదు. అధికారుల అలసత్వాన్ని అడ్డుపెట్టుకొని కొందరు అక్రమార్కులు వారసుల పేరుతో విలువైన ఆస్తులను స్వాహా చేస్తున్నారు. వీరికి అధికార పార్టీ నేతలు, అధికారుల అండదండలు అందిస్తున్నారు.

ఇదీ ఆస్తుల దానం అసలు కథ...

విజయవాడ వన్‌టౌన్ కొత్తపేటకు చెందిన బంకా కామరాజుకు చిట్టినగర్ ప్రాంతంలోని కామరాజు వీధిలో అసెస్‌మెంట్ నెంబర్ 4145లో 1,200 గజాల భూమి, విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో సర్వే నంబర్ 394/1, 2, 3, 4లలో 2.10 ఎకరాలు, విద్యాధరపురంలో ఆర్ఎస్ నంబర్ 81/1, 81/2ఎ,81/2లలో 6.64 ఎకరాల భూములు ఉన్నాయి. ప్రస్తుత మార్కెట్ ప్రకారం ఆ భూముల విలువ రూ.30 కోట్లకు పైగా ఉంటుంది. ఈ ఆస్తులను 1970లో తన చిన్న కుమార్తె సీతారామమ్మ తదనానంతరం స్థానిక నగరాల రామాలయానికి చెందేలా వీలునామా రాసి రిజిస్ట్రేషన్ చేశారు. కామరాజుకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కాగా, కుమారులు తండ్రిని పట్టించుకోకపోవడంతో చిన్నకుమార్తె సీతారామమ్మ వద్ద ఉండేవారు. అందువల్ల సీతారామమ్మ తదనానంతరం తన ఆస్తులను నగరాల రామాలయానికి చెందేలా వీలునామా రాసి రిజిస్ట్రేషన్ చేశారు. ఎనిమిది నెలల కిందట ఈ రిజిస్టర్డ్ వీలునామా పత్రాలు దేవాదాయ శాఖ కార్యాలయంలో బయపడ్డాయి.



కామరాజు వాసిన వీలునామా రిజిస్ట్రేషన్ కాపీ

ఇదీ ప్రస్తుత పరిస్థితి...

కామరాజు దేవాలయానికి ఇచ్చిన ఆస్తులపై కొందరు స్వార్థపరుల కన్నుపడింది. ఆ ఆస్తులకు తాము వారసులమంటూ స్వాహా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రిజిస్టర్డ్ వీలునామా ఉన్నప్పటికీ అధికార పార్టీ నేతలతో కలిసి రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖ అధికారులతో కుమ్మక్కై రికార్డులనే మార్చేశారు. కొత్తపేటలో ఉన్న విలువైన స్థలాలను దశల వారీగా విక్రయిస్తున్నారు. ఇప్పటికే సుమారు రూ.10 కోట్ల విలువైన స్థలాలను విక్రయించారు. గొల్లపూడి ప్రాంతంలో ఉన్న భూములను సైతం కాజేసేందుకు ప్రయత్నాలు ముమ్మురం చేశారు. అయితే, సీతారామమ్మ కుమార్తె న్యాయవాది అయిన రమణి వారి ప్రయత్నాలను అడ్డుకున్నారు. మరోవైపు కొత్తపేటకు చెందిన దుర్గాసి వెంకయ్య మతానికి చెందిన 800 గజాల స్థలాన్ని కూడా కొందరు ఆక్రమించుకుని విక్రయిస్తున్నారు. దీని వలువ రూ.10 కోట్లు ఉంటుంది.

మాకు అధికారాలు ఇవ్వలేదు..

నగరాల రామాలయం దేవాదాయ శాఖలో ఉన్నప్పటికీ పూర్తి అధికారాలు మాత్రం పాలకవర్గమే తీసుకుంది. మా పోస్టు నామమాత్రమే. ఒక్క రికార్డు కూడా మాకు ఇవ్వలేదు. దీంతో మేం ఏం చేయలేము.

– సత్యప్రసాద్‌బాబు, నగరాల రామాలయం ఈఓ

నన్ను ముప్పతిప్పలు పెట్టారు



మా తాత కామరాజు ఆస్తులను నగరాల రామాలయానికి చెందేలా వీలునామా వాసి రిజిస్ట్రేషన్ చేశారు. ఆ విషయం ఇటీవల దేవాదాయ శాఖ అధికారులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని నేనే చెప్పాను. రూరల్ ప్రాంతంలో ఉన్న భూములు నా ఆధీనంలో ఉన్నాయి. ఆ భూములను కాజేసేందుకు కొందరు నన్ను ముప్పుతిప్పలు పెట్టారు. నాపై తొమ్మిది కేసులు పెట్టి కోర్టు చుట్టూ తిప్పుతున్నారు. అయినా ఆ భూములు ఆలయానికి ఇచ్చే వరకు పోరాటం చేస్తా.

– రమణి, సీతారామమ్మ కుమార్తె

కంకిపాడులో పట్టపగలు చోరీ

- తాళం వేసి ఉన్న ఇల్లు లక్ష్యంగా దొంగతనం
- ఆటోలో వచ్చిన దొంగలు
- బంగారం, వెండి, నగదు మాయం


ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

కంకిపాడు (పెనమలూరు) : కంకిపాడులో పట్టపగలు చోరీ జరిగింది. తాళం వేసి ఉన్న ఇల్లు లక్ష్యంగా చోరులు దొంగతనానికి పాల్పడ్డారు. ఆటోలో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు విలువైన బంగారు ఆభరణాలను అపహరించుకుపోయారు. పట్టణంలోని బ్యాంకు కాలనీలో బుధవారం చోటుచేసుకున్న ఈ ఘటన వివరాల్లోకి వెళితే.. బ్యాంకు కాలనీలోని గంధం కిషోర్‌బాబు నివాసంలో గంటా రత్నకుమారి, తన ఇద్దరు పిల్లలతో కలిసి అద్దెకు ఉంటోంది. రత్నకుమారి కంకిపాడు పంచాయతీలో అటెండర్‌గా పనిచేస్తున్నారు. బుధవారం ఉదయం పిల్లలు కళాశాలకు వెళ్లగానే పనులు పూర్తి చేసుకుని ఇంటికి తాళాలు వేసి ఆఫీసుకు వెళ్లిపోయింది. మధ్యాహ్నం 12.40 గంటల సమయంలో తన ఇంట్లో చోరీ జరిగిందన్న సమాచారం స్థానికుల ద్వారా తెలుసుకున్న రత్నకుమారి ఇంటికి చేరింది. ఇంటి తలుపులు తెరచి ఉండటం, బీరువా తలుపులు తీసి, సామాన్లు చెల్లాచెదురుగా పడేసి ఉండటాన్ని గుర్తించి చోరీ జరిగినట్లుగా నిర్ధారించుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలాన్ని సందర్శించారు.

ఇంటి యజమాని కిషోర్‌బాబు మధ్యాహ్నం ఇంటికి వచ్చాడు. అప్పటికే ఓ సీఎన్‌జీ ఆటో ఇంటి ముందు ఆపి ఉంది. ఇంటిలోకి వెళ్లిన కిషోర్ అనుమానం వచ్చి, ఎవరు కావాలని ఆటోలో ఉన్న వ్యక్తిని అడిగారు. అప్పటికే మరో వ్యక్తి ఆటో ఎక్కుతూ ఏమీ లేదంటూ అక్కడి నుంచి వేగంగా వెళ్లిపోయారు. అద్దెకు ఉంటున్న రత్నకుమారి గది తలుపులను చూస్తే తెరిచి ఉండటాన్ని గమనించి ఆమెకు ఫోన్ చేశారు. బీరువాలోని ఎనిమిది కాసుల రెండు చైన్లు, మూడు ఉంగరాలు, నానుతాడు, జత వెండి పట్టీలు, రూ.5వేలు అపహరించుకుపోయినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. టనాస్థలంలో వేలిముద్రలను సేకరించారు. పోలీసులు బ్యాంకు కాలనీలోని ఓ అపార్టుమెంట్, హాస్పిటల్ వద్ద ఉన్న సీసీ కెమెరాల పుటేజీని పరిశీలించారు.

కలకలం

పట్టపగలు జరిగిన చోరీ స్థానికంగా కలకలం రేపుతోంది. చోరీకి పాల్పడిన వ్యక్తులు ఆటోలో వచ్చారని ప్రాథమిక అంచనా. ఇంటికి వేసి ఉన్న తాళాలు ఎలా తీసింది? అర్థం కాకుండా ఉంది. ఘటనాస్థలంలో ఎక్కడా ఇంటి తాళం లభ్యం కాలేదు. అదే క్రమంలో ఇంటి లోపల ల్యాప్‌టాప్ కూడా బ్యాగులో సర్దేందుకు సిద్ధం చేసినట్లు ఉంది. జనం కదలికలతో చోరులు హడావిడిగా ఆటో ఎక్కి వెళ్లిపోయారని తెలుస్తోంది.

అర్ధరాత్రి దొంగల దోపిడీ

జి.కొండూరు (మైలవరం) : అర్ధరాత్రి ఇంట్లో చొరబడి దొంగతనానికి పాల్పడిన ఘటన మండల పరిధిలోని గడ్డమణుగు ఎస్సీ కాలనీలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. జి.కొండూరు ఏఎస్‌ఐ రామారావు వివరాల ప్రకారం.. గడ్డమణుగు ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న ప్రత్తిపాటి మోషేరావు కుటుంబం మంగళవారం రాత్రి 12 నుంచి 2 గంటల మధ్యలో దొంగలు గేటుతాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. మోషేరావు కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న గదికి గడియపెట్టి వేరే గదిలో ఉన్న ఇనుప బీరువాను తెరిచి దొంగతనం చేశారు. ఇనుప బీరువాలో ఉన్న 3 జతల బంగారు చెవిదిద్దులు, 6 జతల వెండి పట్టీలు, రూ.10 వేలు, డాక్యుమెంట్లు ఉన్న సూటుకేసును ఎత్తుకెళ్లారు. దొంగల ఆనవాళ్ల కోసం పరిశీలిస్తున్న సమయంలో గ్రామస్తులకు మోషేరావు ఇంటి సమీపంలోని డాక్యుమెంట్లు ఉన్న సూటుకేసు మాత్రం దొరికింది. కేసు నమోదు చేసి.. క్లూస్ టీమ్ సహకారంతో విచారణ జరుపుతున్నట్లు ఏఎస్‌ఐ రామారావు తెలిపారు.

సాగర్ సేవలు మరువలేనివి

అభినందన సభలో ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి



కోనేరు సెంటర్ (మచిలీపట్నం) : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠత్రిపాఠి అన్నారు. జిల్లా అడిషనల్ ఎస్పీగా పనిచేసి బదిలీపై తెలంగాణకు వెళ్తున్న బీడీవీ సాగర్‌కు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ అడిషనల్ ఎస్పీగా సాగర్ ఎంతో నిబద్ధతతో పని చేశారని కొనియాడారు. తెలంగాణలో కూడా ఆయన నిబద్ధతతో కూడిన సేవలను అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సాగర్ మాట్లాడుతూ అడిషనల్ ఎస్పీగా జిల్లాకు తాను సేవచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కార్యాలయ ఉద్యోగులంతా పరిపాలనపరంగా తనకు పూర్తి సహకారం అందించారన్నారు. ప్రస్తుతం అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న సాయికృష్ణకూ అలాగే సహకరించాలని కోరారు. అనంతరం ఎస్పీ త్రిపాఠి, అడిషనల్ ఎస్పీ సాయికృష్ణ.. బీడీవీ సాగర్‌ను దుశ్శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. తొలుత బదిలీపై వెళ్తున్న సాగర్ సాయుధ బలగాలు ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్మ్‌డ్ రిజర్వు అడిషనల్ ఎస్పీ శేఖర్, డీఎస్పీలు జయరావు, బి.నారాయణరావు, హరిరాజేంద్రబాబు, ఎస్కే హుస్సేన్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

శాంతినగర్‌లో అగ్నిప్రమాదం

- కారు, బైకు దగ్ధం–రూ.4 లక్షల ఆస్తినష్టం



అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ సెంట్రల్) : విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా సింగ్‌నగర్‌లోని శాంతినగర్‌లో మంగళవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం శాంతినగర్ ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో ఉంగరాల రాధ, వెంకటకృష్ణారావు నివాసం ఉంటున్నారు. పనుల నిమిత్తం బయటకు వెళ్లి వచ్చినవారు ఎప్పటిలా ఇంటి ఆవరణలో బైకు, కారు పార్కు చేశారు. మంగళవారం రాత్రి వర్షం పడుతుండగా, ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దాదాపు రెండు గంటల తరువాత విద్యుత్ రావడం, మళ్లీ పోవడం జరిగింది. ఇదే క్రమంలో అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఒకేసారి కరెంట్ పోయి రావడంతో షార్ట్‌సర్క్యూట్ ఏర్పడి మంటలు మీటరు, ఫీజు బాక్సుల నుంచి నిప్పులు వచ్చాయి. వీటి పక్కనే ఉన్న కారుపై నిప్పులు పడడంతో కారుకు రక్షణగా కప్పిన పట్టాకు మంటలు అంటుకున్నాయి. స్థానికులు అగ్నిమాపకశాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సింగ్‌నగర్ అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేవారు. ఈ ప్రమాదంలో కారు, బైకు పూర్తిగా కాలిపోగా, ఇంటి తలుపులు, కిటికీలు, సైకిల్‌కు మంటలు అంటుకున్నాయి. సుమారు రూ. 4లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లిందని అగ్నిమాపక శాఖ అధికారులు అంచనా శారు.

ట్రావెల్స్ బస్సులో మంటలు

- 44 మంది ప్రయాణికులు సురక్షితం
- క్షణాల్లో బూడిదైన బస్సు


దగ్ధమైన బస్సు

కొనకనమిట్ల/హనుమంతునిపాడు (ప్రకాశం జిల్లా) : కడప నుంచి విజయవాడకు 43 మంది ప్రయాణికలతో బయల్దేరిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఉన్నట్టుండి మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన ప్రయాణికులు, డ్రైవర్ పరుగున కిందకు రావడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ సంఘటన ఒంగోలు–నంద్యాల రహదారి తాడివారిపల్లి ఘాట్‌కు సమీపంలో మహమ్మదాపురం స్టేజీ వద్ద బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో జరిగింది. బస్సుడ్రైవర్ ఎస్.కేశవ కథనం ప్రకారం.. ఏపీ 29 టీబీ 0306 నంబర్‌తో మేఘన ట్రావెల్స్‌కు చెందిన ఏసీ బస్సు మంగళవారం రాత్రి 9.40 గంటలకు కడప నుంచి 43 మంది ప్రయాణికులతో విజయవాడ బయల్దేరింది. సుమారు 2 గంటల సమయంలో బస్సు తాడివారిపల్లి ఘాట్ దిగి మహమ్మదాపురం స్టేజీ వద్దకు వచ్చే సరికి ఇంజిన్ నుంచి పొగతో కూడిన వాసన వచ్చింది. గమనించిన డ్రైవర్ కేశవ బస్సును రోడ్డు మార్జిన్‌లో ఆపాడు. కిందకు దిగి చూడగా అప్పటికే బస్సు ముందు భాగంలో మంటలు వచ్చి పొగలు కమ్ముకున్నాయి. భయాందోళన చెందిన ప్రయాణికులు డ్రైవర్ కేకలతో కిందకు దిగారు. ఆ వెంటనే బస్సు మంటల్లో చిక్కుకుంది. ప్రయాణికుల బ్యాగులు, ఇతర వస్తువులు కాలి బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న దర్శి అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలు ఆర్పేశారు. ప్రయాణికులను సుమోల్లో గమ్యస్థానాలకు చేర్చారు.

సీఎన్‌జీ బస్సులో పొగలు

విజయవాడ రూరల్ (గన్నవరం) : ఆర్టీసీకి చెందిన సీఎన్‌జీ బస్సు నుంచి పొగలు రావడంతో ప్రయాణికులు భయంతో దిగిపోయిన ఘటన నున్న గ్రామంలో బుధవారం జరిగింది. విజయవాడ నుంచి విస్సన్నపేట వెళ్లే 308 నంబరు రూట్ సీఎన్‌జీ మెట్రో ఆర్టీసీ బస్సు నున్న గ్రామంలో చెరువు సెంటర్‌కు వచ్చే సరికి గ్యాస్‌లీకవడాన్ని డ్రైవర్ గుర్తించి, బస్సును నిలిపేందుకు ప్రయత్నించారు. పది నిమిషాల పాటు బస్సు నుంచి గ్యాస్ లీకవడంతో ఆ ప్రాంతాన్ని పొగ కమ్మేసింది. డ్రైవర్ లీకేజీని ఆపేయడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

మొండి బకాయిలపై ఆర్‌ఆర్ యాక్టు



విజయవాడ సెంట్రల్ : నగరంలో ఖాళీ స్థలాల పన్ను వసూళ్లకు కొత్త విధానాన్ని చేపట్టినట్లు డెప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి.సుబ్బారావు తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు మొండి బకాయిల వసూలుకు రెవెన్యూ రికవరీ (ఆర్‌ఆర్) యాక్టును ప్రయోగించనున్నట్లు ఆయన బుధవారం స్పష్టం చేశారు. ఖాళీ స్థలాల్లో పెరిగిపోయిన చెట్లు, పిచ్చిమొక్కల్ని జేసీబీతో తొలగించి స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామన్నారు. ఖాళీస్థలం పన్ను బకాయితో పాటు ఇందుకోసం అయ్యే ఖర్చులు స్థల యజమానే భరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బుధవారం సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని నందమూరినగర్, ఇందిరా కాలనీల్లో స్థలాల్లో చెట్లను జేసీబీతో తొలగించినట్లు పేర్కొన్నారు.



రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కైకలూరు : బి.శ్యామలరాజు - 9010855504 ;
ముదినేపల్లి రూరల్ : జి. రామ్మోహనరావు -9705580373; మండవల్లి : బీవీ వీరాంజనేయులు - 9010855536

మీ కోసం

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ పేరు	బుకింగ్ తేదీ	సరఫరా తేదీ
సారథి	30-08-17	05-09-17
శ్రీనివాస	30-08-17	05-09-17
కనకదుర్గ	30-08-17	05-09-17
శ్రీవాణి	30-08-17	05-09-17
శ్రీనివాసా (ముదినేపల్లి)	30-08-17	05-09-17
శివశివాణి	30-08-17	05-09-17

ఈ రోజు


విద్యుత్ బిల్లుల చెల్లింపు

- **ముదినేపల్లి రూరల్ :** ముదినేపల్లి వార్పు రోడ్లలో ఉదయం 9గంటలనుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ మన్నన్ తెలిపారు.
- **కైకలూరు :** కైకలూరు విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఉదయం నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ శ్రీనివాసరావు చెప్పారు.

వీఐపీ డైరీ

- **మండవల్లి:** మండవల్లి విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద ఉదయం తొమ్మిదిగంటల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ ఎస్.వి. సురేష్ తెలిపారు.
- **కైకలూరు :** ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.
- **ముదినేపల్లి రూరల్ :**ఎంపీడీవో కె.మణికుమార్ ముదినేపల్లి, తహసీల్దార్ ఎమ్.సూర్యారావు వడాలి గ్రామాల్లో స్మార్ట్ విలేజ్ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వెండితెర తెలుగు/హిందీ



కైకలూరు :

వెంకటరమణ	:	అర్జున్‌రెడ్డి
విజయలక్ష్మి	:	జయజానికి నాయక
మాగంటి	:	వివేకం

ముదినేపల్లి:

పూర్ణిమా థియేటర్	:	ఫిదా

అధికారులకు 'తప్పుల' తలనొప్పి!

- మీభూమి మీ ఇంటికిలో వెల్లువెత్తిన అర్జీలు
- అడంగళ్, ఆధార్ తప్పులతో అవస్థలు
- సరిచేసినా పునరావృతం అవుతున్న వైనం
- సరైన ఫలితమివ్వని గ్రామసభ



తహసీల్దార్ కార్యాలయం

మండవల్లి : గ్రామాల్లోని ప్రజలకు సంబంధించిన భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వమిస్తున్న మీభూమి మీఇంటికి కార్యక్రమం అధికారులకు తలనొప్పులు తెచ్చిపెడుతోంది. పంట పొలాలు కంప్యూటరైజ్డ్ చేయడంతో వాటిలో ఉన్న తప్పులను సరిచేయడానికి రెవెన్యూ అధికారులు మూడో విడతగా మీఇంటికి మీభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆగస్టు 1వ తేదీ నుంచి 24 వరకు ఈ గ్రామసభలు అన్ని పంచాయతీ కార్యాలయాల వద్ద జరిగాయి. రైతు సేవలో రెవెన్యూ అధికారులు అని రైతుల నుంచి అర్జీలు లిఖిత పూర్వకంగా సేకరించారు. ఈ విధంగా రైతులు 714 దరఖాస్తులు ఆయా పంచాయితీల నుంచి ఇచ్చారు. వీటిని రెవెన్యూ అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం అడంగళ్ లో పలువురు రైతుల పేర్లు తప్పుల తడకగా ఉన్నాయి. ఆధార్ నంబర్లు తప్పుగా వచ్చాయి. ఇవి సక్రమంగా లేక లబ్ధిదారులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీటిని రెవెన్యూ అధికారులు సరిచేస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో నివారించలేకపోతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామసభలతో ఫలితం లేకుండాపోతుందని విమర్శలొస్తున్నాయి.

దరఖాస్తుల వివరాలు

ఉనికిలిగ్రామంనుంచి 104, కానుకొల్లు 45, పెరికెగూడెం 147, మండవల్లి 22, సింగనపూడి 30, మొఖాసకలవపూడి 1, లేళ్ళపూడి 17, చింతలపూడి 6, పలసపూడి 41, పుట్లచెరువు 11, భైరవపట్నం 1, శోభనాద్రిపురం 3, చావలిపాడు 18, లోకుమూడి 4, లింగాల 18, గన్నవరం 15, మూడుతాళ్ళపాడు 17, దరఖాస్తులు రెవెన్యూ అధికారుల వద్దకు చేరాయి. అలాగే పిల్లిపాడు 23, అయ్యవారిరుద్రవరం 1, అప్పాపురం 6, ప్రత్తిపాడు 2, తక్కెళ్ళపాడు 18, పెనుమాకలంక 13, నందిగామలంక 40, కొవ్వాడలంక 6, చింతపాడు 16, దయ్యంపాడు 12, పులపర్రు 15, నుచ్చుమిల్లి 52, ఇంగ్లిపాకలంక 10 అర్జీలను పంట భూములకు సంబంధించిన తప్పొప్పులపై అర్జీలు అందించారు. వీటిలో అధికశాతం అడంగళ్‌లో తప్పులు, ఆధార్ నంబర్లలో తప్పొప్పులపై అర్జీలు వచ్చాయి. 300 అర్జీలు అడంగళ్‌లో తప్పులు, 150 అర్జీలు ఆధార్ నంబర్లలో తప్పులపై వచ్చాయి.

70 శాతం పూర్తయ్యాయి



మీఇంటికి మీభూమి ప్రోగ్రాం ద్వారా ఇప్పటివరకు 70 శాతం అర్జీలు పరిష్కరించాం. అడంగళ్, ఆధార్ నంబర్లలో తప్పులు ఉంటే రైతులకు ఇబ్బందికరంగా ఉంటున్న విషయం వాస్తవమే. మిగిలిన 30 శాతం అర్జీలు 2 రోజుల్లో పరిష్కరిస్తాం. సెప్టెంబర్ 1 నుంచి ఆయా గ్రామాల్లో అర్జీదార్ల సమస్యల పరిష్కారంపై వారికి వివరిస్తాం.

– పి. మధుసూదనరావు, తహసీల్దార్, మండవల్లి

ఉత్సహంగా విజ్ఞాన్ కాలేజీ ఫ్రెషర్స్ వేడుక

కైకలూరు : కొత్త విద్యార్థులకు స్వాగతం పలుకుతూ విజ్ఞాన్ కాలేజీ యాజమాన్యం బుధవారం ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుక ఎంతో ఆకట్టుకుంది. ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) హాజరయ్యారు. 22 సంవత్సరాల క్రితం కేవలం 22 మంది విద్యార్థులతో ప్రారంభమైన కాలేజీలో ఇప్పుడు 1700 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. అంచలంచెలుగా ఎదగడం అభినందనీయమన్నారు. కాలేజీ కరస్పాండెంట్ జి.పి.రాంగారావు మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. అనంతరం కరస్పాండెంట్ రంగారావు, కనకదుర్గ దంపతులను అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి.



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దూలం నాగేశ్వరారవు

స్కూల్ కరస్పాండెంట్ జి.లక్ష్మి, డైరెక్టరు ఆర్.కె. ఇంటర్, డిగ్రీ, డీఎడ్ కాలేజీల ప్రిన్సిపాళ్లు కె.దీనమనసు, కె.మైనర్ బాబు, పి.జె.కిషోర్‌బాబు, స్టాఫ్ సభ్యులు సంజీవరావు, పోతురాజు, ప్రసాద్, నల్లా కిషోర్, నవీన్ పాల్గొన్నారు.

మిలీనియం మార్చ్ జయప్రదం చేయాలి

ముదినేపల్లి రూరల్ : ఉపాధ్యాయులు, ఉద్యోగులకు నష్టం చేకూర్చే సీపీఎస్‌కు వ్యతిరేకంగా శుక్రవారం విజయవాడలో నిర్వహించే మిలీనియం మార్చ్‌ను జయప్రదం చేయాలని పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు కోరారు. ముదినేపల్లిలో బుధవారం మాట్లాడుతూ సీపీఎస్‌తో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ అనంతరం ఆర్థికపరమైన పలు సదుపాయాలు కోల్పోతారన్నారు. దీనిపై గతంలో అనేక ఉద్యమాలు చేపట్టినా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఇందుకు నిరసనగా చేపట్టిన మిలీనియం మార్చ్ కార్యక్రమంలో ఉపాధ్యాయులంతా పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలపాలన్నారు. పోస్టర్‌ను నేతలు ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్, యూటీఎఫ్, పీఆర్‌టీయూ నేతలు బేతాళ రాజేంద్ర ప్రసాద్, జాన్సన్ బాబు, జి.రమేష్, పి.కుమారస్వామి, అబ్దుల్ రఫీ మాట్లాడారు.

మాజీ సర్పంచి కుటుంబ సభ్యులకు పరామర్శ



మాజీ సర్పంచి భార్యతో మాట్లాడుతున్న మంత్రి

మండవల్లి : ఇటీవల హత్యకు గురైన మాజీ సర్పంచి బోడావులు కృష్ణారావు కుటుంబ సభ్యులను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ బుధవారం పరామర్శించారు. కృష్ణారావు ఫొటోకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కృష్ణారావు భార్యను హత్య ఉదంతంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తు వేగవంతం చేయాలని సీఐ రవికుమార్‌ను, మంత్రి కామినేని ఆదేశించారు. సీఐ రవికుమార్, ఎస్ఐ ఎ.మణికుమార్,కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ మట్లపూడి నారాయణరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పెద్దిరెడ్డి రాము, మాజీ సర్పంచి గుడివాడ చిట్టిబాబు, గొట్టుముక్కల సత్యనారాయణరాజు, జాజుల పార్థసారథి, మల్లేశ్వరస్వామి ఆలయ చైర్మన్ బండి రంగారావు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గంగునేని వరప్రసాద్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కారి రాజు, లేళ్ళజాన్‌బాబు పాల్గొన్నారు.

నేటినుంచి బాబా మందిర వార్షికోత్సవాలు

ముదినేపల్లి రూరల్ : మండలంలోని చిగురుకోట శివారు నరసన్నపాలెం శ్రీషిర్డీ సాయిబాబా మందిర 15వ వార్షికోత్సవాలు గురు, శుక్రవారాల్లో నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్త శ్రవణం వెంకట సుబ్బారావు బుధవారం తెలిపారు. గురువారం సాయంత్రం బాబా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి అఖండ సాయినామ సంకీర్తన జరుపుతామన్నారు.

బైబై గణేషా



మండవల్లిలో గణనాధుని ఊరేగింపు

మండవల్లి : నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బుధవారం గణేష్ నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండవల్లిలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని ఘనంగా పురవీధులలో ఊరేగించారు. డప్పు వాయిద్యాలతో నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.

ఘనంగా వినాయకుడి నిమజ్జనం

ఊరేగింపునకు మహిళలు ఎదురేగి స్వామికి టెంకాయలు, అరటిపండ్లు, పూలు సమర్పించారు. ఆలయ ఛైర్మన్ బండి రంగారావు, ఎండోమెంట్స్ మేనేజర్ సి.హెచ్.శేషగిరిరావు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముదినేపల్లి మండలంలో

ముదినేపల్లి రూరల్ : సింగరాయపాలెం–చేవూరు పాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు ముగిశాయి. ఆలయావరణలో గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు రోజైన బుధవారం ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో పూజలు చేసి భక్తజనుల కోలాహలం మధ్య విగ్రహాన్ని ప్రధాన వీధుల్లో ఊరేగించి శ్రీహరిపురం వద్ద క్యాంప్‌బెల్ కాల్వలో నిమజ్జనం చేశారు. ఊరేగింపులో భారీ సంఖ్యలో యువకులు పాల్గొనగా మహిళలు హారతులు, కానుకలు సమర్పించారు. ఆలయ చైర్మన్ పరసా విశ్వేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



సింగరాయపాలెంలో వినాయకుడి ఊరేగింపు

రేపు కానుకలు లెక్కింపు

శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ హుండీల్లోని కానుకలు 1వతేదీన లెక్కిస్తామని చైర్మన్ తెలిపారు. ఆలయ సహాయ కమిషనర్ ఎం.శారదాకుమారి, గుడివాడ డివిజన్ ఎండోమెంట్స్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో జరిగే లెక్కింపు కార్యక్రమంలో వివిధ ఆలయాల మేనేజర్లు, సిబ్బంది పాల్గొంటారన్నారు.

ఆసక్తి పెంచేలా బోధన చేయాలి



ముదినేపల్లి రూరల్ : విద్యార్థుల్లో పఠనాశక్తి పెంచేలా సులభమైన పద్ధతుల్లో బోధన చేయాలని ఎంఈవో బొడ్డు శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వాడవల్లి, వణుదుర్రు యూపీ స్కూళ్లను ఎంఈవో బుధవారం పరిశీలించారు. లెక్కలు, ఇంగ్లిష్ సబ్జెక్టులపై విద్యార్థుల్లో నెలకొనే సందేహాలు, భయాలు పోగొట్టాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. మధ్యాహ్న భోజన పథకం మెనూ సక్రమంగా నిర్వహించేలా వంట ఏజెన్సీలపై పర్యవేక్షణ చేయాలని కోరారు. రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

2న బామ్‌సేఫ్ 20వ రాష్ట్ర సదస్సు

మండవల్లి : విజయవాడలోని రాఘవయ్యపార్క్ ఎదురుగా ఉన్న మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రం ఆడిటోరియమ్‌లో సెప్టెంబర్ 2,3 తేదీల్లో బామ్‌సేఫ్ 20వ రాష్ట్ర సదస్సు జరుగుతుందని జిల్లా బామ్‌సేఫ్ ఇన్‌చార్జి డి రాజకుమార్ బుధవారం తెలిపారు. దిఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్, మైనార్టీ కమ్యూనిటీస్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సదస్సు జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన మేధావులు పెద్దసంఖ్యలో సదస్సుకు తరలి రావాలని కోరారు.

బూత్ కమిటీలు త్వరితగతిన పూర్తి చేయాలి

లోకుమూడి(మండవల్లి) : గ్రామాల్లో బూత్ కమిటీలు త్వరితగతిన పూర్తిచేయాలని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జి జయమంగళ వెంకటరమణ కోరారు. లోకుమూడి గ్రామంలో ఆయన నివాసం వద్ద మండల సమన్వయ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ పట్టిసీమ నీరు శివారు నియోజకవర్గం కైకలూరు రావడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సత్కరించిన ఎంఈవో రామారావు

చావలిపాడు(మండవల్లి) : మండలంలోని చావలిపాడు ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఇటీవల బదిలీపై వెళ్లిన ముగ్గురు ఉపాధ్యాయులను ఎంఈవో కె.రామారావు బుధవారం ఘనంగా సత్కరించారు. ఎంఈవో మాట్లాడుతూ కైకలూరు ఓరియంటల్ ప్రైమరీ స్కూల్‌కు వెళ్లిన దానం ప్రసాద్‌బోధనలో నవరసాలు ఒలికించేవారని, యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా పలు సమస్యలు పరిష్కరించేవారని అన్నారు. వేరొక ఉపాధ్యాయుడు కందుల భోగేశ్వరరావు అంకితభావంతో విద్యార్థులను తీర్చిదిద్దారని, హిందీ పండిట్ సునీత విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేశారన్నారు. బదిలీపై వెళ్లిన వీరు మాట్లాడుతూ ఎంఈవో రామారావు వద్ద పనిచేసినందుకు గర్వపడుతున్నామన్నారు. హెచ్‌ఎం తోట ఉదయ్‌కుమార్, ఉపాధ్యాయులు గద్దె నారాయణరావు, వాణి, రమాదేవి, శ్రీలక్ష్మి, సత్యనారాయణ, ఏలియ్య పాల్గొన్నారు.

భగవద్గీత పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



భగవద్గీత పోటీల్లో బహుమతులు పొందిన విద్యార్థులు

ముదినేపల్లి రూరల్ : స్థానిక లిటిల్ ఫ్లవర్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు నియోజకవర్గ స్థాయి భగవద్గీత పోటీల్లో ప్రతిభ చూపి బహుమతులు సాధించారని ప్రిన్సిపాల్ బలుసు రఘురామయ్య బుధవారం తెలిపారు. కైకలూరు వికాస తరంగణి ఆధ్వర్యంలో ఈ పోటీలు బుధవారం జరిగాయన్నారు. శ్లోకాల పోటీల్లో బొర్రా కోమల, పోలగాని హర్ష ప్రథమ, కంతేటి లత ద్వితీయ, భట్రాజు కీర్తి తృతీయ బహుమతులు సాధించి నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు పొందారని చెప్పారు. పెరుమాళ్ళ ఆదిత్య కన్సోలేషన్ బహుమతి సాధించాడన్నారు. విజేతలను ప్రిన్సిపాల్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ సాయి సుమిత్, ఉపాధ్యాయులు అభినందించారు.

కృష్ణాజిల్లా | గురువారం | ఆగస్టు | 31 | 2017
సాక్షి

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



- **సుదర్శనం :** రూ.300 దర్శనం టికెట్లు సెప్టెంబర్ 6వ తేదీ నుంచి నవంబర్ 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్నాయి.
- **వసతి గదులు :** అక్టోబర్ 26వ తేదీ నుంచి నవంబర్ 24 వరకు గదులు అందుబాటులో ఉన్నాయి.
- **ఆర్జిత సేవలు :** ఈ టికెట్లు సెప్టెంబర్ నెలలో అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకునే వారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకు రావలెను.
- **ఆర్జిత బ్రహ్మోత్సవం :** రోజూ మధ్యాహ్నం 1.30 గంటలకు – ఒకరికి రూ.200
- **అష్టదళ పాద పద్మారాధన :** ప్రతి మంగళ వారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.1250
- **సుప్రభాతం :** రోజూ ఉదయం 2.30 గంటలకు – ఒకరికి రూ.120
- **ఊంజల సేవ :** రోజూ మధ్యాహ్నం ఒంటి గంటకు – ఒకరికి రూ.200
- **వసంతోత్సవం :** రోజూ మధ్యాహ్నం 2.30 గంటలకు – ఒకరికి రూ.300
- **నిజపాదదర్శనం :** ప్రతి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.200
- **విశేషపూజ :** ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు – ఒకరికి రూ.600
- **కల్యాణం :** రోజూ మధ్యాహ్నం 12 గంటలకు – జంటకు రూ.1000 తిరుమలలో వివాహం చేసుకునే వారు ముందుగా టీటీడీ ఈ–దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి. దర్శనం, గదులను 90 రోజులు ముందు నుంచి జారీ చేస్తారు. ఆర్జిత సేవల టికెట్లను 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.
- **కౌంటర్ పనిచేయు వేళలు :** ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి 3 నుంచి సాయంత్రం 6గంటల రకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	ఖాళీ లేవు
రూ.50 గదులు	ఖాళీ లేవు
రూ.100 గదులు	ఖాళీ లేవు
రూ.500 గదులు	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–250 ఖాళీ
వసంతోత్సవం	– 150ఖాళీ
ఆర్జిత బ్రహ్మోత్సవం	–200 ఖాళీ

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

వక్ఫ్ ఎన్నికలకు చిట్టినగర్‌లో పోలింగ్ కేంద్రం

చిట్టినగర్ (విజయవాడ పశ్చిమం): రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ల ఎన్నికలకు చిట్టినగర్ మోతీ మసీదు, షాదీఖానాలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ పక్రియ కొనసాగుతుంది. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలింగ్‌కు అవసరమైన ఏర్పాట్లను బుధవారం ఎన్నికల అధికారి ఉషాకుమారి పరిశీలించారు. రెండు డైరెక్టర్లకు గాను మొత్తం ఆరుగురు అభ్యర్థులు పోటీలో ఉండగా 13 జిల్లాల నుంచి మొత్తం 165 మంది ముతావల్లీలు, ఇమామ్‌లు, ముజా వార్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రానికి తరలిరానున్నారు. ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యల గురించి కొత్తపేట సీఐ దుర్గారావుకు సూచిం చారు. ఓటింగ్ పక్రియ పూర్తయిన తర్వాత సాయంత్రం ఫలితాలను ప్రకటిస్తారు. ఏర్పాట్లను పరిశీ లించిన వారిలో వక్ఫ్ బోర్డు సీఓ అబ్దుల్ ఖదీర్, నషీర్ పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై సూచనలు ఇస్తున్న ఎన్నికల అధికారి ఉషాకుమారి

వీఐపీ డైరీ

- మంత్రి కొల్లు రవీంద్ర గురువారం ఉదయం వెలగపూడి, సాయంత్రం కొమరవోలలో పర్యటస్తారు.
- బందరు ఎంపీ కొనకళ్ల నారాయణరావు ఉదయం మచిలీపట్నం, సాయంత్రం కొమరవోలు ఉంటారు.
- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ ఉదయం విజయవాడలో, సాయంత్రం కొమరవోలు ఉంటారు.
- కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఉదయం ఉంగుటూరు మండలం ఆత్కూరు, సాయంత్రం విజయవాడలో ఉంటారు.
- జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, జాయింట్ కలెక్టర్–2 డి.మార్కండేయులు, జెడ్పీ సీఈఓశ్రీదేవి విజయవాడలో ఉంటారు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్రహోమం, అంనతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసి వేస్తారు.

– ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమం)

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళ వారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	99, 107, 118
చికెన్ విత్ స్కిన్	190
చికెన్ విత్ స్కిన్‌లెస్	200

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

గుడివాడ/విజయవాడ వాతావరణం

గరిష్టం కనిష్టం

34.8°/24.0° 35.0/24.8

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.5	27.6
కోల్‌కతా	35.2	26.0
బెంగళూరు	28.5	31.1
ముంబై	30.5	23.1
చెన్నై	36.1	25.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.8/27.0	కాకినాడ	33.8/24.0
ఒంగోలు	36.6/26.0	ఖమ్మం	33.0/20.0
చిత్తూరు	36.5/26.0	విశాఖపట్నం	32.7/24.6
తిరుపతి	36.5/26.0	శ్రీకాకుళం	32.6/26.5
అనంతపురం	35.0/25.0	విజయనగరం	32.6/26.5
విజయవాడ	35.0/24.6	నల్లగొండ	32.6/24.0
కడప	34.8/26.0	ఆదిలాబాద్	32.6/21.0
గుంటూరు	34.8/24.0	హైదరాబాద్	32.0/22.3
కర్నూలు	34.6/25.0	రంగారెడ్డి	32.0/22.3
కరీంనగర్	34.2/25.2	నిజామాబాద్	31.9/24.0
ఏలూరు	34.0/25.6	మెదక్	31.7/21.6
రాజమండ్రి	34.0/25.6	వరంగల్	31.6/24.5
తాడేపల్లిగూడెం	34.0/25.6	మహబూబ్‌నగర్	31.4/23.0

బుల్లితెర


W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30	స్క్రీన్‌ప్లే
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు




మూవీస్ నౌ
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ



హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐరన్ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

ఇదీ పోలీసు సిబ్బంది పరిస్థితి

- వరుస బందోబస్తులతో బేజారు
- ఖాళీగా దర్శనమిస్తున్న పోలీసు స్టేషన్లు

ఒత్తిడి ఫుల్.. తీరిక నిల్!

కోనేరుసెంటర్ (మచిలీపట్నం) : మొన్న అమరావతి డ్యూటీ.. నిన్న ముద్రగడ డ్యూటీ.. ఆ తర్వాత నంద్యాల ఎన్నికల డ్యూటీ.. వెంటనే ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు డ్యూటీ.. అంతకు ముందు నవ నిర్మాణ దీక్ష డ్యూటీ ఇవి కాక సెక్రటేరియట్, ఇసుక రేవుల్లో దశలవారీగా డ్యూటీలు.. ఇలా వరుస డ్యూటీలతో జిల్లాలోని పోలీసులు నిత్యం నలిగిపోతున్నారు. బందోబస్తుల పేరుతో జిల్లాలోని పోలీసులు పట్టుమని పది రోజులు కూడా స్టేషన్లలో విధులకు పరిమితం కాలేని పరిస్థితి కనబడుతోంది. జిల్లా పోలీసు యంత్రాంగంలో అధికారులు మొదలు పోలీసు కానిస్టేబుళ్ల వరకు సక్రమంగా విధులు నిర్వహించలేని పరిస్థితి ఏర్పడుతోంది. బందోబస్తు, ఇతరత్రా డ్యూటీలతో సొంతగూటిని వదిలి పరాయి గూటిన డ్యూటీలు చేయాల్సివస్తుండటం యంత్రాంగాన్ని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోంది. దీంతో జిల్లాలోని పోలీసు సిబ్బంది ఉన్న విధులు నిర్వర్తించలేక, అదనపు డ్యూటీలు చేయలేక, ఎదురవుతున్న ఒత్తిడిని ఉన్నతాధికారులకు చెప్పుకోలేక సతమతమవుతున్నారు. ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు.

బందోబస్తులతో బేజారు

ఇటీవల వరుస బందోబస్తులతో జిల్లాలోని పోలీసులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారనడంలో సందేహం లేదు. స్టేషన్ డ్యూటీలతో పాటు ప్రభుత్వం తలపెట్టే ప్రతి కార్యక్రమానికి పోలీసుల అవసరం ఉండటంతో జిల్లాలోని సిబ్బంది వరుస బందోబస్తులతో నలిగిపోతున్నారు. బందోబస్తు పేరుతో జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర జిల్లాలు, జిల్లాలోని వేరే ప్రాంతాలకు తరలిపోవాల్సిరావడంతో పోలీస్ స్టేషన్లు చాలా వరకు ఖాళీగా కనబడుతున్నాయి. ఫిర్యాదుదారులు న్యాయం కోసం ఠాణాలకు వెళ్లినా పలు చోట్ల అధికారులు కనబడని పరిస్థితి ఉంది.



పెడన పోలీస్‌స్టేషన్

పోలీసు స్టేషన్లు వెలవెల

గడిచిన నెల రోజుల్లో జిల్లాలోని అనేక మంది పోలీసులు బందోబస్తు పేరుతో ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవటంతో పలు పోలీస్‌స్టేషన్‌లు సిబ్బంది కొరతతో వెలవెలబోతున్నాయి. ఇటీవల కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం పాదయాత్ర అంటూ ఉద్యమానికి పిలుపునివ్వటంతో జిల్లాలోని అనేక మంది పోలీసులను కిర్లంపూడికి తరలించారు. నంద్యాల ఉప ఎన్నికల పేరుతో జిల్లా నుంచి మరో 170 మంది పోలీసులను బందోబస్తు కోసం అక్కడికి పంపారు. కాకినాడ ఎన్నికల బందోబస్తుకు ఇంకొంత మందిని పంపగా, శనివారం ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పర్యటన పేరుతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మరో 172 మందిని విజయవాడకు పంపారు. కిర్లంపూడి బందోబస్తుకు వెళ్లిన సిబ్బంది రోజుల తరబడి అక్కడే ఉండిపోవటంతో ఆరోగ్యపరమైన సమస్యలతో హైరానా పడుతున్నా ప్రభుత్వం పోలీసుల పట్ల ఏ మాత్రం కనికరం చూపని పరిస్థితి.

పెడన పోలీస్‌స్టేషన్ చాలావరకు ఖాళీ

జిల్లాలోని పలు పోలీసు స్టేషన్ల పరిస్థితి ఒకలాఉండగా, పెడన పోలీస్‌స్టేషన్ పరిస్థితి మరింత దయనీయంగా మారింది. స్టేషన్‌లో దాదాపు 24 మందికిపైగా సిబ్బంది ఉండాల్సి ఉండగా బందోబస్తు పేరుతో కొంత మంది, డీఎస్పీ, సీఐ స్థాయి అధికారుల వద్ద డూయింగ్ డ్యూటీ పేరుతో మరికొంత మంది, మిగిలిన ఇంకొంతమంది టర్న్ డ్యూటీ పేరుతో సీఎం క్యాంపు కార్యాలయం, రైల్వే, బందరు సబ్ జైలు, మంగినపూడి బీచ్ తదితర ప్రదేశాల్లో ఉండిపోతున్నారు. దీంతో పెడన పోలీస్‌స్టేషన్‌లో అతి తక్కువ మంది విధులు నిర్వహించాల్సివస్తోంది. సిబ్బంది కొరతతో బాధితులకు శాఖాపరంగా సేవలు అంతంత మాత్రంగా అందుతున్నాయనే వాదన పెడన వాసుల నుంచి వినబడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

7న రైతు సాధికార సంస్థ ముట్టడి

ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రావుల వెంకయ్య


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రావుల వెంకయ్య తదితరులు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : ఒకే దఫా రైతు రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 7న గన్నవరంలోని రైతు సాధికార సంస్థ ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ ఉపాధ్యక్షుడు రావుల వెంకయ్య తెలిపారు. దేశ వ్యాప్తంగా రైతుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు రైతాంగ డిమాండ్ల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హనుమాన్‌పేటలోని దాసరి భవన్‌లో చలో గన్నవరం వాల్ పోస్టర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించారు. రావుల వెంకయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు అన్నిరకాల రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన బాబు అధికారంలోకి రాగానే షరతులు విధించారన్నారు. రుణమాఫీ లక్ష్యాన్ని రూ.84 వేల కోట్ల నుంచి రూ.24 వేల కోట్లకు కోత విధించారని తెలిపారు. దీంతో రైతులు అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా రైతు రుణాలన్నీ మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు మద్దతు ప్రకటించారు. ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, జిల్లా కార్యదర్శి యలమందరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఉమామహేశ్వరరావు, నాయకులు కాట్రగడ్డ జోషి, పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సంస్థాగత ఎన్నికలతో కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తాం

ఏఐసీసీ ప్రతినిధి విలాస్ రాథోడ్


మాట్లాడుతున్న విలాస్ రాథోడ్, పక్కన ధనేకుల తదితరులు

పెనమలూరు : కృష్ణా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించి పార్టీని బలోపేతం చేస్తామని ఏఐసీసీ ప్రతినిధి, జిల్లా సంస్థాగత ఎన్నికల ఇన్‌చార్జి విలాస్‌రాథోడ్ పేర్కొన్నారు. కానూరులో డీసీసీ అధ్యక్షుడు ధనేకుల మురళీమోహనరావు కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలో కష్టపడి పనిచేసేవారిని గుర్తించి వారికి కీలక పదవులు ఇస్తామని చెప్పారు. త్వరలో ఎన్నిక ప్రక్రియ ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. డీసీసీ అధ్యక్షుడు ధనేకుల మురళీమోహనరావు మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల్లో అవినీతి, అక్రమాలు జరిగాయన్నారు. ఓటరు స్వేచ్ఛగా ఓటు వేయలేకపోయాడని ఆరోపించారు. నంద్యాల ఎన్నికలు రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చాయన్నారు. కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి వి.గురునాధం, ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు, మండల అధ్యక్షుడు కిలారు వెంకటరత్నం పాల్గొన్నారు.

4,531 టిక్కీల మిర్చి కొనుగోలు

నందిగామ : ఏఎంసీ ఆవరణలో బుధవారం మిర్చి కొనుగోళ్లు జరిగాయి. పలు గ్రామాల నుంచి రైతులు సుమారు 7 వేల టిక్కీల వరకు మిర్చి తీసుకురాగా 4,531 టిక్కీలను వ్యాపారులు కొనుగోలు చేసినట్లు ఏఎంసీ సిబ్బంది తెలిపారు. అత్యధిక ధర రూ.8,100 పలకగా, అత్యల్ప ధర రూ.3,200 వరకు కొనుగోలు చేశారు. మొత్తం 125 మంది రైతులు మిర్చిని తీసుకురాగా, వారిలో 83 మంది రైతులకు చెందిన మిర్చిని వ్యాపారులు కొనుగోలు చేశారు. కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన 21 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

వీనుల విందుగా వీణా వాదన

అలరించిన సంకీర్తనలు



కచేరీ నిర్వహిస్తున్న శశిధర్

విజయవాడ కల్చరల్ : లయనాద కళాస్రవంతి దశమ వార్షికోత్సవం సందర్భంగా దుర్గాపురంలోని ఘంటసాల వెంటకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో ఆరు రోజులపాటు నిర్వహించే సంగీతోత్సవాలు శాస్త్రీయ సంగీత వైభవాన్ని చాటుతున్నాయి. బుధవారం నాటి కార్యక్రమాలు చిన్నారి మల్లాది అభిజ్ఞవాణి గాత్రంతో ప్రారంభమయ్యాయి. ఘంటసాల అనంత తేజస్వి, జీఎస్ ప్రణీత పలు వాగ్గేయకార కీర్తనలు ఆలపించారు. పారుపల్లి రామకృష్ణయ్య పంతులు సంగీత కళాశాల జూనియర్ విద్యార్థులు త్యాగరాజ స్వామి కృతులను గానం చేశారు. చివరిగా సంగీత విద్వాంసులు శశిధర్ నిర్వహించిన వీణా వాద్య కచేరీ శ్రావ్యంగా సాగింది. మృదంగంపై కార్తీకేయ ఆదినారాయణ, ఘటంపై కేవీ కిషోర్ సహకరించారు. నేటి కార్యక్రమాలు : సాయంత్రం 5 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. చావలి వేంకటలక్ష్మీలావణ్య, కేవీఆర్‌కే విద్య, రాజనాల అనిల్‌కుమార్, మల్లాది కార్తీక త్రివేణి గాత్ర సంగీత కార్యక్రమాలు ఉంటాయి.

సమరయోధుడికి ఇచ్చే గౌరవం ఇదేనా?

చిట్టి విగ్రహం ఎదుట మరుగుదొడ్లను తొలగించాలి


చిట్టి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

చిట్టినగర్ (విజయవాడ పశ్చిమ) : స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన మరుపిళ్ల చిట్టి విగ్రహం ఎదుట ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను వెంటనే తొలగించాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. కేటీ రోడ్డులోని మరుపిళ్ల చిట్టి పార్కు వద్ద బుధవారం సర్దార్ మరుపిళ్ల చిట్టి శత జయంత్యోత్సవాల కమిటీ చైర్మన్, స్థానిక పెద్దలు ఆందోళన నిర్వహించారు. తొలుత పార్కులోని చిట్టి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం పార్కు గేటు వద్ద నిరసన తెలిపారు. సుమారు 6 దశాబ్దాల చరిత్ర కలిగిన చిట్టిగారి పార్కులో పుష్కరాల భక్తుల కోసం మరుగుదొడ్లను నిర్మించారని, అయితే వాటిని నేటికీ తొలగించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. కమిషనర్ వెంటనే పార్కులో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను తొలగించాలని కోరుతున్నామన్నారు. అనంతరం పార్కు నుంచి ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి వెళ్లిన నేతలు కమిషనర్ జె.నివాస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే జలీల్ ఖాన్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పణుకు శేషు, పోతిన బేసుకంఠేశ్వరుడు, పోతిన రామారావు, కొరగంజి భాస్కరరావు, బైపిళ్ల ముత్యాలరావు, కొరగంజి భాను, పోతిన సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ నిర్మాణానికి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి

కలెక్టర్ లక్ష్మీకాంతం

భవానీపురం (విజయవాడ పశ్చిమం) : దసరా ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని కనకదుర్గా ఫ్లైఓవర్ నిర్మాణానికి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. ఆయన తన క్యాంపు కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ జె.నివాస్, సోమా కంపెనీ ప్రతినిధులు, ఆర్ అండ్ బీ (ఎన్‌హెచ్) ఎస్ఈ జాన్ మోషేతో కలిసి సమావేశం నిర్వహించారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా భక్తులకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను మళ్లించేందుకు పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. కృష్ణలంక సబ్–వే పనులు పూర్తి చేసి దసరా నాటికి సిద్ధం చేయాలని ఆదేశించారు. నిర్దిష్ట సమయానికి పనులు జరిగేలా అవసరమైన సామగ్రిని, అదనపు కూలీలను సమీకరించుకోవాలని సోమా కంపెనీ ప్రతినిధులకు చెప్పారు. దుర్గగుడి టోల్‌గేట్ వద్ద జరుగుతున్న అండర్ టన్నెల్ మార్గంతో పాటు మెట్ల పనులు పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా సొరంగం నుంచి సితార జంక్షన్ వరకు కబేళా రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. గొల్లపూడ నుంచి షాబాదు రోడ్డు పనులను వేగవంతంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బీ ఇంజినీర్లకు సూచించారు. సమావేశంలో ఆర్డీవో ఎస్.హరీష్, డీటీసీ మీరాప్రసాద్ పాల్గొన్నారు.



సదస్సులో సీఆర్‌డీఏ అధికారి శాస్త్రికి సమస్యలను తెలియజేస్తున్న రైతులు

- అభివృద్ధి పేరుతో భూములు లాక్కునే యత్నం
- బ్యాంకర్ల సదస్సులో గళమెత్తిన రాజధాని రైతులు

అవినీతికి కేరాఫ్ సీఆర్‌డీఏ

వెంకటపాలెం(తుళ్లూరు రూరల్): ‘‘మా భూముల సమస్యలపై అధికారులను ప్రశ్నించడమే మేము చేస్తున్న తప్పులా ఉంది...మా సమస్యలు పరిష్కరించండి అన్నందుకు మాపై కేసులు బనాయించి స్టేషన్ల చుట్టూ తిరిగేలా చేశారు.’’ అంటూ యర్రబాలెం, పెనుమాక గ్రామాల రైతులు సీఆర్‌డీఏ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తుళ్లూరు మండలం వెంకటపాలెం గ్రామంలోని సీఆర్‌డీఏ యూనిట్ కార్యాలయంలో బుధవారం ఉదయం సీఆర్‌డీఏ అధికారులు, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు రాజధాని రైతులతో సమావేశం నిర్వహించారు. సీఆర్‌డీఏ భూవ్యవహారాల సంచాలకుడు బీఎల్ చెన్నకేశవులు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సీఆర్‌డీఏ స్ట్రాటజీ డైరెక్టర్ శాస్త్రి రైతులకు ప్రపంచబ్యాంకు ద్వారా రుణం తీసుకుని ఏ విధంగా అమరావతి ప్రాంతం అభివృద్ధి చేయనున్నారో వివరించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ సీఆర్‌డీఏ కార్యాలయాలు అవినీతికి అడ్డాగా మారాయని, రైతులు తమ సమస్యల పరిష్కారానికి కార్యాలయానికి వెళ్తే లంచాలు డిమాండ్ చేస్తున్నారని అరోపించారు. యర్రబాలెంకు చెందిన వి.కె.రెడ్డి అనే రైతు గతంలో ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయొజనం లేకపోయిందని అన్నారు. వెలగపూడి, రాయపూడి రైతులు మాట్లాడుతూ ల్యాండ్ పూలింగ్‌లో తమ భూములు ఇవ్వలేదని జరీబు భూములను దుక్కులుగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణంలో ఇళ్లు కోల్పోతున్న వారి వివరాలను తెలపాలని ఆరు నెలలుగా పెనుమాక సీఆర్‌డీఏ కార్యాలయంలో అధికారులను అడుగుతున్నా, ఇంకా సమాచారం రాలేదని చెబుతూ వచ్చారని, ఇప్పుడు ఇక్కడ వందల సంఖ్యలో ఇళ్లు పోతున్నాయని చెబుతున్నారని పెనుమాక గ్రామస్తులు ప్రశ్నించారు. సమస్యలను తమకు చెప్పవద్దని అధికారులు అనడంతో రైతులు నేరుగా ప్రపంచ బ్యాంకు బృందంతోనే చెప్పుకున్నారు. రాజధానిలో రాబోయే ప్రతి సంస్థలో రైతుల పిల్లలకు మొదటి అవకాశం కల్పించాలని కోరారు. ప్రతిదానికి తాము ప్రాధేయపడే పనిలేకుండా రైతులతో కమిటీలు నియమించాలని అధికారులకు సూచించారు.



రైతుల సమస్యలను నమోదు చేసుకుంటున్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు

సమస్యలు చెప్పవద్దు.... సలహాలు, సూచనలు ఇవ్వండి

రాజధానికి భూములు త్యాగం చేసిన రైతుల సమస్యలను వినడానికి సీఆర్‌డీఏ అధికారులకు విసుగ్గా ఉందని భూములు ఇచ్చిన రైతులు అరోపిస్తున్నారు. సదస్సులు నిర్వహిస్తారు కాని తమ గోడు పట్టించుకోరంటున్న రైతుల అరోపణను బుధవారం సీఆర్డీఏ అదికారులు నిజం చేశారు. ప్రపంచ బ్యాంకు బృందంతో జరిగిన సమావేశంలో కొందరు రైతులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించాలని అడగ్గానే అధికారులు మీ వ్యక్తిగత సమస్యలు ఇక్కడ ప్రస్తావించవద్దని, అభివృద్ధికి సహకరించి సలహాలు సూచనలు ఇవ్వాలని అనడంతో రైతులు కోపోద్రిక్తులయ్యారు.

సమస్యలు పరిష్కరించనపుడు సమావేశాలెందుకు?

నీరుకొండ(మంగళగిరి) : రాజధాని నిర్మాణానికి తామెవరం వ్యతిరేకం కాదని, రాజధాని నిర్మాణం కారణంగా ఏ ఒక్కరూ నష్టపోకూడదన్నదే తమ అభిమతమని రైతులు స్పష్టం చేశారు. మండలంలోని నీరుకొండ గ్రామంలో బుధవారం సీఆర్‌డీఏ అధికారులు ప్రపంచబ్యాంక్ అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ప్రపంచబ్యాంకు రుణం రూ.4500 కోట్లతో నిర్మించనున్న రాజధాని రోడ్లు, కొండవీటి వాగు ముంపు రిజర్వాయర్ల నిర్మాణాలపై రైతులకు వివరించారు. దీనిపై రైతులు మాట్లాడుతూ గత మూడేళ్లుగా తమ సమస్యలను ప్రతి సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని, అయితే అధికారులు సమస్యలను పరిష్కరించకుండా సమావేశాలు నిర్వహిస్తూ తమను మోసం చేస్తున్నారని విమర్శించారు. భూసమీకరణ పేరుతో రాజధాని నిర్మాణానికి భూములు సమీకరించిన ప్రభుత్వం సమీకరణ వలన కలిగే లాభాలను రైతులకు వివరించినప్పుడు, భూములు ఇవ్వని రైతుల భూములను 2013 భూసేకరణ చట్టం ప్రకారం సేకరిస్తామని చెబుతూ, రైతులకు కలిగే ప్రయోజనాలకు ఎందుకు వివరించడం లేదని నిలదీశారు. సేకరించిన భూమిలోని 20 శాతం భూమి అభివృద్ధి రైతులకు ఇవ్వాలని చట్టంలో చెబుతున్నా నివేదికలో ఎందుకు పొందుపరచలేదని ప్రశ్నించారు. దీనిపై ప్రపంచ బ్యాంకు అధికారులు వెంటనే చట్టంలోని అన్ని వివరాలను రైతులకు వివరంగా తెలిసేలా నివేదికలు తయారు చేసి అందజేయాలని సీఆర్‌డీఏ అధికారులకు సూచించడం గమనార్హం.

ఒక్క హామీ నెరవేర్చలేదు

ఇంటికో ఉద్యోగం, ఉచిత విద్య, ఉచిత వైద్యం, రూ.25 లక్షల వడ్డీ లేని రుణాలంటూ ఎన్నో హామీలను గుప్పించారని ఒక్కటీ నెరవేర్చలేదని రైతులు తెలిపారు. నిడమర్రు, కురగల్లు రైతులు పలువురు మాట్లాడుతూ తమ గ్రామంలో మల్లె తోటల్లో పనిచేసే మహిళలు రోజుకు 200 సంపాదిస్తారని, అలాంటిది పింఛను రూ.2500 ఇస్తే వారి కుటుంబం ఎలా బతుకుతుందన్నారు. తమ అభ్యంతరాలను తీసుకునేందుకు కూడా అధికారులు ముందుకు రావడం లేదని, తమ సమస్యలను పరిష్కరించనపుడు తాము ఎలా నమ్మి భూములు ఇస్తామని ప్రశ్నించారు. గ్రామానితో ఎలాంటి సంబంధం లేని పెనుమాక సర్పంచ్ కళ్ళం పానకాలరెడ్డి, స్థానిక గ్రామ టీడీపీ నేత మాదల రాజేంద్ర మాత్రం ప్రపంచబ్యాంకు వెంటనే నిధులు మంజూరుచేసి అభివృద్ధికి సహకరించాలని కోరడం కొసమెరుపు. ఈ సందర్భంగా నిడమర్రు, కురగల్లు గ్రామాలకు చెందిన రైతులు భారీగా హాజరై తమ అభ్యంతరాలను అందజేశారు. కార్యక్రమంలో సీఆర్‌డీఏ ల్యాండ్ డైరెక్టర్ బీఎల్ చెన్నకేశవులు, డిప్యూటీ కలెక్టర్ దాసు, ప్రపంచబ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

సామాజిక ప్రభావ అంచనా అంతా అబద్ధం



భూసేకరణ కోసం చేసిన సామాజిక ప్రభావ అంచనా కార్యక్రమం అంతా తప్పులతడకగా నడిచింది.భూములు ఇవ్వాల్సింది మేము. కాని అధికారులు తమకు అనుకూలమైన వ్యక్తుల వద్దకు వెళ్లి అభిప్రాయాలు తీసుకుని వస్తే అదెలా కుదురుతుంది. భూముల్లో పెద్దపెద్ద భవనాలు నిర్మించడం వీలు కాదు.ఈ భూమి 12 అంతస్తుల భవనాల నిర్మాణాలకు అనుకూలంగా ఉండదు.

–నవీన్‌రెడ్డి, పెనుమాక రైతు

బంగారం లాంటి భూమిని బీడు అంటున్నారు



మా పూర్వీకుల కాలం నాటి నుంచి ఏడాదికి రెండు రకాల పంటలు పండిస్తున్న భూములను నేడు దుక్కులుగా మార్చేశారు కారణం నేను పూలింగ్‌లో భూములు ఇవ్వలేదు. తొలుత జరీబు భూమిని మెట్టగా చూపించారు, ఇప్పుడు అసలు పదేళ్లుగా పంటలే పండించకుండా వదిలేసిన బీడు భూములు అని రికార్డులలో నమోదు చేస్తున్నారు.

–గద్దె చంద్రశేఖర్, వెలగపూడి రైతు

మలేషియా వెళుతున్న విజయవాడ కళాకారులు

పిరమిడ్ యోగా కేంద్రం ఆహ్వానం



విజయవాడ కల్చరల్: నగరానికి చెందిన నాట్యాచార్యుడు సప్తా శివకుమార్ బృందం మలేషియాకు చెందిన పైడా(పిరమిడ్ యోగా కేంద్రం) ఆహ్వానం మేరకు సెప్టెంబరు రెండవ తేదీ నుంచి నాలుగు రోజులపాటు భారతీయ నృత్యరీతులు అంశాలుగా నాట్య ప్రదర్శనలు ఇవ్వనున్నట్టు పైడా ప్రతినిధులు, రమణ, పద్మ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. పైడా వార్షికోత్సవాలు కౌలాలంపూర్‌లో వచ్చేనెల రెండవ తేదీ నుంచి 10 వ తేదీ వరకు జరుగుతాయని, ఈ సందర్భంగా ఆ దేశంలోని వివిధ ప్రాంతాల్లో శివకుమార్ బృందం భరతనాట్యం కూచిపూడి, కథక్‌ల తోపాటు, జానపద నృత్యాలను ప్రదర్శిస్తారని తెలిపారు. కార్యక్రమంలో నాట్యాచార్యులు సప్తా శివకుమార్, బుద్ధ లక్ష్మీవాత్సల్య. ప్రదీప్,(దివ్యాంగుడు) బిందుశ్రీ, యార్లగడ్డ శరద్యుతి నృత్యాలు ప్రదర్శిస్తారని వివరించారు. దూరదర్శన్ విశ్రాంత సంచాలకురాలు యార్లగడ్డ శైలజ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు.

బస్సు ప్రమాద కారణాలు వారంలో నిర్ధారిస్తాం

అశోక్ లైలాండ్ బృందం

బస్‌స్టేషన్(విజయవాడ తూర్పు) : ఆర్టీసీ బస్సు దగ్ధంపై కారణాలను పూర్తి స్థాయిలో పరిశీలించి వారంరోజుల్లో నిర్ధారిస్తామని ఆ బస్సు నిర్మాణ సంస్థ (అశోక్ లైలాండ్) బృందం తెలిపింది. గవర్నర్‌పేట డిపోకు చెందిన ఆర్టీసీ సీఎన్‌జీ బస్సు ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో మంగళవారం ప్రయాణికుల్ని ఎక్కించుకుని రోడ్డుపై వెళుతుండగా బస్సు నుంచి పొగలు వచ్చి మంటలు చెలరేగి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటనపై ఆర్టీసీ అధికారులు బస్సు నిర్మాణ సంస్థకు సమాచారం అందించగా బుధవారం చెన్నై నుంచి అశోక్ లైలాండ్ బృందం వచ్చింది. బృంద సభ్యులు బస్సును పరిశీలించి ఆర్టీసీ హౌస్‌లో ఆర్టీసీ అధికారులతో సమావేశమయ్యారు. సంస్థ అడిషనల్ జనరల్ మేనేజర్ అల్తాఫ్ షరీఫ్ మాట్లాడుతూ ప్రమాదానికి కారణం తెలియాలంటే ఇంకొన్ని రోజుల వ్యవధి అవసరమన్నారు. సమావేశంలో ఆర్టీసీ ఈడీ (ఆపరేషన్) కోటేశ్వరరావు, ఈడీ విజయవాడ ఎన్.వెంకటేశ్వరరావు, సీఎంఈఓ కేఎస్ ఆర్కే ప్రసాద్, డెప్యూటీ సీఎంఈఓ నాగేశ్వరరావు, రీజనల్ మేనేజర్ పీవీ రామారావు, సీఎంఈ జీవన్, సీటీఎం శ్రీరాములు పాల్గొన్నారు.

నేడు కల్చరల్ సెంటర్‌లో చిత్ర ప్రదర్శన ప్రారంభం

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): స్థానిక జమ్మిచెట్టు సెంటర్ సమీపంలో ఉన్న ది కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ అండ్ అమరావతిలో దక్షిణ కొరియా చిత్రకారిణి జాంగ్జాసియో గీసిన చిత్రాల ప్రదర్శనను గురువారం సాయంత్రం 4 గంటలకు నగర పోలీస్ కమిషనర్ గౌతమ్ సవాంగ్ ప్రారంభిస్తారని కల్చరల్ సెంటర్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని చిత్రకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు. ఈ ప్రదర్శన సెప్టెంబర్ 6 వతేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఉంటుందని తెలియజేశారు.

సెప్టెంబర్ 27న భవన నిర్మాణ కార్మికుల డిమాండ్ డే

- సెస్ నిధులను కార్మికుల సంక్షేమానికి వెచ్చించాలి
- నిర్మాణరంగ మెటీరియల్‌పై జీఎస్టీ భారం తగ్గించాలి
- మైనింగ్‌కు అనుమతి ఇవ్వాలి

సూర్యారావుపేట(విజయవాడ సెంట్రల్): దేశవ్యాప్తంగా నిర్మాణరంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 27న డిమాండ్ డే పేరుతో దేశవ్యాప్త ఆందోళనలు చేపడతామని కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(సీడబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు దేవంజ్ చక్రవర్తి తెలిపారు.విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న సీడబ్ల్యూఎఫ్ఐ అఖిల భారత కౌన్సిల్ సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. గ్రీన్‌బెల్ట్ పేరుతో ప్రభుత్వం మైనింగ్‌ను పూర్తిగా నిలిపివేసిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మైనింగ్‌కు అనుమతులు ఇవ్వాలని కోరారు. నిర్మాణ రంగ మెటీరియల్‌పై జీఎస్టీ భారాన్ని తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వాలు సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్ళిస్తున్నాయని ఆరోపించారు. నవంబర్ 9 నుంచి 11 వరకు ఢిల్లీలో జరిగే మహా పడావో కార్యక్రమంలో అన్ని రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో నిర్మాణ రంగ కార్మికులు పాల్గొనాలని కోరారు.ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.సింగారవేలు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులను కోల్పోయేలా చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నారని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.ఉమామహేశ్వరరావు, పి.నర్సింహారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీడబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు దేవంజ్ చక్రవర్తి, పక్కన సింగారవేలు


కల్యాణచక్రవర్తి, గొల్లపూడి


తరుణ్‌తేజ, న్యూ ఆర్టీసీ కాలనీ


స్వామి, పాత రాజీవ్‌నగర్


వై.వెంకటగోపి, రాజీవ్‌నగర్


కె.ఫణికుమార్, రామకృష్ణాపురం


జి.మణికంఠ, గాంధీనగర్


కేఎన్‌జీ చారి, తిరుపూరు


గోపాల్, విజయవాడ


హుస్సేన్ వల్లి, భవానీపురం


నవ్యశ్రావణి, విద్యాధరపురం


సీహెచ్ పృథ్వీసాయి, మచిలీపట్నం


సాత్విక్, చిట్టినగర్

పర్యావరణ పరిరక్షణే ప్రగతికి సోపానం అంటూ 'సాక్షి' ఇచ్చిన పిలుపునకు పాఠకులు ప్రతిస్పందిస్తూనే ఉన్నారు. ఈసిటీ ఆధ్వర్యంలో సాక్షి తలపెట్టిన 'సెల్ఫీ విత్ గణేశా'కు తాము పూజించిన మట్టి వినాయకుడి ఫొటోలను పంపుతూ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా వాట్సప్‌కు వచ్చిన ఫొటోల్లో కొన్ని ఇవి.

– సాక్షి, విజయవాడ

మట్టి ప్రతిమతో.. మధురానుభూతి



సెల్ఫీ విత్ గణేశా

మట్టి గణపతికి జేజేలు పలుకుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మీ వీధిలో లేదా ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించి ఈ-సిటీ (గవర్నర్‌పేట, విజయవాడ) అందించే బహుమతిని గెలుచుకోండి. ఇందుకు మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్రహంతో సెల్ఫీ దిగి **9705004927**కు వాట్సప్ ద్వారా పంపండి. ఎంపిక చేసిన చిత్రాన్ని 'సాక్షి' ప్రచురిస్తుంది. మీ చిరునామా, మొబైల్ నంబరు తప్పనిసరిగా తెలియజేయండి. వినాయక ఉత్సవాల అనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం. మొదటి బహుమతికి రూ.5వేలు, రెండో బహుమతికి రూ.3వేలు, మూడో బహుమతికి రూ.2వేల గిఫ్ట్ హ్యాంపర్‌తో పాటు రూ.వెయ్యి చొప్పున విలువచేసే ఐదు కన్సొలేషన్ బహుమతులు అందుకోండి.


కేఆర్ భరద్వాజ్, వత్సవాయి


కూర్మారావు, విజయవాడ


సంతోష్ చౌదరి, వెంట్రప్రగడ


నాగేశ్వరరావు, విజయవాడ



ఎం.రామకృష్ణ, పెనుగంచిప్రోలు


నరసింహారావు, విజయవాడ


వినీత్, మైలవరం


కె.నరేష్, చేవూరు


నూర్జహాన్, సీతారామపురం


ఎ.విజయరాజు, గూడూరు




అదిరిపోయే భంగిమలు.. కిరాక్ పుట్టించే స్టెప్పులతో యువతులు హుషారెత్తించారు. శారదా విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే వేడుకలు మేరీస్టెల్లా ఇండోర్ ఆడిటోరియంలో బుధవారం ఉత్సాహంగా సాగాయి. దేశభక్తిని పెంచేలా 'నా దేశం..' అంటూ ఆలపించిన గీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పలు సంప్రదాయ, వెస్ట్రన్స్ సినీగీతాలకు విద్యార్థులు చేసిన డ్యాన్సులు అదరహో అనిపించాయి. అమ్మడు లెట్స్‌డు కుమ్ముడు, సిటీమారో, సూపర్ మచ్చి, కేవ్వుకేక, జంపింగ్ జపాంగ్ పాటలకు చేసిన నృత్యాలు సందడిగా సాగాయి.

అమ్మడు.. లెట్స్ డు కుమ్ముడు

ఉత్సాహంగా సాగిన శారదా విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే



సహ విద్యార్థినుల కేరింతలు



ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థినుల నృత్య ప్రదర్శన



ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలి : సీపీ

విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని సీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. ఫ్రెషర్స్‌డేకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమని, అలాంటి దశలో చెడు వ్యసనాల జోలికిపోకుండా ఉజ్వల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. నూతనంగా వచ్చిన విద్యార్థులను సీనియర్ విద్యార్థులు గైడ్ చేయాలని సూచించారు. డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ నిజాయితీ, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో అనుకున్న లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చన్నారు. కళాశాల చైర్మన్ వై.రమేష్, విద్యాసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి జనరల్ మేనేజర్ జీవీ రావుతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. గత విద్యా సంవత్సరంలో ఇంటర్, నీట్ పరీక్షల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు గౌతమ్ సవాంగ్ బహుమతులు అందజేశారు.

– మొగల్రాజపురం (విజయవాడ తూర్పు)

• సేవా సైనికులు..



సేవా మా

ప్రశ్నిం
వారు ప్రతి ఇంటి
నిలదీసేవారు అక్కడ
సమాధానం చెప్పేవారు
డతారు. అంతులేని ఎ
ధానం చెప్పి.. సమాజం
బూజును దులిపే ప్రయత్నం
స్వచ్ఛంద సంస్థ సభ్యులు.
ట్రాఫిక్‌పై అవగాహన,
సుందరీకరణకు మే
బెజవాడను బ్యూటిఫ
స్తున్నా

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు) : వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటైన 'మార్గం' (వే ఆఫ్ లైవ్, జీవనవిధానం) అనే సంస్థ ఇప్పుడు నగరాన్ని అందంగా ముస్తాబు చేస్తోంది. ఈ సంస్థ సభ్యులు నగరంలోని ఏలూరురోడ్డు, బందరు రోడ్డు, ఐదో నంబరు రూట్‌లో రోడ్లపై ఉన్న సినీ వాల్ పోస్టర్లను తొలగించి అందంగా బొమ్మలు వేసి సుందరంగా తీర్చిదిద్దుతోంది. 2013, సెప్టెంబర్‌లో మొదలైన మార్గం సంస్థ ఇప్పుడు 69 మంది సభ్యులతో నగరంలోనే కాకుండా పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తోంది. ఇంకా ఈ సంస్థలో చేరడానికి వందల మంది సభ్యులు సిద్ధంగానే ఉన్నా, వారి విధులకు, విద్యాభ్యాసానికి, ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో అవసరమైనప్పుడు మాత్రమే వారి సేవలను సంస్థ వినియోగించుకుంటోంది.

సేవ
మార్గం

- విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలకు వెళ్లి ట్రాఫిక్‌పై అవగాహన కార్యాక్రమాలు నిర్వహిస్తున్నారు.
- ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర సంస్థ సభ్యులు నిలబడి.. నిబంధనలు పాటించాలంటూ వాహనచోదకులకు మార్గదర్శం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీటుబెల్ట్ ఉపయోగించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.
- రోడ్లపై చెత్త ఉండటం వల్ల రోడ్లు ఇరుకుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని గమనించి 'మై స్ట్రీట్' పేరుతో రోడ్లను శుభ్రంచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చెత్త వల్ల వాహనాదారుల కళ్లకు ఇన్‌ఫెక్షన్ సోకడమే కాకుండా పర్యావరణం దెబ్బతింటుందని సందేశం ఇచ్చారు.
- నగరంలోని రోడ్లపై ఉన్న వాల్‌పోస్టర్లు రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నాయని గమనించి పోస్టర్లను తొలగించి

అక్కడ అందంగా రంగులు వే
కార్పొరేషన్ వారు కూడా స్ప
స్టర్లు లేని నగరం)గా చేయాల
- గన్నవరంలోని కొండపావులూ
శుభ్రపరిచారు. అక్కడి ఆవుల
- వైజాగ్‌ను అతలాకుతలం చేసి
దల వల్ల నష్టపోయిన గ్రామా
సర వస్తువులను పంపిణీ చేశ
- ఈ సంస్థలోని సభ్యులు, వారి
బంధువుల పిల్లలను తీసుకుని

మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ



హిజ్రాలతో కలిసి స్నేహితుల దినోత్సవం



మార్గం సభ్యులు



మార్గం



చే
ల్లో ఉంటారు.
క్కడ కనిపిస్తారు.
అరుదుగా తారసప
న్నో ప్రశ్నలకు సమా
లో పేరుకుపోయిన
చేస్తున్నారు 'మార్గం'
పర్యావరణ పరిరక్షణ,
ప్రధాన రహదారుల
ముసైతం అంటూ
ల్ సిటీగా మారు
రు.

పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలు

ట్రాఫిక్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో స్థాపించిన మా సంస్థ ద్వారా ఇన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అనుకోలేదు. చిన్నప్పటి నుంచి సామాజిక సేవ చేయాలనే స్పృహ ఉన్నా ఎలా చేయాలనే విషయంపై స్పష్టత లేదు. పర్యావరణ పరిరక్షణపై త్వరలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నాం. సంస్థలో సభ్యులుగా చేరడానికి చాలామంది ముందుకు వస్తున్నారు. కానీ వారి విద్యాభ్యాసం దెబ్బతినకూడదనే ఉద్దేశంతో పూర్తిస్థాయి సభ్యులుగా తీసుకోవడం లేదు. అవకాశం ఉన్నప్పుడు వచ్చి వారి సేవలను అందిస్తున్నారు. సభ్యులకు సమాచారం అంతా సోషల్ మీడియా ద్వారానే చేరవేస్తాం.

– ఎ.లక్ష్మి అన్నపూర్ణ, మార్గం సంస్థ వ్యవస్థాపకురాలు

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని సందేశమిస్తూ షాపింగ్ మాల్స్‌లో డబ్‌స్మాష్, హ్యాపిసండేల్లో పాల్గొని ప్రచారం చేస్తున్నారు. మట్టి వినాయకుడి ప్రతిమలనే పూజించాలని మూడేళ్లుగా ప్రచారం చేస్తూ, ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నారు.

కు
ఇదీ..

సి సుందరంగా తీర్చిదిద్దారు.
దించి నగరాన్ని పోస్టర్ ఫ్రీ (పో
ని నిర్ణయించారు.
రు గోశాలకు వెళ్లి ఆ ప్రాంతాన్ని
కు 40 కేజీల దాణా అందజేశారు.
న హుదూద్ తుపాను, చెన్నై వర
ల్లోకి సంస్థ సభ్యులు వెళ్లి నిత్యావ
రు.
కుటుంబసభ్యులు, స్నేహితులు,
నగరంలోని ఇందిరాగాంధీ

మున్సిపల్ స్టేడియంలో అప్పుడప్పుడు 'ఫన్ క్లబ్' నిర్వహిస్తారు. మొబైల్ గేమ్స్‌కు దూరంగా, శారీరక శ్రమ కలిగించే ఆటలను పిల్లలతో ఆడిస్తారు.

- 'అక్షర సంస్కార్' పేరుతో ప్రభుత్వ, కార్పొరేషన్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేస్తున్నారు.
- 'ఆకలి–ఆసరా' కార్యక్రమంలో భాగంగా రోడ్లపై రాత్రివేళ నిద్రించే వారికి దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. అనాథ ఆశ్రమాలకు వెళ్లి పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నారు.
- కృష్ణలంకలోని కార్పొరేషన్ పాఠశాలలో ఇటీవల స్నేహితుల దినోత్సవాన్ని హిజ్రాలతో నిర్వహించారు. తమ దగ్గరకు ఎవరూ రావడానికే ఇష్టపడరని, అలాంటిది మీరు వచ్చి కేక్ కటింగ్ చేయించి దుస్తులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని హిజ్రాలు ఆనందం వ్యక్తం చేశారు.

గోశాలను శుభ్రం చేస్తూ..





విజయవాడ నగరంలో గోడలకు రంగులు వేస్తూ..



లింబో స్కేటింగ్‌కు అంతా రెడీ

నేడు నాగార్జున యూనివర్సిటీలో దేవిశ్రీప్రసాద్ గిన్నిస్ రికార్డు ప్రదర్శన



లింబో స్కేటింగ్‌లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును నెలకొల్పేందుకు జి.దేవీశ్రీప్రసాద్ అనే బాలుడి స్కేటింగ్ ప్రదర్శన గురువారం జరుగుతుందని శాప్ వీసీ అండ్ ఎండీ డాక్టర్ ఎన్.బంగార్రాజు, ఏఎన్‌యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డీన్ ఆచార్య వై.కిషోర్ తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వెనుక రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉదయం 7 గంటలకు ఈ ప్రదర్శన జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో వివరించారు. దేవిశ్రీప్రసాద్ నాలుగు రికార్డులను ఆయన నెలకొల్పనున్నాడని, 60 కార్ల కింద నుంచి ముందుకు, వెనుకకు స్కేటింగ్ చేయడం, అండర్ బార్స్ కింద నుంచి 145 మీటర్లకు పైగా ఫార్వార్డ్ స్కేటింగ్ చేయడం, అండర్ బార్స్ కింద నుంచి 60 మీటర్లకు పైగా బ్యాక్‌వార్డ్ స్కేటింగ్ చేసే అంశాల్లో ఈ రికార్డులు నెలకొల్పనున్నాడని తెలిపారు. ప్రదర్శన కోసం విజయవాడకు చెందిన అరుణ మోటార్స్ సంస్థ 60 రేనాల్డ్ డస్టర్ కార్లను సమకూర్చనుందని, వర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ ఈ ఏర్పాట్లు చేస్తున్నాయని పేర్కొన్నారు. లండన్ నుంచి గిన్నిస్ బుక్ బృందం ఈ ప్రదర్శనను పరిశీలించి రికార్డు వివరాలను నమోదు చేస్తుందని తెలిపారు.

– ఏఎన్‌యూ

Interview

నవరసాల వినూత్న కళ మిమిక్రీ. గాయకుడు స్వరాన్ని అనుకరిస్తాడు. నటుడు పాత్రను అనుకరిస్తాడు. మిమిక్రీ కళాకారుడు ధ్వనులను అనుసరిస్తాడు. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తాడు. సమాజంలోని ప్రతి పాత్రను గమనిస్తాడు. ఆకళింపు చేసుకుంటాడు. మిమిక్రీని హాబీగా కాకుండా వృత్తిగా ఎంచుకుని, నాలుగు దశాబ్దాలకు పైగా తన ధ్వన్యనుకరణ విద్యతో కళాభిమానులను ఆనందపరుస్తున్నారు విజయవాడకు చెందిన కళారత్న తోట సిల్వెస్టర్. దేశవిదేశాల్లో అనేక అవార్డులు, సత్కారాలు, సన్మానాలు అందుకున్నారు. వినాయకచవితి సందర్భంగా ఊరూరా ప్రదర్శనలిస్తున్నారు. ఈ సందర్భంగా 'సాక్షి' ఆయనతో మాట్లాడింది.

– ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ



సిల్వెస్టార్

ప్రముఖ మిమిక్రీ కళాకారుడితో 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూ

ఉన్నతంగా ఉండాలి

స్వరపేటిక మిమిక్రీకి అనుకూలంగా ఉండాలి. అలాగని అందరికీ మిమిక్రీ వస్తుందని చెప్పలేం. జన్మతః వచ్చిన విద్యకు, సాధన తోడవ్వాలి. అలాగే, అనుకరించబడే వ్యక్తి ఉన్నతమైనవాడై ఉండాలి. రామాయణంలో మారీచుడు రాముని గొంతును అనుకరించాడు. ఇది మోసపూరితం. ఇంద్రుడు కోడిపెట్టలా కూసి అహల్యను వంచించడం మోసపూరిత అనుకరణ. ద్రౌపది గొంతును అనుకరించి భీముడు కీచకుడిని సంహరించాడు. ఇది లోకకల్యాణం కోసం. అందుకే, మేం సామాజిక స్పృహకు సంబంధించిన అంశాలను మా మిమిక్రీలో ప్రదర్శిస్తాం. సభలోని వారికి ఆనందం కలిగించేందుకు ప్రయత్నిస్తాం.



అలా మొదలైంది

స్కూల్‌లో చదువుకునే రోజుల్లో మా వార్డెన్‌ను అనుకరించాను. అందరూ అభినందించారు. మొదట్లో నాటకాలు, రికార్డింగు డ్యాన్సులు, ఫ్యాన్సీ డ్రెస్ వేసేవాడిని. లయోలా కళాశాలలో బీకాం చదువుతూనే మిమిక్రీ ప్రదర్శనలు ప్రారంభించాను. అందరూ చప్పట్లు కొట్టడం, నాలుగు డబ్బులు రావడంతో ఇంకా నాటకాలు విడిచిపెట్టి ఇందులోకి ప్రవేశించాను. 'చింతామణి' సుబ్బిశెట్టి, 'రక్తకన్నీరు' నాగభూషణం, 1974లో ఆకాశవాణిలో ప్రతి ఆదివారం ధర్మసందేహాలు, రామాయణం చెప్పే ఉషశ్రీని అనుకరించడం మొదలుపెట్టాను.

రంజింపజేయడమే కళ

మిమిక్రీ వన్‌మ్యాన్ షో. ఒక్కడే మైక్ పట్టుకుని కొన్ని వేల మందిని రంజింపజేయాలి. రకరకాల వ్యక్తులను జాగ్రత్తగా పరిశీలించాలి. ఎంత ఎక్కువమందిని పరిశీలిస్తే అంత బాగా చేయగలుగుతాం. వేదిక మీదకు వచ్చాక మొదటి పావుగంట ప్రేక్షకుడి మనసులోకి ప్రవేశించి, తరువాత మాలోకి తెచ్చుకుంటాం. ఇందుకోసం బాగా సాధన చేస్తాం. మిమిక్రీలో కొంత డ్రామా ఉండాలి. ఒక జోక్‌ని సృష్టించడానికి చాలా టైమ్ పడుతుంది. హాస్యం కోసం భమిడిపాటి, యర్రంశెట్టి సాయి వంటి వారి పుస్తకాలు బాగా చదివాను. మాకు అవార్డులు ఇవ్వడమంటే భుజాల మీద మరింత భారం మోపినట్టే.

అదే ధ్వన్యనుకరణ

సృష్టికి మూలం ఓంకారనాదం. ఓంకార ధ్వని నుంచే ఉద్భవించింది గాలి. గాలి ద్వారా పలికేదే స్వరం.ప్రకృతి జీవుల్లో మాట నేర్చిన తన మనుగడ కోసం స్వరాన్ని ఆలంబన చేసుకుని, అవసరానికి అనుకూలంగా స్వరమార్పిడి చేసుకుంటూ వచ్చాడు. ప్రకృతి నుంచి పుట్టి, ప్రకృతిలో బతికి, ప్రకృతిలోనే విలీనమయ్యే కళాప్రక్రియనే ధ్వన్యనుకరణ అంటారు. ఈ ప్రక్రియనే స్వరవంచన, గొంతు మార్పిడి, గళ సాధన పేర్లతో పిలుస్తారు. మిమిక్రీ కళ ద్వారా సామాజిక స్పృహతో తన గళాన్ని ఉపయోగించినవాడే నిజమైన ధ్వన్యనుకరణ కళాకారుడని నా అభిప్రాయం. కళ పట్ల నిబద్ధత ఉండాలి.



■ **Kids Special Education :** మీ పిల్లలకు చదవటం, వ్రాయటం, లెక్కలు గుర్తుపెట్టు కోవడం, వారికి ఏకాగ్రతను నేర్పబడును. డోర్నక ల్ రోడ్, VJA-2 ✆ 95333 36419 [B-884479]

ONE SITTING

■ **Inter Failed Students Study 3 Yrs** Degree in Hotel Management Practical Oriented Course. Lakhs of Jobs for Spot Admissions. ✆ 88855 47887. [B-599075]

COACHING

■ **KR's Academy : Inter, Maths,** Phy, Che (I.P.E. & OBT) Mogalraj puram & 6th - 10th, Tuitions in Currency Nagar ✆ 98485 58159, 81431 96636 [B-1278]

HOME TUTIONS

■ **Navabharath Maths Home** Tuitions IX, X (State & CBSE) +1, +2 (CBSE) Jr & Sr. Inter, Eamcet, JEE, IIT, B.Tech, CA-CPT ✆ 9866814416. [B-599189]



FLAT FOR SALE

■ **Enikepadu NH-5 to 0.2 KM** CRDA aproved 2 & 3 BHK 40 Deluxe flats with 80 Ft. Road Facing, loan facility ✆ 99087 26677 [B-1342]

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతి దగ్గరలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంకు లోను, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర : ✆ 95051 83218 [B-475]

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతిదగ్గరలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంక్‌లోను, అన్ని సౌక ర్యాలతో అమ్మకం. సంప్ర. ✆ 96403 08635 [B-461]

■ **SFT** 2,800/లకే ఇంటర్నేషనల్ Airport (VJA) IT Park వద్ద కేసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్టనర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94401 20033, 73372 43565 [B-1106]

LAND FOR SALE

■ విజయవాడకు అతి సమీపంలో ఉన్న కొత్తూరు తాడేపల్లి గ్రామములో 87 సెంట్లు, 50 సెంట్లు అమ్మకమునకు కలవు. సంప్ర : జాస్తి నగేష్ ✆ 83286 61616, 94920 42622 [B-884431]

PLOT FOR SALE

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 92464 60822 [B-379]

■ అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

■ నూతన రాజధాని అమరావతిలో తక్షణం ఇండ్లు నిర్మించుకొనుటకు తక్కువ ధరలో తాడికొండ గ్రామంలో CRD Approved Plots కలవు. L.P.No. 09/GNT/2016. ఫోన్: 9652525050. [H-693842]

LEASE / RENT

■ పెనమలూరు సెంటర్ లో 3000 SFT గ్రౌండ్‌ఫ్లోర్ కమర్షియల్ For LEASE or Rent. బ్యాంక్స్& సూపర్ మార్కెట్స్. సంప్ర: 9441332222 [C-860776]

SHOP FOR RENT

■ బందరు రోడ్డు, పటమట నందు ఫుల్ రన్నింగ్ కండీషన్‌లో ఉన్న బట్టల షాపు (1000 Sft) స్టాక్ & ఫర్నిచర్‌తో కలిపి అమ్మకానికి కలదు. సంప్ర: ✆ 9912813810, 9966269424. [B-599199]

ARCHITECH/ENGINEERS

■ ఆన్‌లైన్ బిల్డింగ్ ప్లాను & అప్రూవల్స్ కార్పొరేషన్/CRDAపరిధిలో ఆన్‌లైన్‌అప్రూవల్ చేయించబడును. వాస్తు చూడబడును. Ln.N. సుధాకర్, Govt. ఆథరైజ్ టెక్నికల్ పర్సన్ ✆ 93973 41745 [B-447]

BUILDING & CONSTRUCTIONS

■ అనుభవజ్ఞుల పర్యవేక్షణలో మీ ఇంటిని & ఇతర నిర్మాణములను పూర్తి Qualityతో మీరు కోరిన విధంగా కట్టించి ఇవ్వబడును. ✆ 77805 69091, 97034 19192 [B-1838]



■ **LED, LCD** ఫ్రిజ్‌లు, **AC**లు, అన్ని కంపెనీలు, సీనియర్ టెక్నీషియన్లతో మీ ఇంటివద్దనే సర్వీస్ చేయబడును. స్పెషలిస్ట్ : LED, LCDలు, సోనీ ఎలక్ట్రానిక్స్ ✆ 74163 46036 [B-487]

GOLD FINANCE



■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6188]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6189]

■ **Gold Netic-** బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

ASTROLOGY



■ కేరళ క్షుద్ర మాంత్రిక జ్యోతిష్యం. మీ ఎటువంటి సమస్యలకైనా 2 గం॥లలో పరిష్కారం చూపబడును. స్త్రీ, పురుష వశీకరణ 100% గ్యారంటీ. పండిత్ వామన్ భట్. 72888 01008 [V- 680253]

MARRIAGE BEAURO



■ తెలుగు మ్యారేజ్ లింక్స్ నందు ఉచితముగా అన్ని కులాలు, మతాలు, కేటగిరిల వారికి త్వరితముగా 1వ, 2వ పెళ్లి సంబంధములు కుదర్చబడును. www.telugumarriagelinks.com✆7997 666 888 [B-1123]

MARRIAGE SERVICES

■ కాపు, కమ్మ, రెడ్డి కులస్తులకు మొదటి మరియు రెండవ సంబంధములు కుదర్చబడును. పూర్తి బయోడేటాతో సంప్రదించగలరు. జయకృష్ణసాయి మ్యారేజ్‌బ్యూరో. 8247486649, 7396598475 [G-609592]

WEIGHT LOSS

■ 5వారాలలో డైట్ లేకుండా **8-10 KG** ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [HA-14277]

EXPORT/IMPORT

■ **Start Export-Import Business.** 3days classes (Batch 122) from 8th Sep@ VIJAYAWADA. Register today to avail offer: 8106649400. [HA-14321]

INSURANCE

■ **LIC Jeevan Akshaya Plan Closing** very Shortly, So, Deposit for Higher Rate of Interest for Life Time Guaranteed Scheme. TY Gupta ✆ 98855 81774 [B-471]

BEAUTY COURSE



■ 5,000/- రూ॥లకే 30 రకాల అంశాలతో బ్యూటీ కోర్సు నేర్పించి, శిక్షణ ఇచ్చి, పూర్తి అయిన తరువాత స్వయంగా అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం మేమే కల్పిస్తాం ✆ 79898 94579 [B-1795]

BANQUET HALL



■ **Hotel Kosala:** వివాహాది మరియు ఇతర శుభకార్యములకు 5 Function / Conference Halls. 20-600 మంది వరకు కలవు. South India Shopping Mall ప్రక్కన, ఏలూరు రోడ్డు, విజయవాడ. ✆ 88855 32844, 88855 32877 [B-599106]



■ రావ్ & రామ్ ఫర్నిచర్ సెంటర్ నందు పనిచేయుటకు హెల్పర్స్, సేల్స్‌మెన్స్ కావలెను. లేపాక్షి ఎదుట, గాంధీనగర్, VJA-3 ✆ 92467 56569 / 2575829. [B-884483]

■ విజయవాడ సిటీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సంప్రదించండి ✆ 83338 51514, 89856 71949 [B-633]

■ విజయవాడ, బందర్‌రోడ్‌లో షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్ కావలెను. మంచి జీతం + PF, ESI లు కలవు. సంప్ర : ✆ 94412 39336 [B-599110]

■ **To teach ICSE literature, from 6 to 10** classes, Seventhday Adventist High School, Bundar Road, VJA. Interviews immediately Cont: Principal ✆ 98495 10969, 80960 67277 [B-632]

■ ప్రముఖ ఇంటీరియర్ షోరూంలో పనిచేయుటకు కనీసం 2 సం॥ అనుభవం గల డిటిపి, ఫోటోషాపి ఆపరేటర్స్ కావలెను. సంప్ర : ఘర్ సన్‌సర్, రాజగోపాలచారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-2. ఫోన్స్ ✆ 2572640, 98492 35980 [B-142]

■ **Wanted Marketing Executives & Lady** Office Incharges (with Inter). Smart Kitchen 'n' Interiors, Near Manorama Hotel, MG Road, VJA. ✆ 90630 10101 [B-489]

■ పటమట, **TATASKY** ఆఫీస్ నందు పని చేయుటకు అనుభవం కలిగిన లేడీ టెలీకాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ ఇన్సెంటివ్స్. సంప్ర : ✆ 0866-6667772 [B-1122]

■ ఏలూరు రోడ్డు, బందర్ రోడ్డులో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ 8 గం॥. 12 గం॥, మంచి జీతం. సంప్ర : ✆ 79897 27510, 79939 37636 [B-523]

■ **VJAలో** అపార్టుమెంట్స్ నందు సె॥ గార్డ్సుగా పనిచేయుటకు కావలెను. Q : 10th ఆపైన, వ : 45 సం॥ల లోపు, డ్యూటీ : 12 గం॥లు, కుక్‌లు, ఆయాలు (F) కావలెను. మంచి జీతం ✆ 99513 87899, 93930 67799 [B-599246]

■ **లేడీ రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్ కావలెను.** సాయికృష్ణా ఎస్టేట్స్, బాలాజీనగర్, కృష్ణలంక, విజయవాడ. సంప్రదించండి ✆ 92 99 55 55 55 [B-884189]

■ **Teachers for Primary EM Maths,** Tel. Computer Teacher. Jack Nelle School, Bypass Road, Nidamanuru, VJA. Interviews : 9 am to 11 am only. [B-1861]

■ ప్రముఖ కాల్‌సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG మంచి జీతం. సంప : Dial Institutions ✆ 94916 96811 [B-0065]

■ **Wanted Telelcaller's 2years exp,** Non-local's & Female's only. Qly : Any Degree, salary+Ins. Free Accommodation. Cont : 9515048039 [B-581150]

■ మేనక జాబ్ సర్వీసెస్. మీ అర్హతలకు తగిన ఉద్యోగాలకై వెంటనే సంప్రదించండి. పార్ట్ టైమ్ జాబ్స్ కలవు. ✆ 9052003997, 0866-3245252. [B-519]

■ **Computer Operator Jobs for Freshers** / Females, Free Training, No Targets, Direct Placement. Qly: Inter / Degree/ Diploma Pass/Fail. ✆ 9848189218, 7386608708. [B-599181]

■ **Fried Chicken & Burger Restaurent** నందు పనిచేయుటకు అనుభవం కలిగిన/ఫ్రెషర్స్ P/F టైమ్ బాయ్స్ కావలెను. వ : 18-28 Yrs ✆ 88861 23444, 0866-2499577 [B-411]

■ స్త్రీ/పు॥ క్లర్క్స్ రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్, హార్డ్‌వేర్స్, అటెండర్, B.Tech, MBA, Degree, రిటైర్డ్ అయిన వారు సంప్ర॥ ✆ 94904 16355, 94401 57931. [B-1068]

■ **Wanted Lady Teachers : 6th-10th** Social & English. * ఆయాలు కావలెను. Ideal English Medium School, Ramanadham St, Kasthuribaipet, VJA ✆ 92467 78989 [B-1322]

■ మచిలీపట్టణంలో ప్రముఖ సంస్థకు రీసైక్లింగ్ ఆయిల్ ప్లాంట్స్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన ఆపరేటర్లు కావలెను. ఐటిఐ, డిప్లొమా, మరియు సూపర్‌వైజర్లు కావలెను. ✆ 92934 01999 [B-1845]

■ ఇండియన్ ఆర్మీ, నేవీ, **BSF, CRPF,** సివిల్, రైల్వే పోలీస్ ప్రత్యేక శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ (ట్రైనింగ్‌లో హాస్టల్) సం॥ మార్గదర్శి డిఫెన్స్, హన్మకొండ, WGL. 9502535428 [W-596577]

■ వంటమాస్టర్లు కావలెను. అనంతపురం నగరంలో ప్రముఖ హోటల్ నందు పనిచేయడానికి మంచి అనుభవము కల్గిన వంట మాస్టర్లు (టిఫెన్, భోజనము), వర్కర్లు కావలెను. వసతి సౌకర్యము కల్పించబడును. సెల్ : 9441143515. [A-1022]

■ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌వ్రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 9666272265 [C-860774]

■ **Gold Netic** నందు పనిచేయుటకు గోల్డ్ అప్రైజర్స్ మరియు బిజినెస్ మేనేజర్లు కావలెను. వివరాలకు సంప్ర ✆ 96427 96420, 96427 96421 [O-595310]

■ Wanted Fresh Graduates. Male Below 25, Fluent in English For Post Of Medical Representatives. Good Salary + Allowances. Venue On : 02.09.2017 @ 10am to 1pm At Hotel Central Inn, Beside Naaz Theatre, Station Road, Guntur. Fur Further Details Please Contact : 92464 21550, 98490 91550. [NA-7267]

■ విజయవాడలోని ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్, సెక్యూరిటి సూపర్‌వైజర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్రః 8500405004, 88866 77132 [G-597472]

■ గుడివాడలోని పాలిమార్స్ ఏజెన్సీ నందు పని చేయుటకు యువకులు కావలెను. Q:10th, ఇంటర్. పాస్ /ఫెయిల్ సెల్ : 94905 14273. [P-856332]

■ నిరుద్యోగులు గృహిణులు,విద్యార్థులు మీ తీరిక సమయంలో ఇంట్లో ఉంటూ SMS కంపెనీకి పార్ట్‌టైమ్, జాబ్‌చేస్తూ వారం వారం అధిక ఆధాయం పొందండి. సంప్ర: 9703513926,91609426347 [C-860784]

■ **Wanted Dot Net Programmers,** Marketing Executives, Customer Support Executives, Qua: Any Degree, Guntur ✆ 92467 65478, 97037 49856 [G-1055]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నేడు హైకోర్టుకు దుర్గగుడి ఈఓ

దేవాదాయశాఖ కమిషనర్‌కూడా..

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం) : ఎన్ఎంఆర్‌ల ఉద్యోగాల వ్యవహారంలో దుర్గగుడి ఈఓ సూర్యకుమారి, దేవాదాయ శాఖ కమిషనర్ వై.వి. అనూరాధ గురువారం హైకోర్టు ఎదుట హాజరు కానున్నారు. దశాబ్దాలుగా దుర్గగుడిలో ఎన్ఎంఆర్‌లుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న తమను పర్మనెంట్ చేయాలని ముగ్గురు సిబ్బంది కోర్టును ఆశ్రయించారు. వారి ఫిర్యాదును సుమోటోగా స్వీకరించిన కోర్టు స్వయంగా హాజరు కావాలని ఈఓను ఆదేశించింది.

అభివృద్ధి పనులపై విజిలెన్స్ ఆరా..!

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం) : దుర్గగుడిపై జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారని సమాచారం. ప్రస్తుతం దుర్గగుడిపై పెద్ద ఎత్తున జరుగుతున్న అభివృద్ధి పనులపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. దీంతో పనులు నిలిచిపోయిన సంగతి విదితమే. అయితే విజిలెన్స్ అధికారులు గురువారం ఇంద్రకీలాద్రికి చేరుకుని పనులపై ఆరా తీశారు. ఇప్పటి జరిగిన పనులు, వాటి నాణ్యత, బిల్లుల చెల్లింపు వంటి అంశాలపై ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారని తెలిసింది.

స్కూల్ గేమ్స్ హాకీ జట్ల ఎంపిక వాయిదా

విజయవాడ స్పోర్ట్స్ : జిల్లా అండర్-14, 17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 31న మచిలీపట్నంలో జరుగాల్సిన హాకీ జట్టు ఎంపిక వాయిదా వేసినట్లు ఫెడరేషన్ కార్యదర్శి కె.శకుంతలాదేవి బుధవారం తెలిపారు. సెప్టెంబర్ ఒకటో తేదీన జరుగాల్సిన హ్యాండ్‌బాల్, త్రోబాల్, టేబుల్ టెన్నిస్, రెండో తేదీన జరుగాల్సిన టెన్నిస్ జట్ల ఎంపిక కూడా వాయిదా వేసినట్లు వివరించారు. జిల్లా జట్ల ఎంపిక ప్రక్రియ ఎప్పుడు నిర్వహించేదీ త్వరలో ప్రటిస్తామని పేర్కొన్నారు.

2న అండర్-14క్రికెట్ జట్టు ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్ : జిల్లా అండర్-14 బాలుర క్రికెట్ జట్టు ఎంపికకు సెప్టెంబర్ 2వ తేదీన సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు కేడీసీఏ కార్యదర్శి ఎ.యల్లారావు బుధవారం తెలిపారు. ఆసక్తిగల బాలురు సొంత కిట్‌తో ఆ రోజు ఉదయం 7.30 గంటలకు హాజరుకావాలని సూచించారు. ఎంపికకు హాజరుకాగోరే బాలురు 2003 సెప్టెంబర్ ఒకటో తేదీ తరువాత పుట్టినవారై ఉండాలని స్పష్టంచేశారు.

ఆగని జ్వరాల విజృంభణ

పాములలంకకేమైంది?

- వైద్య శిబిరంలో పెరుగుతున్న బాధితులు
- భయాందోళనలో గ్రామస్తులు
- ప్రబలుతున్న మూఢ నమ్మకాలు
- గ్రామాన్ని సందర్శించిన వైఎస్సార్ సీపీ పామర్రు ఇన్‌చార్జి కైలే అనిల్‌కుమార్
- వైద్య శిబిరానికి రూ.50 వేల మందులు అందజేత
- జ్వరాల అంతుతేల్చని యంత్రాంగం



విషజ్వరాలతో వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్న గ్రామస్తులు

లబ్బీపేట (విజయవాడ తూర్పు) :

తోట్లవల్లూరు మండలం పాములలంకలో అంతు చిక్కని జ్వరాలు ప్రబలడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎన్నడూ లేని విధంగా ఇరవై రోజులుగా గ్రామ ప్రజలు తీవ్రమైన జ్వరాల బారిన పడుతున్నారు. ఇప్పటికే జ్వరంతో ముగ్గురు మృతి చెందడం, మూడు వందల మంది వరకూ జ్వరాలతో బాధపడుతుండటంతో మూఢ నమ్మకాలు సైతం ప్రబలుతున్నారు. ఇరవై రోజులుగా గ్రామంలో జ్వరాలు విజృంభిస్తున్నా ప్రభుత్వం కేవలం వైద్య శిబిరం ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

జ్వర బాధితుల్లో డెంగీ లక్షణాలు

పాములలంకలో జ్వరాల బారిన పడిన వారిలో ఎక్కువ మందికి డెంగీ లక్షణాలు ఉన్నట్లు వైద్య శిబిరంలో నిర్వహిస్తున్న పరీక్షల్లో నిర్ధారణ అవుతోంది. విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి సైతం ఎలీజా పరీక్ష నిర్వహించగా పలువురికి డెంగీ పాజిటివ్ వచ్చింది. డెంగీ జ్వరం సోకుతుండటం వల్లే బాధితుల పరిస్థితి విషమంగా మారుతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, వైద్యులు మాత్రం విష జ్వరాలుగా కొట్టిపారేస్తున్నారు. గ్రామానికి చెందిన సీహెచ్ స్వర్ణకుమారికి వారం రోజులుగా జ్వరం తగ్గకపోవడంతో వైద్య శిబిరంలోనే సెలైన్ ఎక్కిస్తున్నారు. మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న శీలం కోటేశ్వరరావుదీ అదే పరిస్థితి. జ్వరబాధితుల్లో చిన్నారులు సైతం ఉండటంతో ఆందోళన చెందుతున్నారు.

వైద్య శిబిరంలో అనుభవజ్ఞులేరీ?

పాములలంకలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఇద్దరు ముగ్గురు సెకండ్ ఏఎన్‌ఎంలు మినహా అనుభవజ్ఞులైన సిబ్బంది లేకపోవడంతో రోగులకు వైద్య సేవలు సక్రమంగా అందించడంలో వైఫల్యం చెందుతున్నారు. ఇద్దరు వైద్యులు సేవలు అందిస్తున్నా స్టాఫ్ నర్సులు, సీనియర్ ఏఎన్‌ఎంలు లేకపోవడంతో సెలైన్ పెట్టడం, ఐవీ ఇంజక్షన్స్ ఇవ్వడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.



ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ పామర్రు ఇన్‌చార్జి కైలే అనిల్ కుమార్ తదితరులు

రూ.50 వేల విలువైన మందులు అందించిన అనిల్

పాములలంక జ్వర బాధితుల కోసం వైఎస్సార్ సీపీ పామర్రు ఇన్‌చార్జి కైలే అనిల్‌కుమార్ రూ.50 వేల విలువైన మందులను వైద్య శిబిరానికి అందజేశారు. ఆ మందులను తోట్లవలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపాల నాయక్‌కు అందించారు.

కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలి : అనిల్‌కుమార్

పాములలంకలో ఇరవై రోజులుగా జ్వరాలు విజృంభిస్తున్నా ప్రభుత్వానికి పట్టకపోవడం సిగ్గుచేటని కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. గ్రామంలోని జ్వర బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే జ్వరంతో ముగ్గురు మృతి చెందడంతో గ్రామ ప్రజల్లో అభద్రతాభావం నెలకొందని, మూఢ నమ్మకాలు వ్యాపిస్తున్నాయన్నారు. గ్రామంలో అందరూ ఎస్సీలే కావడంతో ప్రభుత్వం పట్టించుకోవడం లేదా? అని ప్రశ్నించారు. కలెక్టర్ తక్షణమే నిపుణులైన వైద్య బృందాన్ని గ్రామానికి పంపించి జ్వరాలు సోకడానికి గల కారణాలను అన్వేషించి ప్రజల్లోని భయాందోళనను పోగొట్టాలని సూచించారు. ప్రభుత్వం స్పందించకుంటే వైఎస్సార్ సీపీ తరపున ఆందోళనకు సైతం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని గ్రామానికి వచ్చిన జిల్లా వైద్య ఆరోగ్యశాకాధికారి డాక్టర్ టీవీఎస్ఎన్ శాస్త్రిని కోరారు.

వైరల్ జ్వరంతో విద్యార్థి మృతి

ముస్తాబాద (గన్నవరం రూరల్) : ముస్తాబాదకు చెందిన షేక్ ముస్తఫా (15) బుధవారం తెల్లవారుజామున తీవ్ర జ్వరంతో మృతి చెందాడు. గన్నవరంలోని రాయనగర్‌లో ఉంటూ స్థానికంగా ఓ ప్రైవేటు పాఠశాలలో ముస్తఫా 10వ తరగతి చదువుతున్నాడు. తీవ్ర జ్వరంతో ఉన్న అతడిని కుటుంబ సభ్యులు చికిత్స కోసం విజయవాడలోని ప్రైవేటు ఆస్పత్రికి మంగళవారం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సంధ్యను వివరణ కోరగా ముస్తఫా వైరల్ ఫీవర్‌తో మృతి చెందినట్లు అతడికి చికిత్స చేసిన డాక్టర్ ధ్రువీకరించారని చెప్పారు.



షేక్ ముస్తఫా (ఫైల్)

అర్జునరెడ్డి సినిమాపై నిషేధం విధించాలి

వైఎస్సార్ సీపీ నేత పి.గౌతమ్‌రెడ్డి



జాయింట్ కమిషనర్ రమణ కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గౌతమ్‌రెడ్డి

విజయవాడ : యువతను తప్పుదోవ పట్టిస్తున్న అర్జున్‌రెడ్డి సినిమాపై నిషేధం విధించాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి.గౌతమ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు నగర జాయింట్ కమిషనర్ బీవీ రమణకుమార్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. అర్జునరెడ్డి సినిమాలో అశ్లీలత కారణంగా యువత చెడిపోయే ప్రమాదం ఉందన్నారు. అటువంటి సన్నివేశాలు ఉన్నప్పటికీ సినిమాకు అనుమతిచ్చిన సెన్సార్ బోర్డును సస్పెండ్ చేయాలని కోరారు. బస్సులు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు వేసినవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా నిర్మాత ప్రణయ్ వంగా, దర్శకుడు సందీప్‌రెడ్డిపై సెక్షన్ 292 ప్రకారం కేసు నమోదు చేయాలన్నారు. గతంలో గుంటూరులో అశ్లీలంగా కనిపించిన కరాటేకు సంబంధించిన పోస్టర్‌పై అక్కడి ఐపీఎస్ అధికారి కేసు నమోదు చేశారని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. సమాజ హితవు కోసం ప్రతి ఒక్కరూ ఇలాంటి సినిమాలను వ్యతిరేకించాలని గౌతమ్‌రెడ్డి పిలుపునిచ్చారు. సంయుక్త పోలీసు కమిషనర్‌ను కలిసిన వారిలో వైఎస్సార్ సీపీ ఫ్లోర్ లీడర్ బండి నాగేంద్ర పుణ్యశీల, మహ్మద్ కరీమున్నీసా, మాజీ కార్పొరేటర్లు అవనిగడ్డ సునీత, విజయలక్ష్మి, అఖిల భారత బ్రాహ్మణ సంఘ గౌరవ అధ్యక్షుడు టీవీఎస్‌కే శాస్త్రి, వేదాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ మెడికల్ సైన్సెస్‌లో సూపర్ స్పెషాలిటీ కోర్సులు

కళాశాల డైరెక్టర్ డాక్టర్ సి.నాగేశ్వరరావు



మాట్లాడుతున్న నాగేశ్వరరావు, పక్కన కళాశాల ప్రతినిధులు

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు) : గన్నవరం సమీపంలో చిన్నఅవుటుపల్లిలోని డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్‌లో ఈ విద్యా సంవత్సరం (2017–18) నుంచి కార్డియాలజీ, యూరాలజీ విభాగాల్లో సూపర్ స్పెషాలిటీ కోర్సులను ప్రారంభిస్తున్నట్లు ఆ కళాశాల డైరెక్టర్ డాక్టర్ సి.నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం పీబీ సిద్ధార్థ కళాశాల ఆవరణలోని కాన్ఫరెన్స్ హాలులో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్డియాలజీలో డీఎం, యూరాలజీలో ఎంసీహెచ్ కోర్సులు నిర్వహించడానికి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ నుంచి తమకు అనుమతి లభించిందని తెలిపారు. ఈ సీట్లను 'నీట్' ఫలితాల ద్వారా త్వరలో భర్తీ చేస్తామని వివరించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పీఎస్ఎస్ మూర్తి, సూపరిటెండెంట్ డాక్టర్ ఎన్.చందర్, కార్డియాలజీ ప్రొఫెసర్ సంపత్, యూరాలజీ ప్రొఫెసర్ సూర్యకుమారి పాల్గొన్నారు.

నృత్య శిక్షణ దరఖాస్తుకు రేపటితో గడువు పూర్తి

కూచిపూడి (పామర్రు) : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్య కళాపీఠంలో 2017–18 విద్యా సంవత్సరానికి గాను వివిధ నృత్య కోర్సుల్లో శిక్షణ పొందేందుకు ఇప్పటి వరకు 92 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు కళాపీఠం ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి తెలిపారు. దరఖాస్తు గడువు సెప్టెంబరు 1వ తేదీకి ముగుస్తుందని పేర్కొన్నారు. ఎంపీఏకు ఇంటర్వ్యూలను 1న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఎంపీఏకు 18, కూచిపూడి డిప్లమాకు 26, సర్టిఫికెట్ కోర్సుకు 13, సాత్విక అభినయం డిప్లమా కోర్సుకు 13, యక్షగానం డిప్లమాకు 11 దరఖాస్తులు అందాయన్నారు.

కనీస పింఛన్ రూ.6,500 ఇవ్వాలి

ఏపీఆర్‌పీఏ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తెనాలి ప్రభుదాసు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) :

కనీస పెన్షన్ రూ.6,500 ఇవ్వాలని కోరుతూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఏపీఆర్‌పీఏ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అలంకార్ సెంటర్‌లోని ధర్నాచౌక్‌లో బుధవారం ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తెనాలి ప్రభుదాసు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన నేపథ్యంలో ఈపీఎస్–95 పెన్షన్‌దారులకు ప్రస్తుతం చెల్లిస్తున్న పింఛన్ సరిపోవడం లేదన్నారు. ప్రతి ఆర్నెల్లకోసారి డీఏ ఇవ్వాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా ఉన్న ఈపీఎఫ్‌వో ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కమ్యూటేషన్ కాలం పూర్తయిన తర్వాత పెన్షన్ కటింగ్ ఆపాలని కోరారు. సర్వీస్‌తో నిమిత్తం లేకుండా 2 సంవత్సరాల వెయిటేజ్ బెనిఫిట్ అందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రిటర్న్ ఆఫ్ క్యాపిటల్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలన్నారు. పెన్షనర్లకు వైద్య సదుపాయం ఈఎస్ఐ ద్వారా అందించాలని కోరారు. ఆరోగ్యశ్రీ వర్తింపజేయాలన్నారు. ఈపీఎస్–95 పెన్షన్‌దారులకు తెల్లరేషన్‌కార్డులు ఇవ్వాలని, ఇళ్లు లేని వారికి ఇళ్లు కట్టించాలన్నారు. పెన్షన్‌దారుల ధర్నాకు ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల డిమాండ్లు న్యాయసమ్మతమైనవన్నారు. ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ధర్నాలో ప్రధాన కార్యదర్శి ఎన్‌పీ శాస్త్రి, కె.జీవరత్నం, వి.రాజేశ్వరరావు, వి.వెంకటరావు, బీవీ రావు, జిల్లాలోని పెన్షన్‌దారులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న పెన్షన్‌దారులు

Portal Updates:
www.sakshieducation.com
➔ Paramedical Diploma Courses at AP Paramedical Board
➔ PG Diploma Courses (Distance) 2017-18 at Andhra University
➔ 65 Technical Superintendent & Medical Attendant Posts at SSC

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

సాక్షి
కృష్ణాజిల్లా | గురువారం |
ఆగస్టు | 31 | 2017

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. 'కవిరాజ మార్గం'ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠి

2. 'దిల్వారా జైనాలయం' ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

7. కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

9. జతపరచండి.
రాజవంశం — రాజధాని
i) చౌహాన్‌లు — a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు — b) ఖజురహో
iii) సోలంకీలు — c) గౌర్
iv) చందేలులు — d) ధారానగరం
v) సేన — e) అజ్మీర్
1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

12. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజనీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరి
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

14. 'ముంజేశ్వర' చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

16. 'సమరాంగణ సూత్రధార' గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

17. 'పంచరత్నాలు' అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మెంఢోరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

20. 'జ్ఞానమే మోక్షానికి మార్గం' అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

21. 'ప్రతీహారులు' అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

23. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

24. 'రాజతరంగిణి' గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

25. 'భారత చరిత్ర పితామహుడు' ఎవరు?
1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం

27. మహమ్మద్ బిన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) తైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మధుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

31. కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్–ఉల్–యామ్ని గ్రంథం – ఉత్బి
2) కితాబ్–ఉల్–హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

34. జతపరచండి.
i) జయనకుడు — a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు — b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు — c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి — d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు — e) కర్పూర మంజరీ
1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

35. కశ్మీర్‌లోని 'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

36. 'శిలా నిర్మిత సుందరనగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

37. 'ఖండన ఖండఖాద్యం' గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛంధేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

40. 'అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం' అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

41. హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

42. 'సూర్య శతకం' రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

43. కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిదాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

44. హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి–యూ–కి 4) ఫో–కో–కి

46. 'సకలోత్తరాపథేశ్వరుడు' అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

47. హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

50. 'రాజశ్రీ' ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

51. కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

52. జతపరచండి.
పదజాలం
i) రాజస్తానీయ
ii) మహాబలాధీకృత
iii) భాండాగారాధీకృత
iv) తుల్యమేయ
v) ధ్రువాధికరణ
అర్థం
a) కోశాధికారి
b) అమ్మకం పన్ను
c) పన్ను వసూలు చేసే అధికారి
d) సేనాపతి
e) విదేశీ వ్యవహారాలు
1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

53. సి–యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

55. 'దానధర్మ క్షేత్రం' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

56. హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

57. కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అసోం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			



పి. నీలకంఠయ్య
జెడ్‌పీహెచ్‌ఎస్,
కమ్మకండ్రిగ,
చిత్తూరు జిల్లా.

టెన్త్ బయాలజీ సీసీఈ విధానంలో..



పిల్లల సంపూర్ణ వికాసానికి విద్య తోడ్పడాలనే లక్ష్యంతో రాష్ట్రంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని అమలు చేస్తున్నారు. విద్య ద్వారా పిల్లల్లో మానసిక పరిపక్వతతోపాటు స్నేహం, సహకారం, సహనశీలత, ఓర్పు వంటి వైఖరులు అలవడాలి. వారిలో తార్కిక వివేచన, సృజనాత్మక ఆలోచనలు పెంపొందాలి. సమస్యలకు కుంగిపోకుండా ఎదురునిలిచి వాటిని పరిష్కరించే నేర్పు రావాలి. వీటన్నింటి కోసం సీసీఈని ప్రవేశపెట్టారు. ఈ విధానంలో కేవలం పిల్లలకు పరీక్షలు పెట్టడం మాత్రమే కాకుండా వారి జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక, భావావేశ నైపుణ్యాలను పెంపొందించడం ఉంటుంది. ఈ మూల్యాంకనం రెండు రకాలు. అవి..

1) నిర్మాణాత్మక మూల్యాంకనం - ఫార్మేటివ్ అసెస్‌మెంట్
2) సంగ్రహణాత్మక మూల్యాంకనం - సమ్మేటివ్ అసెస్‌మెంట్

నిర్మాణాత్మక మూల్యాంకనం: ఇది అంతర్గత మూల్యాంకనం. విద్యార్థి సామర్థ్యాలను, సాధన స్థితిగతులను అంచనా వేసేందుకు, అభ్యసనాన్ని మెరుగుపర్చడానికి ఈ మూల్యాంకనం సహాయపడుతుంది. తరగతి గదిలో జరిగే చర్చలు, పిల్లల ప్రతిస్పందనలు, పిల్లలు రాసిన నోటు పుస్తకాలు, తరగతి పని, ఇంటిపని, ప్రాజెక్ట్ పనులు, ప్రయోగశాల కృత్యాలు వంటి అంశాల ఆధారంగా ఈ అధ్యయనాన్ని నిర్వహిస్తారు. ఇందులో నాలుగు రకాల సాధనాలను ఉపయోగిస్తారు.

జీవ, భౌతిక, రసాయన శాస్త్రాలు

1) రాత అంశాలు – 10 మార్కులు
2) ప్రాజెక్ట్ పనులు–10 మార్కులు
3) ప్రయోగశాల పనులు – 10 మార్కులు
4) లఘు పరీక్ష–20 మార్కులు. పై సాధనాల ద్వారా సాధించిన గ్రేడ్‌లను నమోదు చేయాలి.

జీవశాస్త్రంలో ఫార్మేటివ్ అసెస్‌మెంట్ నిర్వహణ:

విద్యార్థులు రెండు లాంగ్‌సైజ్ నోట్‌బుక్‌లు తీసుకోవాలి. ఒకదానిలో తరగతి గది రాత పని, మరొకదానిలో ప్రాజెక్ట్ పని, ప్రయోగశాల నివేదిక, లఘు పరీక్షను రాయాలి.

1. రాత పనులు - నోటు పుస్తకాలు: పిల్లలు తాము అవగాహన చేసుకున్న అంశాన్ని సొంత మాటలతో వ్యక్తీకరించడానికి, భావాన్ని లిఖిత రూపంలో తెలియజేయడానికి లేఖనా నైపుణ్యం అవసరమని మనకు తెలుసు. ఇందుకోసం నోటు పుస్తకాలు ఉపయోగపడతాయి. వీటిలో పిల్లలు ప్రశ్నలకు జవాబులను సొంత మాటల్లో రాయాలి. దీనివల్ల పిల్లల్లో భావనల పట్ల స్పష్టత వస్తుంది. రాత పనికి పది మార్కులుంటాయి. ఉపాధ్యాయుడు కింది అంశాల ఆధారంగా మార్కులు కేటాయించాలి.

1) సొంతంగా రాసినదై ఉండటం
2) బొమ్మలు గీసి ఉండటం
3) భాషాదోషాలు లేకుండా ఉండటం.

2. ప్రాజెక్ట్ పని: పాఠ్య పుస్తకంలో ప్రతి పాఠం మధ్యలో కొన్ని ప్రాజెక్టులు ఇచ్చారు. వీటితోపాటు స్థానిక వనరులు, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుడు సొంతంగా కొన్ని ప్రాజెక్ట్‌లు తీసుకోవచ్చు.

ప్రతి ఫార్మేటివ్ కాలంలో ఒక ప్రాజెక్ట్‌ను తప్పనిసరిగా చేయాలి. పాఠంలో ఇచ్చిన కృత్యాలు ప్రాజెక్ట్‌లు కావు. ప్రాజెక్ట్‌లో ఒక సమస్య పరిష్కారం కోసం వేర్వేరు సాధనలు ఉపయోగించి సమాచారాన్ని సేకరించి విశ్లేషించాలి. చివరకు నిర్ధారణకు రావాలి. ప్రాజెక్ట్‌ని వ్యక్తిగత, జట్టు ప్రాజెక్ట్ పనిగా ఇవ్వాలి. ఇంటర్వ్యూ చేయడం, సమాచార సేకరణ, పరిశోధన గ్రంథాలు, రిఫరెన్స్ పుస్తకాలు చదవడం ద్వారా ప్రయోగాలు చేయడం, వస్తువును, నమూనాను తయారు చేయడం కూడా ప్రాజెక్ట్‌లో భాగమే. ప్రాజెక్ట్‌లో రెండు ప్రధానాంశాలుంటాయి. అవి...

1) ప్రాజెక్ట్‌కు సిద్ధం కావడం, నిర్వహించడం.
2) ప్రాజెక్ట్ నివేదిక రాయడం.

కింది అంశాలు ప్రాజెక్ట్ నివేదికలో ఉండాలి.

1) ప్రాజెక్ట్ పేరు/సమస్య/ప్రశ్న
2) లక్ష్యాలు
3) ఎంచుకునే సాధనాలు/అధ్యయనం చేయడం
4) అధ్యయన పద్ధతి
5) విషయ విశ్లేషణ – పట్టికలు
6) ముగింపు 7) ఉపయోగించిన వనరులు
8) కృతజ్ఞతలు

విద్యార్థులు ఉపయోగించిన సాధనాలు, ప్రాజెక్ట్ నిర్వహణ తీరును బట్టి మార్కులు కేటాయిస్తారు. జట్టుగా ప్రాజెక్ట్‌ను నిర్వహించినా వ్యక్తిగతంగా ప్రతి విద్యార్థి మొత్తం నివేదికను ఫార్మేటివ్ నోట్స్‌లో రాయాలి.

3. విద్యార్థి ప్రతిస్పందనలు, ప్రయోగశాల పనులు/రికార్డ్ నిర్వహణ

విజ్ఞాన శాస్త్రాన్ని నేర్చుకోవడంలో ప్రయోగాల నిర్వహణ ముఖ్యమైంది. విద్యార్థులు ప్రయోగశాలలో చేసిన ప్రయోగ విధానాన్ని, సాధించిన ప్రక్రియ నైపుణ్యాలను మదింపు చేయాలి. ఇందుకోసం పరికరాల అమరికలో వారు ప్రదర్శించే నైపుణ్యం, పరిశీలనల నమోదు, ఫలితాల విశ్లేషణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. అదే విధంగా ప్రయోగాలు చేసిన తర్వాత నివేదిక రూపంలో దాన్ని ఫార్మాట్ మూల్యాంకనం నోట్స్‌లో రాయాలి.

ల్యాబ్ రికార్డ్‌లో ఉండాల్సిన అంశాలు..

ఉద్దేశం, కావాల్సిన పరికరాలు, ప్రయోగ విధానం, పరిశీలనలు/ నమోదు, ఫలితాల విశ్లేషణ, సాధారణీకరణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రయోగం చేసిన పద్ధతికి 4 మార్కులు, ప్రయోగశాల రికార్డుకు 6 మార్కులు మొత్తంగా పది మార్కులు కేటాయిస్తారు.

4. లఘు పరీక్ష (స్లిప్ టెస్ట్): పాఠాన్ని బోధించిన తర్వాత విషయావగాహన ఏ మేరకు జరిగిందో ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవడం కోసం పరీక్షను నిర్వహించాలి. నిర్దేశించిన సమయంలో కాకుండా పరీక్ష అనే భావన కలగకుండా ఏ సమయంలోనైనా పరీక్షను నిర్వహిస్తారు. ఇది సాధారణ యూనిట్ పరీక్ష వంటిది కాదు. ఇది 20 మార్కులకు జరుగుతుంది. దీన్ని కూడా ఫార్మేటివ్ నోట్స్‌లోనే రాయాలి. విద్యా సంవత్సరంలో నాలుగుసార్లు ఈ పరీక్ష నిర్వహిస్తారు.

సంగ్రహణాత్మక మూల్యాంకనం: బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విద్యార్థి నేర్చుకున్న అంశాలను మొత్తంగా మూల్యాంకనం చేయడమే సంగ్రహణాత్మక మూల్యాంకనం. ఏడాదిలో మూడుసార్లు అంటే SA-I, SA-II, SA-III (పబ్లిక్) పరీక్షలు నిర్వహిస్తారు. నిర్దేశిత విద్యా ప్రమాణాల ఆధారంగా వెయిటేజ్‌ను నిర్ణయించి పరీక్షను నిర్వహిస్తారు.

పై ప్రమాణాల ఆధారంగా దీర్ఘ సమాధాన ప్రశ్నలు, లఘు రూప, స్వల్ప సమాధాన, బహుళైచ్ఛిక రూపంలో ప్రశ్నలు వస్తాయి. భాషేతర అంశాలైన గణితం, విజ్ఞానశాస్త్రం, సాంఘిక శాస్త్రంలో ప్రశ్నల స్వరూపం, సంఖ్య ఇదే విధంగా ఉంటుంది. కేవలం 4 మార్కుల ప్రశ్నలకు అంతర్గత చాయిస్ ఉంటుంది. మిగిలిన ప్రశ్నలన్నింటినీ విద్యార్థి తప్పకుండా రాయాలి. చాయిస్ ఉండదు.

సైన్స్‌లో విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజ్


విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం	10%	4
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	6
సమాచార నైపుణ్యాలు	15%	6
బొమ్మలు గీయడం ద్వారా భావ ప్రసారం	10%	4
నిజ జీవిత వినియోగం, ప్రశంస	10%	4

ప్రశ్న రకం	ప్ర. సం.	మార్కులు	మొత్తం
స్వల్ప సమాధానం	4	4	4×4=16
లఘురూపం	5	2	5×2=10
దీర్ఘ సమాధాన ప్రశ్నలు	4	1	4×1=4
బహుళైచ్ఛికం	20	1/2	20×1/2=10

The validity of the GST registration?



K
Director,
DBS, Hyderabad



M

1 . man maThe BankingyOmbudsman
reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
b) If it requires consideration of elaborate documentary and oral evidence
c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
d) If the complaint is without any sufficient cause
e) All the above

2 . ing set upWho among the follow the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)? V
a) GOI
b) Ministry of MSME
c) SIDBI d) a & c
e) Reserve Bank of India

3 . wing canWho among the follo issue Commercial Paper(CP)?
a) Corporates
b) Primary Dealers
c) All India Financial Institutions
d) a, b, & c e) a & b only

4 . d balanceAs per the latest audite sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
a) 4 b) 3 c) 2
d) 5 e) None of these

5 . unt nCompensation amount not exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
a) 1 b) 2 c) 3
d) 5 e) None of these

6 . PriorityAs per the existing Sector guidelines Which of the following categories are there?
a) Export Credit b) Agriculture
c) Social Infrastructure
d) Renewable Energy
e) All of these

7 . 500 wiCurrency note of Rs. have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
a) 3 b) 4 c) 6 d) 7 e) 8

8 . forms areWhich of the following used for Acknowledgement of registration for GST? G
a) Form GSTR -1
b) Form GSTR -2
c) Form GST REG-02
d) Form GST REG
e) None of these

9 . N CARDIf the fourth letter of PA is 'P' then it denotes _____: n
a) Company b) Firm
c) Person d) Trust
e) HUF

10 The validity of the GST registration certificate is:
a) One year b) Two years
c) Five years
d) Valid till it is canceled
e) None of these

11 1 nsUnion CIBIL is located in _________ :
a) Chennai b) Kolkatta
c) Mumbai d) Bengaluru
e) None of these

12 2 a Net Owned Funds of Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
a) 100 Lakh b) 150 Lakh
c) 200 Lakh d) 250 Lakh
e) None of these

13 3 In NRE account "R" stands for:
a) Residential b) Recoverable
c) Resident d) Residual
e) None of these

14 4 our-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
a) Irrigation & water supply
b) Electrification c) Housing
d) Telecommunication & connectivity
e) All the above

15 5 The Headquarters of Tra
a) National & International Exchange of India
b) National Internet Exchange of India
c) National Inter Exchange Interest
d) None of the above
e) National Industrial Exchange of India

K

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) c
13) c	14) e	15) b	16) c

సమగ్ర విచారణ కొనసాగించడమే లక్ష్యం

రెండవ విడత కొనసాగిన మెజిస్టీరియల్ విచారణ



విచారణ చేపడుతున్న ఆర్డీఓ నరసింహులు

ఫిరంగిపురం : రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన ఫిరంగిపురం క్వారీ ప్రమాద ఘటనపై బుధవారం రెండవ విడత తహసీల్దారు కార్యాలయంలో ఆర్డీఓ జి.నరసింహులు విచారణ చేపట్టారు. ఈ ఏడాది మే 27న కార్మెల్ కొండపై రాళ్లు జారిపడి ఏడుగురు మృతి చెందాడు. ఈనెల 9న మొదటి విడత విచారణలో ఆరుగురు మృతుల కుటుంబ సభ్యుల నుంచి మొత్తం 13 స్టేట్‌మెంట్లను నమోదు చేశారు. రెండవ విడత విచారణ బుధవారం ఏడవ మృతుడు మండే సాయిరాం కుటుంబ సభ్యులు, వీఆర్ఓ మొత్తం 22 మంది నుంచి స్టేట్‌మెంట్లు నమోదు చేసినట్టు ఆర్డీఓ తెలిపారు. ఇంకా మైనింగ్, పోలీస్, వైద్యుల స్టేట్‌మెంట్లు నమోదు చేయాల్సి వున్నందున మరో రెండు విడతలు విచారణ కొనసాగుతుందని తెలిపారు. ఆ వివరాలను స్థానిక తహసీల్దారు ద్వారా తెలియజేస్తామని చెప్పారు. ఆర్డీఓతో పాటు స్పెషల్ తహసీల్దారు సుబ్రమణ్యం, వేమూరు తహసీల్దారు ఎ.కోటిరెడ్డి, తహసీల్దారు జగన్నాధం పార్ధసారధి ఉన్నారు.

జీఎస్‌టీతో అన్ని వర్గాలకు మేలు

గుంటూరు ఈస్ట్: ఏకీకృత పన్నుల విధానం(జీఎస్‌టీ) అమలు ద్వారా అన్నివర్గాల ప్రజలకు మేలు కలుగుతుందని సెంట్రల్ ట్యాక్స్ అడిషనల్ కమిషనర్ వి.నాగేంద్రరావు తెలిపారు. నగరంలోని అరండల్‌పేటలో బుధవారం ఓ హోటల్‌లో ఏపీఎస్‌పీడీసీఎల్ విద్యుత్ కాంట్రాక్టర్స్ వెల్ ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవేర్‌నెస్ అండ్ ఔట్‌రీచ్ ప్రోగ్రాం ఆన్ గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వి.నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. నాగేంద్రరావు మాట్లాడుతూ రూ.20 లక్షల వ్యాపార పరిధి దాటిన ప్రతి ఒక్కరూ జీఎస్‌టీ లైసెన్సు తీసుకోవాలని, ప్రభుత్వ పనులు చేసే కాంట్రాక్టర్లు టీడీఎస్ పన్ను చెల్లించాల్సింటుందన్నారు. డివిజన్ స్థాయిలో సేవాకేంద్రాలు ఏర్పాటుచేశామని వాటి ద్వారా కావలసిన సమాచారాన్ని నేరుగా లేదా ఫోన్ ద్వారా పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు, జిల్లా అధ్యక్షుడు సుధీర్ బాబు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ,కె.దుర్గాప్రసాద్, షేక్ రజక్ , 8 జిల్లాల నుంచి కాంట్రాక్టర్లు ,వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

అరచేతిలో వైకుంఠం చూపించడంలో రాష్ట్ర ప్రభుత్వాధినేత దిట్ట... విజయవాడకు మెట్రో రైలు వచ్చేస్తుందంటూ ఊదరగొట్టారు. ఇంతవరకు అతీగతీ లేదు. ఇప్పుడు మీడియం బదులు లైట్ మెట్రో అంటూ కొత్తగా ప్రతిపాదించడంతో మెట్రో కథ మళ్లీ మొదటికొచ్చింది. దీనికి అనుమతులు లభించేటప్పటికి మరో ఏడాదిన్నర పడుతుంది. ఈలోగా ఎన్నికలొస్తాయి... ఇదీ కథ...



- మొదటికి వచ్చిన మెట్రో ఏర్పాట్లు
- డీపీఆర్, టెండర్లకు మరో ఏడాదిన్నర వ్యవధి
- రెండు కాదు నాలుగు లైన్లట!
- కేంద్ర అనుమతులు లభించేనా?
- ఈలోగానే ఎన్నికలు రెడీ

మెట్రో మాయ..!

సాక్షి, విజయవాడ :

రాష్ట్ర ప్రభుత్వం నగరంలో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించి మెట్రో రైలు ప్రాజెక్టు ముందుకు మూడు వెనక్కు ఆరు అన్న చందంగా సాగుతోంది. మెట్రో పేరుతో వేలాది రూపాయలు ఖర్చు చేసి మంత్రి నారాయణ, అధికారులు విదేశీ పర్యటనలు చేయడం మినహా గత రెండేళ్లలో జరిగిన పనులు మాత్రం శూన్యం. మెట్రో పేరుతో ప్రజల్ని మాయ చేయడం, భూములు తీసుకుంటామంటూ హడావుడి చేయడం తప్ప ఈ ప్రాజెక్టుకు సరైన దారీ, తెన్నూ కనపడడం లేదు.

మళ్లీ మొదటికొచ్చిన కథ

ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) అధికారులు సమగ్ర నివేదిక (డీపీఆర్)ను తయారు చేసి మెట్రో ప్రాజెక్టును టెండర్ల దశ వరకు తీసుకువచ్చారు. మరోవైపు రెవెన్యూ అధికారులు భూసేకరణకు సిద్ధమయ్యారు. ఈ సమయంలో డీఎంఆర్‌సీ ప్రతిపాదించిన మీడియం మెట్రోను ప్రభుత్వం పక్కన పెట్టి లైట్ మెట్రోపై ప్రభుత్వం ఆసక్తి కనపరిచింది. దీంతో ప్రాజెక్టు కథ మళ్లీ మొదటికి వచ్చింది. ఇప్పుడు లైట్ మెట్రోకు డీపీఆర్ తయారీకి తిరిగి టెండర్లు పిలిచారు. తొలుత ప్రతిపాదించిన రెండు కారిడార్లను మూడుగా మార్చారు. ఇప్పుడు నాలుగు కారిడార్లు అంటూ మరొక ప్రతిపాదన తెరపైకి తెస్తున్నారు. నాలుగు కారిడార్లలో లైట్ మెట్రో రైలు ప్రాజెక్టు ఏర్పాటుకు కావాల్సిన డీపీఆర్‌లు తయారు చేయాల్సి ఉంది.ఈ డీపీఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం అనుమతులు తీసుకోవాలి. ఆ తర్వాత టెండర్లు పిలవడం, భూసేకరణ చేయడం పూర్తయితే అప్పుడు లైట్ మెట్రో ప్రాజెక్టుకు శంకుస్థాపన జరుగుతుంది.

ఎన్నికల వరకు నాన్చుడే!

ప్లాన్లు తయారీ, టెండర్లు పేరుతో 2019 వరకు మెట్రో ప్రాజెక్టును నాన్చే ధోరణే ప్రభుత్వానికి కనపడుతోంది. గతంలో ఒకసారి డీపీఆర్ తయారు చేసి టెండర్ల దశకు చేరడానికి సుమారు 18 నెలలు వ్యవధి పట్టింది. ఇప్పుడు అందులో కనీసం సగం సమయమైనా పట్టవచ్చు. ఆ తరువాత భూసేకరణ, టెండర్ల ప్రక్రియ పూర్తయ్యేసరికి వచ్చే ఏడాది డిసెంబర్ దాటిపోతుందని అధికారులు అంచనాలు వేస్తున్నారు. 2019 జనవరి నుంచి రాష్ట్రమంతా ఎన్నికల ఫీవర్ ప్రారంభం అవుతుంది. దీంతో మెట్రో ప్రాజెక్టు పక్కన పెట్టేందుకు ప్రభుత్వానికి అవకాశం వస్తుంది.

కేంద్ర అనుమతులు వచ్చేనా?

లైట్ మెట్రో రైలు హర్యానాలోని గుర్‌గావ్‌లో కేవలం ఆరు కి.మీ మాత్రమే ఉంది. మరెక్కడా లైట్ మెట్రో లేదు. కేవలం మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే లైట్‌మెట్రో రైలుపై ఆసక్తి చూపిస్తోంది. విజయవాడ నగరమంతా లైట్ మెట్రో రైలు ఏర్పాటు చేయాలంటే కచ్చితంగా దీనిపై కేంద్ర ప్రభుత్వ అనుమతులు కావాల్సి వస్తుంది. ముఖ్యంగా పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు (పీబీఐ) అనుమతులు అవసరం. త్రివేంద్రం, క్యాలికట్‌లలో 2014లోనే లైట్ మెట్రోకు సమగ్ర నివేదికలు తయారైనా ఇప్పటివరకు పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు (పీబీఐ) అనుమతులు రాలేదు. మీడియం మెట్రో మన దేశంలో అనేక నగరాల్లో ఏర్పాటు చేస్తున్నందున కమిషనర్ ఆఫ్ మెట్రో రైల్ సేఫ్టీ అనుమతులు సులభంగా లభిస్తున్నాయి. లైట్ మెట్రో మన రాష్ట్రంలోనే పెద్ద ఎత్తున ఏర్పాటుచేస్తున్నందున రైల్ సేఫ్టీ అనుమతులు రావడంలో ఇబ్బందులు ఎదురుకావచ్చు. ముఖ్యంగా లైట్‌మెట్రో రైలు బోగీలు, విడి పరికరాలు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. అందువల్ల దీనికి కేంద్ర ఎంతమేరకు అనుమతి ఇస్తుందనేది అనుమానమే!

చిలకలూరిపేట విద్యార్థికి గిన్నిస్‌లో స్థానం



ప్రపంచంలోనే పొడవైన మఫ్లర్, ఇన్‌సెట్‌లో ఊల్‌తో స్కార్ఫ్ తయారు చేస్తున్న విద్యార్థి షేక్ నయీమ్



షేక్ నయీమ్ పేరున అందిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ధ్రువీకరణ పత్రం

చిలకలూరిపేట: ప్రపంచ శాంతి కోసం చేయి, చేయి కలుపుదాం... అనే లక్ష్యంతో 70 మంది విద్యార్థుల బృందం రూపొందించిన ప్రపంచంలోనే పొడవైన ఉలెన్ స్కార్ఫ్ (మఫ్లర్) కు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది. ఈ 70 మంది బృందంలో చిలకలూరిపేట సుభానినగర్‌లో నివాసం ఉండే వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకుడు స్పెడ్స్ కరిముల్లా కుమారుడు షేక్ నయీమ్ ఉండడం విశేషం. నయీమ్ ప్రస్తుతం చెన్నైలోని హిందుస్తాన్ యూనివర్సిటీలో ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. చెన్నైలోని వివిధ కళాశాలల్లో చదివే విద్యార్థులు ప్రపంచంలోనే పొడవైన మఫ్లర్‌ను రూపొందించాలని నిర్ణయించారు. బృందంలో ఎక్కువమంది విద్యార్థినులు ఉండడంతో ఈ బృందానికి మదర్ ఇండియాస్ క్రొచెట్ క్వీన్స్ అనే పేరు నమోదు చేయించారు. ఈ బృందం సభ్యులు తమ సొంత నిధులు వెచ్చించి, రెండు నెలల పాటు కష్టించి 14.089 కిలోమీటర్లు (46,223 అడుగుల 9 అంగుళాలు) పొడవైన మఫ్లర్‌ను రూపొందించారు. ఈ ఏడాది మే 21వ తేదీన చెన్నైలోని ఎంఎన్ఎం జైన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో తాము రూపొందించిన ప్రపంచంలోనే పొడవైన మఫ్లర్‌ను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ బృందం ముందు ప్రదర్శించారు. ఈ రికార్డును ఆమోదించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ నుంచి ఇటీవల ఈ 70 మంది బృందం సభ్యులకు రికార్డు తాలూకు ధ్రువీకరణ పత్రాలు లభించాయి. ధ్రువీకరణ పత్రం అందుకున్న విద్యార్థి నయీమ్ మాట్లాడుతూ ఐక్యతే లక్ష్యంగా ప్రపంచ శాంతి కోసం తయారు చేసిన అతిపెద్ద స్కార్ఫ్‌ను చలితో బాధపడే అనాథలు, కాన్సర్ పేషెంట్లు వంటి వారికి అందజేయాలని కోరినట్టు తెలిపారు.

8 రైళ్లలో అదనపు కోచ్‌ల కేటాయింపు


లక్ష్మీపురం(గుంటూరు) : గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు బోగీలను కేటాయించినట్టు డివిజనల్ సీనియర్ డీసీఎం ఉమామహేశ్వరరావు మంగళవారం తెలిపారు. రైలు నంబర్ 12747–12748 గుంటూరు–వికారాబాద్–గుంటూరు పల్నాడు ఎక్స్‌ప్రెస్‌కు ప్రత్యేక కోచ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. పల్నాడు ఎక్స్‌ప్రెస్‌కు ఒక అదనపు ఏసీ ఛైర్ కార్ కోచ్‌ను సెప్టెంబర్ 1నుంచి 30వ తేదీ వరకు కేటాయించినట్టు తెలియజేశారు. రైలు నంబర్ 17256–17255 హైదరాబాద్–నరసాపూర్,హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు ఒక త్రీ టైర్ ఏసీ కోచ్ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 30వ తేదీవరకు, నరసాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు సెప్టెంబర్ 2 నుంచి 30వ తేదీ వరకు కేటాయించినట్టు చెప్పారు. రైలు నంబర్ 17230–17229 హైదరాబాద్–త్రివేంద్రం, హైదరాబాద్ శబరి ఎక్స్‌ప్రెస్‌కు ఒక అదనపు త్రీ టైర్ ఏసీ కోచ్‌ను హైదరాబాద్ నుంచి అయితే సెప్టెంబర్ 3 నుంచి, 2 అక్టోబర్ వరకు, త్రివేంద్రం నుంచి బయలుదేరు శబరి ఎక్స్‌ప్రెస్‌కు సెప్టెంబర్ 5 నుంచి అక్టోబర్4 వరకు కేటాయిస్తున్నట్టు తెలిపారు. రైలు నంబర్ 17221–17222 కాకినాడ పోర్ట్–లోకమాన్య తిలక్ టెర్మినస్, కాకినాడ పోర్ట్ వారాంతపు ఎక్స్‌ప్రెస్‌కు ఒక అదనపు త్రీ టైర్ ఏసీ కోచ్‌ను కాకినాడ నుంచి సెప్టెంబర్ 2 నుంచి 30వ తేదీ వరకు, లోకమాన్యతిలక్ టెర్మినస్‌కు సెప్టెంబర్3 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు కేటాయించినట్టు తెలిపారు.

రైళ్లలో భోజన వసతిని పరిశీలించిన ఏసీఎంలు

లక్ష్మీపురం(విజయవాడ) : స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ వి.జీ భూమా ఆదేశాల మేరకు పలు రైళ్లలో వంటశాలలను, వంటల్లో నాణ్యత ఉన్నదో లేదో పరిశీలించినట్టు గుంటూరు రైల్వే డివిజన్ ఏసీఎమ్‌లు సత్యానంద్, అలీఖాన్ తెలిపారు. గుంటూరు నుంచి మంగళవారం బయలు దేరిన నరసాపూర్, ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైళ్లలో భోజనశాలను, భోజనాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రైలులో ప్రయాణికులు కూడా తమ సొంత రైలుగా భావించి పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. మద్యం, గుట్కాలు, తినుబండరాలను రైలులో, రైలు పట్టాలపై వెయ్యడం వంటివి చెయ్యరాదని సూచించారు. ప్రతి రైలులో పారిశుద్ధ్యం సక్రమంగా లేని పక్షంలో అదే రైలులో ఉన్న టోల్ ఫ్రీ నంబర్‌కు గాని, టీ.సికి తెలియజేయాల్సిందిగా సూచించారు. అనంతరం పలువురు ప్రయాణికులతో భోజన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.

గుర్తించండి

raft
hike
kiwi
branch
sweater
teacher
lolipop
log



b	p	b	i	h	t	h	b	b
r	g	r	k	w	n	i	w	r
e	l	a	z	m	f	k	j	a
h	o	n	a	v	o	e	o	f
c	g	c	p	b	n	u	p	t
a	v	h	j	g	q	z	t	u
e	c	n	z	t	i	w	i	k
t	r	e	t	a	e	w	s	t
i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



నిజమా!


డచ్ దేశస్తులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



కృష్ణాజిల్లా | గురువారం | ఆగస్టు | 31 | 2017 సాక్షి

- పునరావాస కేంద్రాల్లో నిర్మించని దేవాలయాలు
- పూజలకు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి
- నిధులున్నా నిర్మించని ఎండోమెంట్ అధికారులు
- బాల ఆలయాలకే పరిమితమైన దేవతల విగ్రహాలు



పునరావాస కేంద్రాల్లో దేవతల విగ్రహాలు ఉన్న బాల ఆలయాలు

పాపం..
దేవుళ్లకూ దిక్కులేదు..!

బెల్లంకొండ : పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం కోసం ముంపు గ్రామాల్లోని ప్రజలు తమ సర్వాన్ని విడిచి పునరావాస కేంద్రాలకు తరలివెళ్లారు. ఆ కేంద్రాల్లో ప్రభుత్వం ఇళ్లను కూడా నిర్మించుకున్నారు. వారిలో 30 శాతం మంది నిర్వాసితులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాక, బిల్లులు మంజూరు కాక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇదిలావుండగా ఈ ప్రాజెక్టు కోసం ముంపు గ్రామాలలో దేవతామూర్తులు కూడా వారి వైభవోపేతమైన దేవాలయాలను విడిచి, ప్రస్తుతం కేవలం బాల ఆలయాల్లోని నివాసం ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని ముంపు గ్రామాల్లో కొన్ని గ్రామాల నిర్వాసితులకు మాచాయపాలెం పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కేంద్రంలోనే ముంపు గ్రామాల్లో గల ప్రసిద్ధ ఆలయాలన్నీ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం స్థలాలను కేటాయించింది. పునరావాస కేంద్రం ఏర్పాటుచేసి ఆరేళ్లు అవుతున్నప్పటికీ ఈ ప్రాంతంలో దేవాలయాల నిర్మాణ పనులు ఇప్పటికీ మొదలు కాలేదు. దీంతో పులిచింతల నిర్వాసితులు దేవాలయాలు నిర్మించాలని కోరుతున్నారు. ఈ పునరావాస కేంద్రంలో 690 గృహాలు నిర్మించుకునేందుకు ప్రభుత్వం స్థలం కేటాయించింది. వారిలో 580 గృహాల వరకూ నిర్మించుకుని నివాసముంటున్నారు. మిగిలిన 110 గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. ఇక్కడ దేవాలయాలు నిర్మించుకునేందుకు స్థలాన్ని కూడా ప్రభుత్వం కేటాయించింది.

ఆలయాల తరలింపు ఈ కేంద్రాల్లోనే...

ముంపు గ్రామాల్లో మొత్తం 25 ఆలయాలు ఉన్నట్టు అధికారులు గుర్తించి, పునరావాస కేంద్రాలలో ఏ స్థానంలో ఏ ఆలయాలను ఏర్పాటు చేయాలో నిర్ణయించారు.గత ఏడాది ఆగస్టు 9న శైవ ఆలయాలు, 11న వైష్ణవ ఆలయాలలోని విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి, 12వ తేదీన ఆయా పునరావాస కేంద్రాలకు తరలించారు.కోళ్లూరులోని ప్రసిద్ధ దేవస్థానమైన కోళ్లూరు శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం బెల్లంకొండ క్రాస్ రోడ్డుకు, శ్రీసోమేశ్వర స్వామి ఆలయం రాజుపాలెం కేంద్రానికి, శ్రీ విశ్వేశ్వర, వినాయక స్వామి దేవాలయాలు చిగురుపాడు కేంద్రానికి, రామలింగేశ్వర, వేణుగోపాల స్వామి, ఎమ్మాజీగూడెంలోని ఆంజనేయ ఆలయం కొండమోడు కేంద్రానికి, చిట్యాల గ్రామంలోని శ్రీఆంజనేయ, అంకమ్మ తల్లి, మద్దిరావమ్మ, రామాలయాలు,చిట్యాల తండాలోని అభయాంజనేయ,బోధనం గ్రామంలోని శివాలయం మాచాయపాలెం కేంద్రానికి, పులిచింతలోని కోదండరామ, శివాలయం రెడ్డిగూడెం కేంద్రానికి ప్రసన్నాంజనేయ స్వామి, ఎమ్మాజీగూడెంలోని రామాలయం, మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం, కామేపల్లిలోని వరద వేణుగోపాల, రామలింగేశ్వర, ముత్యాలమ్మ, రామాలయాలు, కరాలపాడు కేంద్రానికి, బోధనంలోని రామలింగేశ్వర, ఆంజనేయ, గంగమ్మ తల్లి ఆలయాలు చౌటపాపాయపాలెం కేంద్రానికి, కేతవరం లక్ష్మీ నరసింహస్వామి ఆలయం సమీపంలోని కొండ మీదకు తరలించారు. అయితే నిధులున్నప్పటికీ స్థలం సిద్ధంగా ఉన్నప్పటికీ నిర్మించేందుకు ఎండోమెంట్ అధికారులు ముందుకు రావడంలేదని పునరావాస కేంద్ర నివాసితులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం పునరావాస కేంద్రంలో రెండు రేకుల గదులను నిర్మించి వాటిలో దేవతా విగ్రహాలను ఉంచారు.

ప్రతిపాదనలు పంపాం

ఈ విషయంపై బెల్లంకొండ ఎండోమెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.లక్ష్మణరావును సాక్షి వివరణ కోరగా అన్ని పునరావాస కేంద్రాల్లో గల దేవతామూర్తులకు ఆలయాలను నిర్మించేందుకు రూ.11 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. దేవాలయాలను నిర్మించేందుకు అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించామని, అక్కడి నుంచి ఆర్ ఆర్ కేంద్రం కార్యాలయానికి పంపించారన్నారు. అక్కడి నుంచి నిధులు మంజూరై వస్తే దేవాలయాలను నిర్మించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఈవో చెప్పారు.**–టి.లక్ష్మణరావు, ఎండోమెంట్ ఈవో**

5లోగా పరిష్కరించకుంటే కేఈ ఇంటి ముట్టడి

ఏపీ గ్రామ రెవెన్యూ సేవకుల సంఘం



గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను సెప్టెంబర్ 5వ తేదీ లోగా పరిష్కరించకపోతే రెవెన్యూ శాఖ మంత్రి కె.ఇ.కృష్ణమూర్తి ఇంటిని ముట్టడిస్తామని ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.బాలకాశి హెచ్చరించారు. వేతనాలు పెంచాలని, 010 పద్దుద్వారా వేతనాలు చెల్లించాలని కోరుతూ విజయవాడలోని ధర్నాచౌక్‌లో గ్రామసహాయకులు చేపట్టిన రిలేనిరాహార దీక్షలు ఏడో రోజైన బుధవారం కూడా కొనసాగాయి. శిబిరంలో బాలకాశి మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.6,400 వేతనం చాలక, వీఆర్‌ఏలు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు వీఆర్‌ఏల దీక్షలకు మద్దతు పలికారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 27 వేల మంది వీఆర్‌ఏలు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారన్నాని, వారి సమస్యలపై శాసనమండలిలో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. వీఆర్‌ఏలు చేపట్టే ఎటువంటి ఆందోళనకైనా తమ మద్దతు ఉంటుందన్నారు. శిబిరంలో 7వ రోజు గుంటూరు జిల్లాకు చెందిన వీఆర్‌ఏలు రిలే దీక్షలో పాల్గొన్నారు. శిబిరంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ పెద్దన్న, ఉపాధ్యక్షుడు ప్రభాకరరావు, రోశయ్య, సంగయ్య, పొలేషు, వెంకటరత్నం పాల్గొన్నారు.

పోస్ట్ బీఎస్సీ నర్సింగ్ కోర్సులో మేల్ జీఎన్‌ఎంలకు అవకాశం ఇవ్వాలి



లబ్బీపేట(విజయవాడ తూర్పు) : జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ(జీఎన్‌ఎం) కోర్సు చేసిన మగవారికి సైతం పోస్ట్ బీఎస్సీ నర్సింగ్ కోర్సులో ప్రవేశం కల్పించాలని మేల్ నర్సెస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ అప్పలనాయుడు, రాష్ట్ర వైద్య విద్యా సంచాలకుడు డాక్టర్ సుబ్బారావును కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ ఏడాది 2017–18 అడ్మిషన్స్‌లోనే మేల్ జీఎన్‌ఎం చేసిన వారికి పోస్ట్ బీఎస్సీ నర్సింగ్‌లో ప్రవేశాలకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రమేష్ కుమార్ మాట్లాడుతూ జీఎన్‌ఎం మూడున్నర ఏళ్ల కోర్సులో చేరేందుకు మేల్, ఫీమేల్ అనే భేదం లేదన్నారు. పోస్ట్ బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో కేవలం ఫీమేల్స్ మాత్రమే అర్హులని అనడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం జీఎన్‌ఎంతో పాటు, బీఎస్సీ నర్సింగ్, ఎమ్మెస్సీ నర్సింగ్‌లో మేల్స్‌కు అవకాశం ఇచ్చినట్టే పోస్ట్ బీఎస్సీ నర్సింగ్‌లో సైతం ప్రవేశాలు కల్పించాలని వారు యూనివర్సిటీ రిజిస్ట్రార్, డీఎంఈలను అసోసియేషన్ సభ్యులు రవి, రాజేష్, హరీష్, రఘు తదితరులు కోరారు.

ఎయిర్‌పోర్టులో జ్యోతిసురేఖకు ఘనస్వాగతం

గన్నవరం : విలువిద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్జున అవార్డును అందుకున్న విజయవాడకు చెందిన వెన్నం జ్యోతిసురేఖకు బుధవారం గన్నవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా జాతీయ క్రీడా పురస్కారం అందుకున్న తర్వాత ఆమె న్యూఢిల్లీ నుంచి విమానంలో ఉదయం ఇక్కడకు చేరుకున్నారు. ఎయిర్‌పోర్టు న్యూ టెర్మినల్ ఆవరణలో భారీగా తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు ఆమెకు అపూర్వ స్వాగతం పలికారు. జ్యోతిసురేఖకు స్వాగతం పలికిన వారిలో ఎంపీ గోకరాజు గంగరాజు, విజయవాడ నగర మేయర్ కోనేరు శ్రీధర్, టీడీపీ అర్బన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి, సురేఖ తండ్రి సురేంద్ర, కేఎల్‌యూ యూనివర్సిటీ ప్రొఫెసర్లు హరిబుల్‌ఖాన్, హరికిషోర్, కమలేష్, ఎయిర్‌పోర్టు ఏసీపీ రాజీవ్‌కుమార్, కేఎల్‌యూ విద్యార్థులు ఉన్నారు.

ఎంతో సంతోషంగా ఉంది : జ్యోతి సురేఖ

ప్రతిష్టాత్మకమైన అర్జున అవార్డును అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని జ్యోతి సురేఖ అన్నారు. తల్లిదండ్రులు, ఆర్చరీ అసోసియేషన్ ప్రోత్సాహం కారణంగానే ఈ ఘనత సాధించగలిగానని తెలిపారు. అర్జున అవార్డును అందుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు చెప్పారు. ఈ అవార్డు తనతో పాటు రాష్ట్రానికి లభించిన కానుకగా పేర్కొన్నారు. ఎంపీ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున గురువారం ఆమెను సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా సత్కరించనున్నట్టు తెలిపారు.


జ్యోతిసురేఖకు స్వాగతం పలుకుతున్న మేయర్

కేఎల్‌యూ సహకారం మరువలేనిది

వడ్డేశ్వరం (తాడేపల్లి రూరల్): విలువిద్య పోటీల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించడంతోపాటు అత్యంత ప్రతిష్టాత్మకమైన ''అర్జున''అవార్డు సాధించే స్థాయికి చేరుకోవడానికి కె.ఎల్.యూనివర్సిటీ అందిస్తున్న సహకారం మరువలేనిదని వెన్నెం జ్యోతిసురేఖ ఆనందం వ్యక్తం చేశారు. కె.ఎల్.యూనివర్సిటీ ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ క్రీడా పరికరాల సామగ్రి కొనుగోలుకు కె.ఎల్.యూనివర్సిటీ ఎంతగానో సహకరించిందని తెలిపారు. కె.ఎల్.యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు కోనేరు రాజాహరీన్ , ఉపకులపతి ఎల్.ఎస్.ఎస్.రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ టి.ఉమామహేశ్వరరావు తదితరులు పాలొన్నారు.

కొలను భారతి సరస్వతీ ఆలయాన్ని పునరుద్ధరించాలి

స్వామి శివానందలహరి

రామవరప్పాడు : కర్నూలు జిల్లా శివపురం గ్రామంలో ఉన్న కొలను భారతి సరస్వతీ ఆలయాన్ని పునరుద్ధరించాలని శ్రీ అరుణాచల ఆశ్రమం పీఠాధిపతి స్వామి శివానందలహరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విన్నవించారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో బుధవారం ఆయన్ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం శత చండీయాగం పూర్ణాహుతి ప్రసాదాన్ని చంద్రబాబు నాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాదంపాడులోని అమ్మవారి పీఠం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివానందలహరి స్వామి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని సరస్వతీ ఆలయాన్ని పురరుద్ధరించి రాష్ట్రానికి సరస్వతీ పీఠంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రిని కోరామని తెలిపారు.


ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పూర్ణాహుతి ప్రసాదాన్ని అందజేస్తున్న స్వామి శివానందలహరి, సుధారాణి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ సుధారాణి

భద్రాచలం కోదండ రామాలయానికి దీటుగా ఒంటిమిట్టను ఎలా తీర్చిదిద్దుతున్నారో అలాగే తెలంగాణలోని బాసర ఆలయానికి దీటుగా కొలను భారతి సరస్వతీ ఆలయాన్ని తీర్చిదిద్దాలని కోరామన్నారు. నవ్యాంధ్ర అభివృద్ధి నిమిత్తం ఈనెల 23 నుంచి 28 వరకూ తిరుపతిలోని శిల్పారామంలో చేపట్టిన శత చండీయాగం దిగ్విజయంగా ముగిసిందని తెలిపారు. ఆరు రోజుల పాటు ఎంతో నిష్టగా జరిగిన ఈ చండీయాగంలో సుమారు వెయ్యి మంది జంటలు పాల్గొన్నాయన్నారు. గతంలో కృష్ణా పుష్కరాల సందర్భంగా విజయవాడ రూరల్ మండలం నిడమానూరులో యాగాలు నిర్వహించామని చెప్పారు. త్వరలో కొలను భారతి సరస్వతీ ఆలయం వద్ద కూడా యాగాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. సమావేశంలో చిత్తూరు జిల్లాకు చెందిన సుధారాణి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సుధారాణి పాల్గొన్నారు.

జింకు లోపాన్ని సవరించాలి

- వరి పైరు ఎదుగుదలకు జింకు దోహదం
- వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ టి.అనురాధ సూచన

గుడ్లవల్లేరు :



వివరిస్తున్న డాక్టర్ అనురాధ

వరి నాటిన నుంచి జింకు ధాతు లోపం బయటపడుతోంది. వరిసాగులో 20 ఏళ్లుగా అధిక దిగుబడి వరి వంగడాలు వచ్చాయి. వీటిని సాగు చేయడం వల్ల సేంద్రియ ఎరువుల వాడకం తగ్గినప్పటి నుంచి వరిలో సూక్ష్మధాతు లోపాలు ఉత్పన్నమవుతున్నాయి. వాటిలో ముఖ్యమైనదే జింకు ధాతువు. వరిలో జింకు అవసరం గమనించకపోతే దిగుబడులు బాగా తగ్గుముఖం పడతాయి. జిల్లాలోని సాగు భూముల్లో జింకు పోషకం బాగా తక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు. వరి, చెరకు, మామిడి, కూరగాయలు, వేరుశెనగ పంటలకు దీని అవసరం ఎంతో ఉంది. వరిలో జింకు ధాతులో నివారణపై మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ టి.అనురాధ ఇస్తున్న సలహాలు ఇవి.

పైరు ఎదుగుదలకు జింకు దోహదం

- పంట పెరుగుదలకు ప్రధాన పోషకాలు ఎంత అవసరమో జింకు అంతే.
- మొక్కలకు ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాష్ అందుబాటులో ఉన్నప్పటికీ సూక్ష్మ పోషకాలు లోపిస్తే పంటల పెరుగుదల నిలవటంతో దిగుబడులు ఎక్కువగా తగ్గుముఖం పడతాయి.
- సూక్ష్మ పోషకాల్లో ముఖ్యమైనది జింకే. జింకు ఎదుగుదలకు కావలసిన ఇండోల్ అసిటిక్ ఆసిడ్(ఆక్సిన్స్) అనే హార్మోన్ తయారు కావటానికి ఉపయుక్తమవుతుంది.



జింకు ధాతు లోపంతో ప్రాథమిక దశలో వరి

- కార్బోనిక్ ఎన్-హైడ్రేస్ ఆల్కాహాల్- డి హైడ్రోనెట్ వంటి ఎంజైములలో జింకు ఒక ముఖ్య భాగం.
- ఇది మొక్కలో ఎమైనో ఆమ్లాలు, మాంసకృత్తులు తయారు కావటానికి దోహదపడుతుంది.
- నత్రజని, భాస్వర పోషకాల సమర్ధ వినియోగానికి బాగా జింకు ఉపయుక్తం.
- నత్రజని వలన మొక్కల్లో పత్ర హరితం ఉత్పత్తి అవుతుంది.
- కిరణజన్య సంయోగ క్రియ సరిగా జరగటానికి దీని అవసరం తప్పనిసరి.

జింకు లోపాలొచ్చే ప్రాంతాలివి

అధిక వర్షపాతం గల ప్రాంతాలు, ఎక్కువగా సాగు చేయబడు ప్రాంతాలు, గరప నేలలు, చౌడు భూములు, అధిక భాస్వరం పరిమాణం కలిగిన భూములు, తక్కువ సేంద్రీయ కర్బనం కలిగిన నేలలు, ఎక్కువ పోషకాలు కలిగిన జింకు రహిత రసాయన ఎరువుల వాడిన నేలలు, భూమిలో పోషకాల సమతుల్యతలో లోపం, కొత్తగా సాగులోకి తెచ్చిన భూములు.

నివారణ చర్యలివి

జింకు సల్ఫేట్ సాగునేలలో వాడి, ద్రావణాన్ని పిచికారి చేసి గాని లోపాన్ని నివారించవచ్చు. నేలలో వేసిన జింకు పోషకానికి కదలిక చాలా తక్కువగా ఉంటుంది. నీటిలో కొట్టుకుని పోయే స్వభావం లేదు. మొక్క సరిపడినంత తీసుకోగా మిగిలింది తర్వాత పైరుకు ఉపయుక్తమవుతుంది. సాధారణ నేలలకు ఎకరాకు 20కిలోల జింకు సల్ఫేట్ వాడాలి. ఇది రెండు లేక మూడు పంటలకు సరిపోతుంది. చౌడు భూములకు ఎకరాకు 40కిలోల జింకు సల్ఫేట్ వాడాలి. సాధారణ భూముల్లో జింకు వాడవచ్చు. సమస్యాత్మక భూముల్లో పిచికారీ చేసి మాత్రమే సవరించాలి. జింకు సల్ఫేట్ చివరి దుక్కుల్లో గాని నాటే సమయంలో గాని వేసి, సాగు నేలలో బాగా కలిసేటట్లు చేయాలి. వరినారు మడిలో ఒక సెంటుకు ఒక కిలో జింకు వెదజల్లి, నారు పోసుకోవాలి. పైరు మీద జింకు లోపం గమనించగానే 0.2శాతం జింకు సల్ఫేట్ ద్రావణాన్ని ఒక లీటరు నీటికి రెండు గ్రాముల చొప్పున ఐదు రోజుల వ్యవధిలో రెండులేక మూడు పర్యాయాలు పిచికారీ చేసుకోవాలి. చిలేటెడ్ జింకు వాడే పక్షంలో ఎకరాకు 200గ్రాములు 200లీటర్ల నీటిలో కలిపి పైరు అంతటా తడిసేలా పిచికారీ చేయాలి.

మురుగునీటి సమస్య ఉన్న పక్షంలో తప్పనిసరిగా తొలగించి, మంచినీరు పెట్టుకోవాలి. మురుగు దమ్ముకు పంట దమ్ముకు కనీసం పది రోజుల వ్యవధి లేని పక్షంలో జింకు సల్ఫేట్‌ను భూమిలో వేసేకంటే పైరుపై పిచికారీ చేయటం మంచిదే గాక ఖర్చు తగ్గుతుంది. జింకు ద్రావణంలో ఏ పురుగుమందు కలిపి, పిచికారీ చేయకూడదు. జింకును భాస్వరం ఎరువులతో కలిపి వేయరాదు.



వైరా ఏటిలో పడవపై పచ్చి గడ్డి తరలిస్తున్న రైతులు

పచ్చగడ్డి కోసం..

- పడరాని పాట్లు
- పశుపోషకులకు తప్పని తిప్పలు
- పీకల్లోతు నీటిలో పశుగ్రాసం కోసం...

గోళ్లమూడి (నందిగామ) : అభివృద్ధికి మారుపేరుగా ఆంధ్ర రాష్ట్రాన్ని మార్చేస్తున్నామంటూ పాలకులు గొప్పగా చెప్పుకుంటున్నా వాస్తవంలో మరోలా కనపడుతోంది. పాడికి ప్రధానమైన వనరు పచ్చిగడ్డే. దీనిని దక్కించుకునేందుకు ఓ గ్రామం రైతులు నానాపాట్లు పడుతున్నారు. పక్క పశుగ్రాసం కోసం వారంతా పీకల్లోతు నీటిలో నడవాల్సిన దుస్థితి దాపురిస్తోంది. మండల పరిధిలోని గోళ్లమూడి గ్రామానికి చెందిన పశు పోషకులు పచ్చ గడ్డి కోసం వైరా ఏరు దాటాల్సి వస్తోంది. దూరమైనప్పటికీ మిగిలిన కాలాల్లో ఎలాగోలా నెట్టుకొస్తున్న మూగ జీవాల పెంపకందారులు వర్షాకాలంలో.. అందునా వైరా ఏటికి నీరు వచ్చి చేరిన సందర్భంల్లో మాత్రం అగచాట్లు పడాల్సింది. గ్రామానికి చెందిన పలువురు రైతులకు వైరా ఆవలి ఒడ్డున దాదాపు 400 ఎకరాల పొలాలు ఉన్నాయి. వీటి నుంచి పశువులకు అవసరమైన గడ్డి తెచ్చుకోవడం పరిపాటి. ప్రతి నిత్యం రైతులు, కూలీలు, పశు పెంపకందారులు వైరా ఏరు దాటుతుంటారు. అయితే, ఎగువన తెలంగాణలో భారీ వర్షాలు కురిస్తే వైరా ఏటికి నీరు వచ్చి చేరుతుంది. ఆ సమయంలో ఏరు దాటడం వీరికి గగన కుసుమమే.



పీకల్లోతు నీటిలో అష్టకష్టాలు పడుతూ పశు గ్రాసం తీసుకువస్తున్న రైతు (ఫైల్ ఫోటో)

తెలుగు భాష పునరుజ్జీవమే లక్ష్యం

- మండలి వెంకటకృష్ణారావు అంతర్జాతీయ తెలుగుకేంద్రం డైరెక్టర్ డి.మునిరత్నం నాయుడు

ఘంటసాల : ప్రపంచ వ్యాప్తంగా తెలుగుభాషకు పునరుజ్జీవం తేవాలనే లక్ష్యంతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మండలి వెంకటకృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం పనిచేస్తుందని ఆ శాఖ డైరెక్టర్ డి.మునిరత్నం నాయుడు అన్నారు. మండల కేంద్రమైన ఘంటసాలలో వేంచేసియున్న శ్రీజలదీశ్వరస్వామి వారిని మునిరత్నం నాయుడు కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీ మాజీవైస్ ఛైర్మన్ గొర్రెపాటి రామకృష్ణ మునిరత్నంకు ఘనస్వాగతం పలికి పూజలు అనంతరం శేషవస్త్రాలు, దేవుని చిత్రపటాలతో సత్కరించారు.



జలదీశ్వరస్వామి ఆలయంలో మునిరత్నంనాయుడు దంపతులను సత్కరిస్తున్న రామకృష్ణ

మునిరత్నం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాలు, ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాల్లో స్థిరపడిన తెలుగువారికి మాతృభాషను నేర్పించేందుకు అంతర్జాతీయ తెలుగుకేంద్రం ద్వారా ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. తెలుగుతో పాటు సంగీతం, నృత్య కోర్సులను తెలుగు కేంద్రం ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు.

భూ సమస్యలను పరిష్కరించాలి

- సీసీఎల్ఏ కమిషనర్ అనిల్ చంద్ పునీత

భవానీపురం (విజయవాడ పశ్చిమ): పేద వారికి ఇళ్లు నిర్మించటంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయని, ఆ ప్రాజక్టును ముందుకు తీసుకువెళ్లేందుకు భూసంబంధమైన విషయాలను పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ పునీత ఆదేశించారు. బుధవారం ఆయన 13 జిల్లాల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జేసి గంధం చంద్రుడు కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. అనిల్ చంద్ పునీత మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం పేదలకు ఇళ్లు నిర్మించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కృష్ణాజిల్లాలోకూడా అనుకున్న విధంగా ఇళ్ల నిర్మాణంలో పురోగతి ఉండాలని జేసీ గంధం చంద్రుడిని కోరగా, ఇప్పటికే తగిన చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. జిల్లాలో మూడు లక్షలకుపైగా ల్యాండ్ సర్వేకు సంబంధించి ఎఫ్ఎంబి డిజిటలైజేషన్ కావల్సి ఉందన్నారు. ప్రజాసాధికారిక సర్వేకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ గవర్నెస్ సిఇఓ బాబు ఎ వివరించారు. ఈ కాన్ఫరెన్స్‌లో డీఆర్వో వేణుగోపాలరెడ్డి, సబ్ కలెక్టర్ హరీష్, ఏడీ సర్వేయర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు

గణనాథుడికి మల్లెలార్చన

విజయవాడ కల్చరల్: తెల్లటి పూలంటే గణనాథుడికి మహాప్రీతి. అందునా శివగణాలకు జరిగే అర్చనలో వీటికి ఉండే ప్రాధాన్యం అంతా ఇంతాకాదు. ఇక ఉదయం మొగ్గ తొడిగి.. సాయంత్రానికి విచ్చుకుని.. తెల్లవారేటప్పటికి వాడిపోయే లక్షణాలు లక్షణంగా ఉండేది ఒక్క మల్లెపూలకే. వాటితో ఆరాధన రమణీయంగా ఉంటుంది. ఇదే సాక్షాత్కారమైంది స్థానిక డూండీగణేష్ సేవా సమితి జింఖానా గ్రౌండ్స్‌లో. 72 అడుగుల మట్టి వినాయక విగ్రహానికి పూజాదికాలు భక్తిగా సాగుతున్నాయి. బుధవారం పెద్ద సంఖ్యలో మహిళలు మల్లెపూలతో లక్షమల్లెలార్చన ఎంతో వైభవంగా నిర్వహించారు. 100 మందికి పైగా మహిళలు ఈ అర్చనలో సేవించి తరించారు. ఉదయం పరాశరం పట్టాభిరామాచార్యులు పర్యవేక్షణలో కార్యక్రమం సాగింది. శాసన సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు. సేవాసమితి అధ్యక్షులు గడ్డం బాల రవికుమార్, వ్యవస్థాపకులు పారేపల్లి రాకేష్ పాల్గొని పూజలు నిర్వహించారు.



పూజలు చేస్తున్న మహిళలు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

కళావేదికమీద ప్రదర్శిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి. కూచిపూడి నృత్యాలు, భక్తిపాటలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు సాగుతున్నాయి. దూపాటి శ్రీదేవి నిర్వహణలో పలువురు మహిళలు కోలాటం, కార్యక్రమం నిర్వహించారు. రాధిక లలితా సహస్రనామం అంశంగా ప్రసంగించారు. కార్యక్రమాలను సాంస్కృతిక వ్యవహారాల కార్యదర్శి శింగంశెట్టి పెద బ్రహ్మం, తెలుగు కళావాహిని అధ్యక్షులు చింతకాయల చిట్టిబాబు నిర్వహించారు.

కొల్లేరు ప్రజలకు అండగా ఉంటాం


మాట్లాడుతున్న కోటగిరి శ్రీధర్. పక్కన డీఎన్నార్ తదితరులు


హాజరైన వైఎస్సార్ సీపీ కార్యకర్తలు

- వైఎస్సార్ సీపీ నేతలు కోటగిరి, డీఎన్నార్
- కైకలూరులో భారీగా నవరత్నాల సభ

కైకలూరు : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన 'నవరత్నాలు'ను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఆ పార్టీ ఏలూరు లోక్ సభ నియోజకవర్గ ఇన్‌చార్జి కోటగిరి శ్రీధర్, కైకలూరు నియోజకవర్గ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)అన్నారు. స్థానిక సీఎన్నార్ గార్డెన్‌లో 'వైఎస్సార్ గుర్తుగా.. జగనన్నకు తోడుగా' అనే నినాదంతో నవరత్నాల సభ డీఎన్నార్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పార్టీని పటిష్టపరచాల్సిన బాధ్యత బూత్ కమిటీలపై ఉందన్నారు. కొల్లేరు ప్రాంత ప్రజలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే కొల్లేరు రెగ్యులేటర్‌ను నిర్మిస్తామన్నారు. డీఎన్నార్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపే కొల్లేరు ప్రజలను స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కామినేని శ్రీనివాస్ పరోక్షంగా బెదిరిస్తున్నారని చెప్పారు. కొల్లేరు ప్రజలకు వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందన్నారు. పెద్దింట్లమ్మ వారధి నిర్మాణం పేరుతో మంత్రి మభ్యపెడుతున్నారని విమర్శించారు. మంత్రి పీఏ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దేవుళ్లపై ఒట్లు వేయడం మానుకుని ప్రజల బాగోగులను పట్టించుకోవాలని మంత్రి కామినేనికి డీఎన్నార్ హితవుపలికారు. పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోసిన పాపారావు గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేబోయిన వీర్రాజు, జిల్లా కార్యదర్శి బొడ్డు నోబుల్, యువజన నాయకుడు అబ్రహాం లింకన్ మాట్లాడారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నిమ్మగడ్డ భిక్షాలు, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి నంబూరి శ్రీదేవి, మండవల్లి ఎంపీపీ సాక జసంతా, వైస్ ఎంపీపీ యార్లగడ్డ సత్యనారాయణ, పార్టీ మండలాధ్యక్షులు ముంగర నరసింహారావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, బడుగు భాష్కరరావు, నీలపాల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు నామమణి, రమాదేవీ, పోకల కోటేశ్వరరావు, చింతల శ్యామల, నిమ్మల సాయి, పాతూరి సీతారామాంజనేయులు, నాగన్న, విజయబాబు, నాయకులు ఐనాల బ్రహ్మాజీ, వాసిపల్లి యోనా, మీగడ వెంకట కృష్ణారావు, హమీద్, చాన్ బాషా, వైస్ ఎంపీపీ యార్లగడ్డ సత్యనారాయణ, బేబి సరోజిని, బాబూరాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

పాపులర్ క్రికెట్ కప్ విజేత బెంగాల్



విజయవాడ స్పోర్ట్స్ : మూలపాడు ఏసీఏ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన పాపులర్ క్రికెట్ కప్ విజేతగా బెంగాల్ జట్టు నిలిచింది. విజేతలకు బీసీసీఐ సెలెక్షన్ కమిటీ చైర్మన్ ఎంఎస్‌కే ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ ప్రధాన కార్యదర్శి సీహెచ్ అరుణ్‌కుమార్, సెంట్రల్ జోన్ కార్యదర్శి కోకా రమేష్, క్రికెట్ అపరేషన్స్ డైరెక్టర్ డాక్టర్ కింజాల్ సుర్జీత్‌వాలా తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి ఏసీఏ వన్డే టోర్నీ

సెప్టెంబరు ఒకటి నుంచి నాలుగో తేదీ వరకు మూలపాడు డాక్టర్ గోకరాజు గంగరాజు క్రికెట్ కాంప్లెక్స్‌లో ఏసీఏ అండర్ –19 క్వాడ్రాంగ్యులర్ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు ఏసీఏ ప్రధాన కార్యదర్శి సీహెచ్ అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ టోర్నీలో బెంగాల్, ఆంధ్రా టైగర్స్, ఆధ్రా బుల్స్, లయన్స్ జట్లు పాల్గొంటున్నాయి.

సామాన్యులకు ఇసుక అందని మాట వాస్తవమే..

గనులు, భూగర్భ శాఖ మంత్రి సుజయకృష్ణ రంగారావు



ఇబ్రహీంపట్నం (మైలవరం) : సీఎం చంద్రబాబు సామాన్యులను దృష్టిలో పెట్టుకుని ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక ప్రజలకు అందుబాటులో లేకపోవడం వాస్తవమేనని గనులు, భూగర్భ శాఖ మంత్రి సుజయకృష్ణ రంగారావు అంగీకరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే అదనంగా విక్రయించిన వారిపై 1,100 ఫోన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని ఫెర్రీ ఇసుక రేవును ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఇసుక రేవులో లోడింగ్ విధానం, డబ్బు వసూలు తీరును పరిశీలించారు. క్వారీ కార్మికులు, లారీ వర్కర్లను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఫెర్రీ నుంచి విజయవాడకు ఒకలారీ ఇసుక ప్రభుత్వం నిర్ణయించిన రూ.2,500 రేటు తమకు గిట్టుబాటు కావడం లేదని కార్మికులు మంత్రికి వివరించారు. రేటు విషయంలో పునరాలోచించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, జిల్లాస్థాయి కమిటీ నిర్ణయించిన లోడింగ్, ట్రాన్స్‌పోర్టు ధరలు తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ఉచిత విధానం వలన ప్రభుత్వం ఏటా రూ.700 కోట్లు ఆదాయం కోల్పోతోందన్నారు. పేదల కోసం ప్రవేశపెట్టిన ఉచిత విధానం పటిష్టంగా అమలు చేసేందుకు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తామన్నారు. అధిక ధరలు తీసుకుంటున్న లారీ నంబర్, ఇతర వివరాలు తీసుకుని పరిష్కార వేదికకు ఫిర్యాదు చేయాలని కోరారు. కృష్ణా జిల్లా నుంచి తెలంగాణ రాష్ట్రానికి అక్రమంగా తరలుతున్న ఇసుకను అరికట్టేందుకు అన్ని రకాల చర్చలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర మైనింగ్, జియాలజీ శాఖ కార్యదర్శి డి.శ్రీధర్, మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు, డీఎస్పీలు విజయపాల్, బాలాజీ నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన సౌత్‌జోన్ సెపక్‌తక్రా చాంపియన్‌షిప్


తలపడుతున్న ఆంధ్రప్రదేశ్,తమిళనాడు క్రీడాకారులు


ఏపీ జట్టుకు రన్నర్స్‌కు ట్రోఫీ అందజేస్తున్న ఎల్‌వీ సుబ్రహ్మణం

విజయవాడ స్పోర్ట్స్ : నగరంలోని దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియంలో మూడు రోజులుగా జరిగిన 5వ సౌత్‌జోన్ సెపక్‌తక్రా చాంపియన్‌షిప్ బుధవారం ముగిసింది. ఏపీ, జిల్లా సెపక్‌తక్రా అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నీలో ఏడు రాష్టాల నుంచి 180 మంది క్రీడాకారులు పాల్గొని తమ సత్తా చాటారు. మహిళల రెగూ విభాగంలో తెలంగాణ జట్టు విజేతగా నిలువగా, తరువాతి స్థానాలను వరుసగా, గోవా, ఆంధ్రప్రదేశ్, కేరళ జట్లు దక్కించుకున్నాయి. పురుషుల విభాగంలో తమిళనాడు జట్టు విజేతగా నిలువగా, ఆంధ్రప్రదేశ్ జట్టు రన్నరప్‌గా, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు సంయుక్తంగా తృతీయ స్థానాలు పొందాయి. డబుల్స్ మహిళల విభాగంలో తెలంగాణ ప్రథమ స్థానాన్ని సాధించగా, గోవా, కేరళ తరువాత స్థానాల్లో నిలిచాయి. పురుషుల డబుల్స్‌లో తమిళనాడు విజేతగా నిలువగా, ఆంధ్రప్రదేశ్ ద్వితీయ, కేరళ, తెలంగాణాలు తరువాతి స్థానాలను సాధించాయి. టోర్నీ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ సుబ్రహ్మణ్యం, గౌరవ అతిథులుగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, శాప్ ఇన్‌చార్జి వీసీ అండ్ ఎండీ కోమల్ కిషోర్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఏపీ సెపక్‌తక్రా అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు సీఎండీ రత్నాకర్, జి.శ్రీనివాసులు, జిల్లా చైర్మన్ బొండా శ్రీనివాసరావు, అధ్యక్షుడు పి.బాలమురళీ కృష్ణ, కోశాధికారి డాక్టర్ ఓబుల్‌రెడ్డి, రాష్ట్ర యోగా కోఆర్డినేటర్ పి.రవీంద్ర, శాప్ ఫుట్‌బాల్ ఎండీ సిరాజుద్దీన్, డీఎస్‌డీఓ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తులసీ చైతన్యకు సన్మానం

లాస్‌ఏంజల్స్ (అమెరికా)లో ఇటీవల జరిగిన వరల్డ్ పోలీసు గేమ్స్‌లో స్విమ్మింగ్‌లో పతకాలు సాధించిన తులసీ చైతన్యను టోర్నీ నిర్వాహక కమిటీ ఘనంగా సన్మానించింది.

పిల్లలతో పని చేయిస్తే చర్యలు


విచారణ నిర్వహిస్తున్న కార్మిక శాఖ సహాయ కమిషనర్ డి.ఆంజనేయరెడ్డి

సూర్యారావుపేట(విజయవాడ సెంట్రల్) : చదువుకోవాల్సిన పిల్లలతో చట్ట విరుద్ధంగా పని చేయిస్తూ, వారిని బాల కార్మికులుగా తయారు చేస్తున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని కార్మిక శాఖ విజయవాడ సహాయ కమిషనర్ డి.ఆంజనేయరెడ్డి చెప్పారు. బాలకార్మికులతో పని చేయిస్తున్న యజమానులపై స్థానిక కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో బుధవారం బహిరంగ విచారణ నిర్వహించారు. మొత్తం 55 మంది యజమానులపై విచారణ నిర్వహించి, వారి నుంచి కనీస వేతన చట్టం కింద రూ.1.85లక్షలను బాలకార్మికులకు పరిహారంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకార్మికులను పనిలో పెట్టుకోవడాన్ని నిషేధించారని, చట్టాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, బాల కార్మికులు, దుకాణాలు, సంస్థల యజమానులకు విద్య హక్కు చట్టం, వివిధ కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారులు వలి, కిశోర్, గోవిందు, నానాజీ, మునిస్వామి, నాయక్, లక్ష్మి, రత్నకుమారి, రమేష్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సత్యవతి, ఎన్‌సీఎల్‌పీ ప్రోగ్రాం మేనేజర్ ప్రసన్న, సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా | గురువారం | ఆగస్టు | 31 | 2017
సాక్షి



అదిరిపోయే భంగిమలు.. కిరాక్ పుట్టించే స్టెప్పులతో యువతులు హుషారెత్తించారు. శారదా విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే వేడుకలు మేరీస్టెల్లా ఇండోర్ ఆడిటోరియంలో బుధవారం ఉత్సాహంగా సాగాయి. దేశభక్తిని పెంచేలా 'నా దేశం..' అంటూ ఆలపించిన గీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పలు సంప్రదాయ, వెస్ట్రన్స్ సినీగీతాలకు విద్యార్థులు చేసిన డ్యాన్సులు అదరహో అనిపించాయి. అమ్మడు లెట్స్‌డు కుమ్ముడు, సిటీమారో, సూపర్ మచ్చి, కేవ్వుకేక, జంపింగ్ జపాంగ్ పాటలకు చేసిన నృత్యాలు సందడిగా సాగాయి.

అమ్మడు.. లెట్స్ డు కుమ్ముడు

ఉత్సాహంగా సాగిన శారదా విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే



సహ విద్యార్థినుల కేరింతలు



ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థినుల నృత్య ప్రదర్శన



ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలి : సీపీ

విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని సీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. ఫ్రెషర్స్‌డేకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమని, అలాంటి దశలో చెడు వ్యసనాల జోలికిపోకుండా ఉజ్వల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. నూతనంగా వచ్చిన విద్యార్థులను సీనియర్ విద్యార్థులు గైడ్ చేయాలని సూచించారు. డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ నిజాయితీ, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో అనుకున్న లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చన్నారు. కళాశాల చైర్మన్ వై.రమేష్, విద్యాసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి జనరల్ మేనేజర్ జీవీ రావుతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. గత విద్యా సంవత్సరంలో ఇంటర్, నీట్ పరీక్షల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు గౌతమ్ సవాంగ్ బహుమతులు అందజేశారు.

– మొగల్రాజపురం (విజయవాడ తూర్పు)

• సేవా సైనికులు.. మార్గం సభ్యులు



సేవా మార్గం

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు) : వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటైన 'మార్గం' (వే ఆఫ్ లైవ్, జీవనవిధానం) అనే సంస్థ ఇప్పుడు నగరాన్ని అందంగా ముస్తాబు చేస్తోంది. ఈ సంస్థ సభ్యులు నగరంలోని ఏలూరురోడ్డు, బందరు రోడ్డు, ఐదో నంబరు రూట్‌లో రోడ్లపై ఉన్న సినీ వాల్ పోస్టర్లను తొలగించి అందంగా బొమ్మలు వేసి సుందరంగా తీర్చిదిద్దుతోంది. 2013, సెప్టెంబర్‌లో మొదలైన మార్గం సంస్థ ఇప్పుడు 69 మంది సభ్యులతో నగరంలోనే కాకుండా పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తోంది. ఇంకా ఈ సంస్థలో చేరడానికి వందల మంది సభ్యులు సిద్ధంగానే ఉన్నా, వారి విధులకు, విద్యాభ్యాసానికి, ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో అవసరమైనప్పుడు మాత్రమే వారి సేవలను సంస్థ వినియోగించుకుంటోంది.

ప్రశ్నించే వారు ప్రతి ఇంట్లో ఉంటారు. నిలదీసేవారు అక్కడక్కడ కనిపిస్తారు. సమాధానం చెప్పేవారు అరుదుగా తారసపడతారు. అంతులేని ఎన్నో ప్రశ్నలకు సమాధానం చెప్పి.. సమాజంలో పేరుకుపోయిన బూజును దులిపే ప్రయత్నం చేస్తున్నారు 'మార్గం' స్వచ్ఛంద సంస్థ సభ్యులు. పర్యావరణ పరిరక్షణ, ట్రాఫిక్‌పై అవగాహన, ప్రధాన రహదారుల సుందరీకరణకు మేముసైతం అంటూ బెజవాడను బ్యూటిఫుల్ సిటీగా మారుస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలు

ట్రాఫిక్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో స్థాపించిన మా సంస్థ ద్వారా ఇన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అనుకోలేదు. చిన్నప్పటి నుంచి సామాజిక సేవ చేయాలనే స్పృహ ఉన్నా ఎలా చేయాలనే విషయంపై స్పష్టత లేదు. పర్యావరణ పరిరక్షణపై త్వరలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నాం. సంస్థలో సభ్యులుగా చేరడానికి చాలామంది ముందుకు వస్తున్నారు. కానీ వారి విద్యాభ్యాసం దెబ్బతినకూడదనే ఉద్దేశంతో పూర్తిస్థాయి సభ్యులుగా తీసుకోవడం లేదు. అవకాశం ఉన్నప్పుడు వచ్చి వారి సేవలను అందిస్తున్నారు. సభ్యులకు సమాచారం అంతా సోషల్ మీడియా ద్వారానే చేరవేస్తాం.

– ఎ.లక్ష్మి అన్నపూర్ణ, మార్గం సంస్థ వ్యవస్థాపకురాలు

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని సందేశమిస్తూ షాపింగ్ మాల్స్‌లో డబ్‌స్మాష్, హ్యాపిసండేల్లో పాల్గొని ప్రచారం చేస్తున్నారు. మట్టి వినాయకుడి ప్రతిమలనే పూజించాలని మూడేళ్లుగా ప్రచారం చేస్తూ, ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నారు.

సేవకు మార్గం ఇదీ..

- విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలకు వెళ్లి ట్రాఫిక్‌పై అవగాహన కార్యాక్రమాలు నిర్వహిస్తున్నారు.
- ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర సంస్థ సభ్యులు నిలబడి.. నిబంధనలు పాటించాలంటూ వాహనచోదకులకు మార్గదర్శం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీటుబెల్ట్ ఉపయోగించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.
- రోడ్లపై చెత్త ఉండటం వల్ల రోడ్లు ఇరుకుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని గమనించి 'మై స్ట్రీట్' పేరుతో రోడ్లను శుభ్రంచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చెత్త వల్ల వాహనాదారుల కళ్లకు ఇన్‌ఫెక్షన్ సోకడమే కాకుండా పర్యావరణం దెబ్బతింటుందని సందేశం ఇచ్చారు.
- నగరంలోని రోడ్లపై ఉన్న వాల్‌పోస్టర్లు రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నాయని గమనించి పోస్టర్లను తొలగించి అక్కడ అందంగా రంగులు వేసి సుందరంగా తీర్చిదిద్దారు. కార్పొరేషన్ వారు కూడా స్పందించి నగరాన్ని పోస్టర్ ఫ్రీ (పోస్టర్లు లేని నగరం)గా చేయాలని నిర్ణయించారు.
- గన్నవరంలోని కొండపావులూరు గోశాలకు వెళ్లి ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచారు. అక్కడి ఆవులకు 40 కేజీల దాణా అందజేశారు.
- వైజాగ్‌ను అతలాకుతలం చేసిన హుదూద్ తుపాను, చెన్నై వరదల వల్ల నష్టపోయిన గ్రామాల్లోకి సంస్థ సభ్యులు వెళ్లి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.
- ఈ సంస్థలోని సభ్యులు, వారి కుటుంబసభ్యులు, స్నేహితులు, బంధువుల పిల్లలను తీసుకుని నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో అప్పుడప్పుడు 'ఫన్ క్లబ్' నిర్వహిస్తారు. మొబైల్ గేమ్స్‌కు దూరంగా, శారీరక శ్రమ కలిగించే ఆటలను పిల్లలతో ఆడిస్తారు.
- 'అక్షర సంస్కార్' పేరుతో ప్రభుత్వ, కార్పొరేషన్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేస్తున్నారు.
- 'ఆకలి–ఆసరా' కార్యక్రమంలో భాగంగా రోడ్లపై రాత్రివేళ నిద్రించే వారికి దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. అనాథ ఆశ్రమాలకు వెళ్లి పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నారు.
- కృష్ణలంకలోని కార్పొరేషన్ పాఠశాలలో ఇటీవల స్నేహితుల దినోత్సవాన్ని హిజ్రాలతో నిర్వహించారు. తమ దగ్గరకు ఎవరూ రావడానికే ఇష్టపడరని, అలాంటిది మీరు వచ్చి కేక్ కటింగ్ చేయించి దుస్తులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని హిజ్రాలు ఆనందం వ్యక్తం చేశారు.


మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ



హిజ్రాలతో కలిసి స్నేహితుల దినోత్సవం



గోశాలను శుభ్రం చేస్తూ..



విజయవాడ నగరంలో గోడలకు రంగులు వేస్తూ..



లింబో స్కేటింగ్‌కు అంతా రెడీ

నేడు నాగార్జున యూనివర్సిటీలో దేవిశ్రీప్రసాద్ గిన్నిస్ రికార్డు ప్రదర్శన



లింబో స్కేటింగ్‌లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును నెలకొల్పేందుకు జి.దేవీశ్రీప్రసాద్ అనే బాలుడి స్కేటింగ్ ప్రదర్శన గురువారం జరుగుతుందని శాప్ వీసీ అండ్ ఎండీ డాక్టర్ ఎన్.బంగార్రాజు, ఏఎన్‌యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డీన్ ఆచార్య వై.కిషోర్ తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వెనుక రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉదయం 7 గంటలకు ఈ ప్రదర్శన జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో వివరించారు. దేవిశ్రీప్రసాద్ నాలుగు రికార్డులను ఆయన నెలకొల్పనున్నాడని, 60 కార్ల కింద నుంచి ముందుకు, వెనుకకు స్కేటింగ్ చేయడం, అండర్ బార్స్ కింద నుంచి 145 మీటర్లకు పైగా ఫార్వార్డ్ స్కేటింగ్ చేయడం, అండర్ బార్స్ కింద నుంచి 60 మీటర్లకు పైగా బ్యాక్‌వార్డ్ స్కేటింగ్ చేసే అంశాల్లో ఈ రికార్డులు నెలకొల్పనున్నాడని తెలిపారు. ప్రదర్శన కోసం విజయవాడకు చెందిన అరుణ మోటార్స్ సంస్థ 60 రేనాల్డ్ డస్టర్ కార్లను సమకూర్చనుందని, వర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, ఎన్‌డీఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్ ఈ ఏర్పాట్లు చేస్తున్నాయని పేర్కొన్నారు. లండన్ నుంచి గిన్నిస్ బుక్ బృందం ఈ ప్రదర్శనను పరిశీలించి రికార్డు వివరాలను నమోదు చేస్తుందని తెలిపారు.

– ఏఎన్‌యూ

Interview



నవరసాల వినూత్న కళ మిమిక్రీ. గాయకుడు స్వరాన్ని అనుకరిస్తాడు. నటుడు పాత్రను అనుకరిస్తాడు. మిమిక్రీ కళాకారుడు ధ్వనులను అనుసరిస్తాడు. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తాడు. సమాజంలోని ప్రతి పాత్రను గమనిస్తాడు. ఆకళింపు చేసుకుంటాడు. మిమిక్రీని హాబీగా కాకుండా వృత్తిగా ఎంచుకుని, నాలుగు దశాబ్దాలకు పైగా తన ధ్వన్యనుకరణ విద్యతో కళాభిమానులను ఆనందపరుస్తున్నారు విజయవాడకు చెందిన కళారత్న తోట సిల్వెస్టర్. దేశవిదేశాల్లో అనేక అవార్డులు, సత్కారాలు, సన్మానాలు అందుకున్నారు. వినాయకచవితి సందర్భంగా ఊరూరా ప్రదర్శనలిస్తున్నారు. ఈ సందర్భంగా 'సాక్షి' ఆయనతో మాట్లాడింది.

– ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ

సిల్వెస్టార్

ప్రముఖ మిమిక్రీ కళాకారుడితో 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూ

ఉన్నతంగా ఉండాలి

స్వరపేటిక మిమిక్రీకి అనుకూలంగా ఉండాలి. అలాగని అందరికీ మిమిక్రీ వస్తుందని చెప్పలేం. జన్మతః వచ్చిన విద్యకు, సాధన తోడవ్వాలి. అలాగే, అనుకరించబడే వ్యక్తి ఉన్నతమైనవాడై ఉండాలి. రామాయణంలో మారీచుడు రాముని గొంతును అనుకరించాడు. ఇది మోసపూరితం. ఇంద్రుడు కోడిపెట్టలా కూసి అహల్యను వంచించడం మోసపూరిత అనుకరణ. ద్రౌపది గొంతును అనుకరించి భీముడు కీచకుడిని సంహరించాడు. ఇది లోకకల్యాణం కోసం. అందుకే, మేం సామాజిక స్పృహకు సంబంధించిన అంశాలను మా మిమిక్రీలో ప్రదర్శిస్తాం. సభలోని వారికి ఆనందం కలిగించేందుకు ప్రయత్నిస్తాం.

అలా మొదలైంది

స్కూల్‌లో చదువుకునే రోజుల్లో మా వార్డెన్‌ను అనుకరించాను. అందరూ అభినందించారు. మొదట్లో నాటకాలు, రికార్డింగు డ్యాన్సులు, ఫ్యాన్సీ డ్రెస్ వేసేవాడిని. లయోలా కళాశాలలో బీకాం చదువుతూనే మిమిక్రీ ప్రదర్శనలు ప్రారంభించాను. అందరూ చప్పట్లు కొట్టడం, నాలుగు డబ్బులు రావడంతో ఇంకా నాటకాలు విడిచిపెట్టి ఇందులోకి ప్రవేశించాను. 'చింతామణి' సుబ్బిశెట్టి, 'రక్తకన్నీరు' నాగభూషణం, 1974లో ఆకాశవాణిలో ప్రతి ఆదివారం ధర్మసందేహాలు, రామాయణం చెప్పే ఉషశ్రీని అనుకరించడం మొదలుపెట్టాను.



రంజింపజేయడమే కళ

మిమిక్రీ వన్‌మ్యాన్ షో. ఒక్కడే మైక్ పట్టుకుని కొన్ని వేల మందిని రంజింపజేయాలి. రకరకాల వ్యక్తులను జాగ్రత్తగా పరిశీలించాలి. ఎంత ఎక్కువమందిని పరిశీలిస్తే అంత బాగా చేయగలుగుతాం. వేదిక మీదకు వచ్చాక మొదటి పావుగంట ప్రేక్షకుడి మనసులోకి ప్రవేశించి, తరువాత మాలోకి తెచ్చుకుంటాం. ఇందుకోసం బాగా సాధన చేస్తాం. మిమిక్రీలో కొంత డ్రామా ఉండాలి. ఒక జోక్‌ని సృష్టించడానికి చాలా టైమ్ పడుతుంది. హాస్యం కోసం భమిడిపాటి, యర్రంశెట్టి సాయి వంటి వారి పుస్తకాలు బాగా చదివాను. మాకు అవార్డులు ఇవ్వడమంటే భుజాల మీద మరింత భారం మోపినట్టే.

అదే ధ్వన్యనుకరణ

సృష్టికి మూలం ఓంకారనాదం. ఓంకార ధ్వని నుంచే ఉద్భవించింది గాలి. గాలి ద్వారా పలికేదే స్వరం.ప్రకృతి జీవుల్లో మాట నేర్చిన తన మనుగడ కోసం స్వరాన్ని ఆలంబన చేసుకుని, అవసరానికి అనుకూలంగా స్వరమార్పిడి చేసుకుంటూ వచ్చాడు. ప్రకృతి నుంచి పుట్టి, ప్రకృతిలో బతికి, ప్రకృతిలోనే విలీనమయ్యే కళాప్రక్రియనే ధ్వన్యనుకరణ అంటారు. ఈ ప్రక్రియనే స్వరవంచన, గొంతు మార్పిడి, గళ సాధన పేర్లతో పిలుస్తారు. మిమిక్రీ కళ ద్వారా సామాజిక స్పృహతో తన గళాన్ని ఉపయోగించినవాడే నిజమైన ధ్వన్యనుకరణ కళాకారుడని నా అభిప్రాయం. కళ పట్ల నిబద్ధత ఉండాలి.